三色刷

# Three Color Brush

## CHINESE POETRY


Tao Qian


Meng Haoran


Wang Wei


Li Bai


Du Fu


Han Yu


Bai Juyi


Liu Zongyuan


Du Mu


Li Shangyin


Li Yu


Mei Yaochen


Ouyang Xiu


Su Shi

# మూడు రంగుల కుంచె

Dr. Lanka Siva Rama Prasad

డాక్టర్ లంకా శివరామప్రసాద్

# 三色刷

# THREE COLOR BRUSH

**(Chinese Poetry)**

# మూడు రంగుల కుంచె

**(చైనా కవిత్వం)**


స్వేచ్ఛానువాదం

డాక్టర్ లంకా శివరామప్రసాద్

**Dr. Lanka Siva Rama Prasad**

# 三色刷

# THREE COLOR BRUSH

# మూడు రంగుల కుంచె

✧✧✧———————————✧✧✧

Translated by

**Dr. Lanka Siva Rama Prasad**

August 2019

All rights reserved

Copyright @ 2019

**Dr. Lanka Siva Rama Prasad**

For Copies:

**Dr. Lanka Siva Rama Prasad**
**Srijana Lokam / Writer's Corner**
Prasanthi Hospital
Sivanagar, WARANGAL-506 002,
Telangana, INDIA
Mobile : 8897849442
Email: lankasrprasad@gmail.com
**www.anuvaadham.com**

Price : ₹ **100** **$ 2**

Cover Design & Post Script :

**Prakash Pula**

Printed at :

**Vasavi Printers**
J.P.N. Road, Warangal. Ph : 0870-2426364

***This book is presented to...***

# ప్రస్తావన

చైనా - క్జియాన్ నగరంలో 2019 నవంబరు 22 నుంచి 25 వరకు నిర్వహించబడే Pentasi-B China World Poetry Festival లో పాల్గొనేందుకు ఆహ్వానం అందింది. ఆ సందర్భంగా నేను ప్రాచీన, ఆధునిక చైనా కవుల కవితలను సేకరించి చైనీస్-ఇంగ్లీషు-తెలుగు భాషలలో ప్రచురించాలని అనుకున్న ఆలోచన ఇలా కార్యరూపం దాల్చింది.

చైనా కవులలో వాంగ్‌వెయి, లి బయ్, డు ఫు లు టాంగ్ డినాస్టి కాలంలో ప్రసిద్ధికెక్కిన కవులు. వారి కవితలతో పాటు ఇంకా అనేకమంది ప్రాచీన, ఆధునిక కవుల కవితలు ఇందులో పొందుపరచబడినాయి. వాంగ్‌వెయి కవిత Deer Park అనే కవితను ఉదహరిస్తూ అమెరికన్ కవి Eliot Weinberger ఒక ప్రసిద్ధ పుస్తకం- "Nineteen Ways of Looking at Wang Wei" ప్రచురించినాడు. Vikram Sethi - "Three Chinese Poets" పేరిట Wang Wei, Li Bai, Du Fu కవుల కవితలను వెలువరించినాడు.

అంతటి ప్రాశస్త్యమున్న చైనాకవుల కవితలను తెలుగులోకి అనువాదం చేసి సృజనలోకం తెలుగు భాషాప్రియులకు కానుకగా అందిస్తున్నది.

**- డాక్టర్ లంకా శివరామప్రసాద్**

# Content


| | | Page No. |
|---|---|---|
| Tao Qian (陶潛) | [365- 427] wrote about his decision to abandon public life and return to live among nature. He was a major influence on Wang Wei. (3 poems). | **7** |
| Meng Haoran (孟浩然) | [689- 740] was associated with Wang Wei, and was himself one of the greatest poets of the High Tang. (11 poems). | **13** |
| Wang Wei (王維) | [701- 761] is one of the three most admired Tang dynasty poets, alongside Du Fu and Li Bai. A painter as well as a poet, he is known above all for his miniaturist celebrations of nature. (20 poems). | **27** |
| Li Bai (李白) | [701- 762] is the most popular Chinese poet, with a distinctively Romantic style. (21 poems). | **49** |
| Du Fu (杜甫) | [712- 770] is widely acknowledged as the finest of the classical Chinese poets. His poems have a particularly sensitive feeling for humanity. (56 poems). | **73** |
| Han Yu (韓愈) | [768- 824] was a founder of Neo-Confucianism as well as a poet, and was exiled for his views. (3 poems). | **145** |
| Bai Juyi (白居易) | [772- 846] uses very simple language, and is therefore particularly accessible for the beginner. (17 poems). | **149** |
| Liu Zongyuan (柳宗元) | [773-819] was a Mid-Tang politician and another victim of political intrigues. (3 poems). | **167** |
| Du Mu (杜牧) | [803- 852] was one of the foremost writers of the late Tang period. (9 poems). | **171** |
| Li Shangyin (李商隱) | [813- 858] wrote verse which was allusive, but which nevertheless dealt with readily accessible themes of loss and parting. (3 poems). | **181** |

| | | |
|---|---|---|
| Li Yu (李煜) | [937- 978] was the last emperor of the Southern Tang dynasty, deposed in 975. His works focus on the memory of lost pleasures. (12 poems). | **185** |
| Mei Yaochen (梅堯臣) | [1002-1060] lived in the Song dynasty, and wrote simple, moving poems of everyday life and of mourning for his family. (6 poems). | **199** |
| Ouyang Xiu (歐陽修) | [1007- 1072] was one of the pioneers of serious ci poetry in the Song dynasty. A self-taught polymath, his works express a warm, self-deprecatory persona (10 poems). | **207** |
| Su Shi (蘇軾) | [1037- 1101], also known as Su Dongpo, was the most important of the Song dynasty poets. (8 poems). | **219** |
| Other Poets | 19 poems by Cao Cao, Cui Hao and others, plus anonymous Yue Fu folk songs. | **229** |

Twenty five famous poems of China **248**

TIAN YU- 田宇– (23rd, Jan1994～), - 5 Poems **277**

Sophy Chen- 苏菲 (1 May, 1975 ~), - 4 Poems **291**



# TAO QIAN (365-427)
# టావో క్వియాన్

టాంగ్ సామ్రాజ్య కాలానికి ముందు తరాలకు చెందిన కవి. ప్రజాజీవితం నుంచి బయటకు వచ్చి ప్రకృతితో మమేకమై కవితలను రచించినాడు. తరువాతికాలపు ప్రముఖ కవులలో ఒకరైన వాంగ్ వెయి పై ఇతని ప్రభావము మెండుగా ఉన్నది.



饮 酒

结 庐 在 人 境
而 无 车 马 喧
问 君 何 能 尔
心 远 地 自 偏
采 菊 东 篱 下
悠 然 见 南 山
山 气 日 夕 佳
飞 鸟 相 与 还
此 中 有 真 意
欲 辩 已 忘 言

**Drinking Wine**

I made my home amidst this human bustle,
Yet I hear no clamor from the carts and horses.
My friend, you ask me how this can be so?
A distant heart will tend towards like places.
From the eastern hedge,
I pluck chrysanthemum flowers,
And idly look towards the southern hills.
The mountain air is beautiful day and night,
The birds fly back to roost with one another.
I know that this must have some deeper meaning,
I try to explain, but cannot find the words.

# 1. మధు సేవనం

ఈ మనుషుల సందడి మధ్య నేను ఇల్లు కట్టుకున్నాను
అయినా ఇక్కడ బళ్లు గుర్రాల చప్పుడు లేదు
ఇదెలా సాధ్యమని నీవడుగుతున్నావు
ఒక దూరపు హృదయం ఇటు మొగ్గు చూపింది
తూర్పు అంచునుంచి నేను కోసాను చేమంతులను
దక్షిణపు కొండలవేపు నెమ్మదిగా చూసాను
కొండగాలి పగలూ, రాత్రి హాయిగా చల్లగా వీస్తున్నది.
పక్షులు తమతమ గూళ్లకు చేరుతున్నవి.
నాకు తెలుసు దీనిలో ఏదో అంతరార్థమున్నదని
వివరిద్దామనుకున్నాను గాని మాటలు దొరకడం లేదు.

归园田居

少无适俗韵
性本爱丘山
误落尘网中
一去十三年
羁鸟恋旧林
池鱼思故渊
开荒南野际
守拙归园田
方宅十余亩
草屋八九间
榆柳荫后檐
桃李罗堂前
暧暧远人村
依依墟里烟
狗吠深巷中
鸡鸡桑树巅
户庭无尘杂
虚室有余闲
久在樊笼里
复得返自然

## Returning to Live in the South

When young, I'd not enjoyed
the common pleasures,
My nature's basic love was for the hills.
Mistakenly I fell into the worldly net,
And thus remained for thirteen years.
A bird once caged must yearn for its old forest,
A fish in a pond will long to return to the lake.
So now I want to head to southern lands,
Returning to my fields and orchards there.
About ten acres of land is all I have,
Just eight or nine rooms there in my thatched hut.
There's shade from elms and willows
behind the eaves,
Before the hall are gathered peaches and plums.
Beyond the dark and distance lies a village,
The smoke above reluctant to depart.
A dog is barking somewhere down the lane,
And chickens sit atop the mulberry tree.
The mundane world has no place in my home,
My modest rooms are for the most part vacant.
At last I feel released from my confinement,
I set myself to rights again.

# 2. దక్షిణాదిన జీవించడానికి రావడం-1

చిన్న వయసులో నేను అనుభవించలేదు మామూలు సుఖాలను కూడా,
నాకు సహజంగా కొండలంటే ఇష్టం
పొరపాటున నేను ఈ ప్రాపంచికపు వలలో చిక్కుకున్నాను
అలా పదమూడేళ్లపాటు ఉండిపోయాను
పంజరంలో పడిన చిలుక తన అడవికోసం ఆవేదన పడ్తుంది
చిన్నగుంటలో పడిన చేప తన సరస్సులోకి పోవాలనుకుంటుంది
అందుకే నేను మరల దక్షిణాదికి పోదలుచుకున్నాను
నా పొలాలు, పండ్లతోటలలోకి,
పదెకరాల వ్యవసాయమున్నది నాకు.
ఎనిమిది తొమ్మిది గదులున్న ఇల్లు.
ఇంటివెనక ఎల్మ్, విల్లో చెట్లు నీడనిస్తున్నాయి.
ఆవరణలో పోగుచేసిన పీచ్, ప్లమ్ ఫలాలు పోగుపడి ఉన్నాయి.
కాస్త దూరంగా ఓ గ్రామం అదుగో
పొగ పోయేందుకు ఇష్టపడడం లేనట్లు మెల్లగా పోతున్నది
దూరంగా కుక్క అరుస్తున్నది వీధి చివరన
మల్బెర్రీ చెట్టుమీద కూర్చున్నాయి కోళ్లు
నా ఇంటిలో ఈ ప్రాపంచిక విషయాలకు తావులేదు
నా ఇంటిగదులు ఎప్పుడూ ఖాళీగానే ఉంటాయి
మొత్తానికి పంజరాన్నుంచి బయటపడ్డాను
మంచిపనులతో కాలక్షేపం చేస్తాను శేష జీవితమంతా!

种豆南山下
草盛豆苗稀
晨兴理荒秽
带月荷锄归
道狭草木长
夕露沾我衣
衣沾不足惜
但使愿无违

## Returning to Live in the South

I sow my beans below the southern hills,
Though grasses flourish, the sprouting beans are scarce.
I rise at dawn to clear the wasteland up,
Beneath the moon I carry back my hoe.
The path is narrow, the trees and grass grown tall,
My clothes are dampened by the evening dew.
Yet dampened clothes are nothing to begrudge,
If only my desires can be fulfilled.

## 3. దక్షిణాదిన జీవించడానికి రావడం-2

దక్షిణ కొండలకు దిగువన నేను చిక్కుళ్లను విత్తాను
గడ్డి బాగా పెరిగింది, చిక్కుళ్లు పలచగా మొలిచాయి
ఉదయాననే లేచి కలుపును ఏరి కష్టపడతాను
చంద్రుడు వచ్చినాక ఇంటికి పోతాను
దారి సన్నం, చెట్లు, గడ్డి ఏపుగా పెరిగాయి
సాయంకాలపు పొగమంచుకు నా దుస్తులు తడిచాయి
వాటి గురించి చింతించనవసరం లేదు
నా కలలు, కోరికలు గనక నెరవేరితే!



# MENG HAORAN (689-740)
# మెంగ్ హవొరన్

మెంగ్ హవొరన్ అందరు టాంగ్ కాలపు కవుల్లా రాజకీయాల్లో తలదూర్చి అపజయం పొందినవాడే. అతడి కవితలలో విశ్రాంత జీవనం, సాంఘిక స్థితిగతులు ప్రధానాంశాలుగా ఉంటాయి. ప్రసిద్ధకవి 'వాంగ్ వెయి'కి సన్నిహితుడు. ఆనాటి కవులలో ప్రసిద్ధుడు మెంగ్ హవొరన్.

留别王维

寂寂竟何待
朝朝空自归
欲寻芳草去
惜与故人违
当路谁相假
知音世所稀
只应守寂寞
还掩故园扉

## Parting From Wang Wei

Quietly, I've waited here so long,
Day after day; but now I must return.
Now I go to seek the fragrant grass,
But I grieve to part from my old friend.
Who is there who would help me on the road?
Understanding friends are few in life.
I should just observe my solitude,
And close again the gate of my old home.

## 1. వాంగ్‌వెయి నుంచి వీడ్కోలు

ప్రశాంతంగా, ఇక్కడ వేచిచూసాను చాలాకాలం
దినం తరువాత దినం, ఇప్పుడు తిరిగి వెళ్లేసమయం
ఇప్పుడు నేను వెళ్లి సువాసనల పచ్చికను వెదుకుతాను
కాని, నా స్నేహితుడిని వీడి వెళ్లేందుకు దుఃఖిస్తున్నాను
ఎవరు నాకు దారిలో సాయం చేయగలరు?
అర్థం చేసుకునే స్నేహితులు జీవితంలో కొందరే.
నేను గమనించాలి నా ఒంటరితనాన్ని
మరల నా పాతగృహపు తలుపును మూసివేయాలి.

送杜十四之江南

荆吴相接水为乡
君去春江正渺茫
日暮征帆何处泊
天涯一望断人肠

## Seeing off Du Shisi South of the River

Jingzhou and Dongwu are both on the water,
You travel down the river in spring, now the level is high.
A sail is underway at sunset, what place will it moor?
Looking to the end of the sky can break a man's heart.

## 2. నదికి దక్షిణాన 'దు షిసి'కి వీడుకోలు

జింగ్ ఝో, డాంగ్ వ్యు ఇద్దరూ నౌకాప్రయాణం చేస్తున్నారు.
వసంతంలో దిగువకు వెళ్లినారు, ఇప్పుడు మట్టం ఎక్కువగా ఉన్నది
సూర్యాస్తమయ సమయాన నావ కనిపిస్తున్నది, ఎక్కడ ఆగుతుందో అది?
నింగి అంచువేపు చూడడమొక్కోసారి హృదయాన్ని ముక్కలు చేస్తుంది.

宿建德江

移舟泊烟渚
日暮客愁新
野旷天低树
江清月近人

## Spending the Night on Jiande River

The boat is moored beside the misty islet,
As sun goes down, my sorrow starts anew.
Out on the plain, the trees and heavens touch,
The moon seems close to me on this clear water.

## 3. జియాండి నదిమీద రాత్రి

మసక ద్వీపం పక్కన పడవ లంగరు వేయబడింది
సూర్యుడు అస్తమించేప్పటికి, నా దుఃఖం మొదలవుతుంది కొత్తగా,
సుదూర మైదానంలో చెట్లు ఆకాశాన్ని తాకుతున్నాయి.
ఈ స్వచ్ఛమైన నీటిలో చంద్రుడు నాకు కనిపిస్తున్నాడు దగ్గరగా.

春晓

春眠不觉晓
处处闻啼鸟
夜来风雨声
花落知多少

## Spring Dawn

I slumbered this spring morning, and missed the dawn,
From everywhere I heard the cry of birds.
That night the sound of wind and rain had come,
Who knows how many petals then had fallen?

## 4. వసంత సంధ్య

గాఢంగా నిద్రపోయి వసంతపు ఉదయసంధ్యను గమనించలేదు
అన్నివేపులా వినవస్తున్నవి పక్షుల కిలకిలా రావాలు
ఆ రాత్రి గాలి వాన ధ్వనులు వినవచ్చినవి
ఎవరికి తెలుసు ఎన్నిపూలు రాలి పడిపోయినాయో?

山光忽西落
池月渐东上
散发乘夕凉
开轩卧闲敞
荷风送香气
竹露滴清响
欲取鸣琴弹
恨无知音赏
感此怀故人
终宵劳梦响

## Thinking of Xin in South Pavilion on a Summer's Day

The glow on western mountains quickly sets,
The moon is climbing over the eastern lake.
My hair loose, I enjoy the evening cool,
I lie in peace before the open window.
The wind spreads lotus scent all through the air,
The sound of dripping bamboo dew is clear.
Although I'd like to fetch my qin and play,
To my regret, there is no-one to hear.
So touched by this, I think of my old friend,
Throughout the night, I'm troubled by my dreams.

## 5. 'క్జిన్' గురించి ఆలోచన ఓ వేసవిరోజున దక్షిణ భవనంలో

పడమటి కొండలపై వెలుగు త్వరగా తగ్గిపోయింది
తూర్పు సరస్సుపైన చంద్రుడు ఎగబాకుతున్నాడు
శిరోజాలను వదులుగా ఉంచి సాయంకాలపు చల్లదనాన్ని ఆనందిస్తున్నాను
తెరచిన కిటికీ ముందు ప్రశాంతంగా కూర్చున్నాను
తామరపూల పరిమళాలు అంతటనూ వ్యాపించినాయి
వెదురుపైనుంచి జారుతున్న మంచు బిందువుల శబ్దం స్పష్టంగా ఉన్నది
నాకు నా క్విన్ వాయిద్యాన్ని ఆలపించాలని ఉన్నది
కాని, ఇక్కడ వినేందుకెవ్వరూ లేరు
నాకు జ్ఞాపకం వచ్చినాడు నా మిత్రుడు
రాత్రంతా నేను కలలచే కలవరపడినాను.

早寒有怀

木落雁南渡
北风江上寒
我家襄水曲
遥隔楚云端
乡泪客中尽
孤帆天际看
迷津欲有问
平海夕漫漫

## Thoughts in Early Winter

Trees shed leaves, and geese are flying south;
The north wind blows, here on the river it's cold.
My home is at the bend of the waters of Xiang,
Far beyond the edge of the clouds of Chu.
Travelling, I've exhausted my tears for home,
I watch a lone sail at the heavens' end.
The ferry's gone- who can I ask where?
Darkness falls beside the level sea.

## 6. తొలి శీతాకాలపు ఆలోచనలు

ఆకులు రాలుస్తున్నవి చెట్లు, అడవి బాతులు దక్షిణానికి పోతున్నవి
ఉత్తరగాలి వీస్తున్నది, నదిపై అది కడుశీతలంగా ఉన్నది
నా ఇల్లు క్జియాంగ్ నది వంపు వద్ద ఉన్నది
దూరంగా ‘చ్యు’ మబ్బుల అంచు కానవస్తున్నది
ప్రయాణిస్తూ, నా కన్నీళ్లను కోల్పోయాను, ఇంటి గురించి ఆలోచిస్తూ
ఆకాశపు చివర నాకు కనిపించింది ఒంటరి పడవ
నావ వెళ్లిపోయింది, ఎవరినడగను ఎక్కడికని?
చీకటి పడుతున్నది సముద్రపు అంచు వద్ద.

一丘常欲卧
三径苦无资
北土非吾愿
东林怀我师
黄金燃桂尽
壮志逐年衰
日夕凉风至
闻蝉但益悲

## To Buddhist Priest Yuan From Chang'an

I'd often like to lie atop a hill,
Instead I suffer hardship, lacking money.
This northern land was never what I wished,
Instead I think of my teacher in the eastern forest.
Golden flecks in the ash of cassia wood,
My great ideals decline more year by year.
As the sun goes down, a chilling wind appears,
To hear cicadas makes me sorrow more

## 7. ఛాంగాన్ నుంచి బౌద్ధ సాధువు యువాన్‌కు

నాకు తరచుగా కొండపైన విశ్రమించడం ఇష్టం
కాని నాకు అనేక కష్టాలు, దారిద్ర్యం
ఈ ఉత్తరదేశం నేను కోరుకున్నది కాదు
తూర్పు అరణ్యంలో ఉన్న నా గురువును తలచుకున్నాను
తుమ్మ చెక్కల బూడిదలో స్వర్ణరజను
ఏడాదికేడాది నా ఆదర్శాలు పతనమవుతున్నవి
సూర్యుడస్తమిస్తున్నపుడు వణికించే గాలి వీస్తున్నది
సికాడా మిడతల అరుపులు నాకు మరింత దుఃఖాన్ని కలిగిస్తున్నవి.

山暝听猿愁
沧江急夜流
风鸣两岸叶
月照一孤舟
建德非吾土
维扬忆旧游
还将两行泪
遥寄海西头

## To My Old Friend in Yangzhou From a Boat Moored at Night on the Tonglu River

I hear the mourning apes on darkened hills,
The dark blue river flows swiftly through the night.
On each bank, leaves are rustled by the wind,
The moon illuminates my lonely boat.
This place, Jiande, is not my native land,
I still recall my old friend in Yangzhou.
Again two tears trace two lines down my face,
I'd send them to the ocean's western coast.

## 8. టోంగ్లు నదిలో రాత్రి ఆగిన పడవ పైనుంచి యాంగ్ ఝౌ లోని నా పాతమిత్రుడికి

చీకటిపడిన కొండల్లో దుఃఖిస్తున్న కోమల గొంతులను విన్నాను
ముదురు నీలపు నదీ ప్రవాహం వేగంగా ప్రవహిస్తున్నది రాత్రిగుండా
ఆ ఒడ్డు, ఈ ఒడ్డుపైన గాలికి రాలిన ఆకులు గలగలలాడుతున్నాయి
వెన్నెల నా ఒంటరి పడవను ప్రకాశవంతం చేస్తున్నది
జియాండి నా స్వంత దేశం కాదు
యాంగ్ ఝౌలో ఉన్న నా మిత్రుడిని గుర్తుకు తెచ్చుకున్నాను
మరల రెండు కన్నీటి బొట్లు రెండు చారికలుగా ప్రవహించాయి
నేను వాటిని సముద్రపు పడమటి తీరానికి పంపుతాను.

北 山 白 云 里
隐 者 自 怡 悦
相 望 试 登 高
心 隨 雁 飞 灭
愁 因 薄 暮 起
兴 是 清 秋 发
时 见 归 村 人
沙 行 渡 头 歇
天 边 树 若 荠
江 畔 洲 如 月
何 当 载 酒 来
共 醉 垂 阳 节

## To Zhang, Climbing Orchid Mountain on an Autumn Day

The northern mountain is hidden in white cloud,
A happy place for hermits to retire.
So we can meet, I try to climb the heights,
My heart is fading like a goose in flight.
My sorrow's prompted by the creeping dusk,
But then clear autumn spurs on my desires.
At length we see the villagers return,
They walk the sand and rest at the river crossing.
The trees against the sky are like shepherd's purse,
An islet by the shore just like the moon.
I hope you have some wine to celebrate,
We'll spend the autumn festival drunk together.

# 9. శరత్కాలపు రోజున ఆర్చిడ్ కొండనెక్కుతూ 'ఝాంగ్ కు'

ఉత్తరపు కొండ దాక్కున్నది తెల్లమబ్బులో
మునులు విశ్రాంతి తీసుకునే ఆనందమయ ప్రదేశం
మనమక్కడ కలుద్దాం, నేను ఎత్తులకెక్కుతాను
నా గుండె ఎగుర్తున్న అడవిబాతు గుండెలా కొట్టుకుంటున్నది
పాకుతూ వస్తున్న చీకటిని చూసి నా దుఃఖం ఎక్కువవుతున్నది
కాని, చక్కని శరత్తు నా కోరికలను రగిలిస్తున్నది
మేం చూస్తున్నాం గ్రామస్థులు తిరిగిరావడానిని.
ఇసుకలో నడుస్తూ వాళ్లు నదిని దాటే వంతెన దగ్గర విశ్రాంతి తీసుకుంటారు
నింగికెదురున్న చెట్లు గొర్రెలకాపరి సంచిలా ఉన్నాయి
తీరం దగ్గర ఓ ద్వీపం అచ్చంగా చంద్రుడిలా ఉన్నది
ఆనందించేందుకు నీ దగ్గర కాసింత మధువున్నదని ఆశిస్తున్నాను
ఈ శరత్కాలపు పండుగను ఆనందిద్దాం కలిసి తాగుతూ.

## 过故人庄

故人具鸡黍
邀我至田家
绿树村边合
青山郭外斜
开轩面场圃
把酒话桑麻
待到重阳日
还来就菊花

## Visiting An Old Friend On His Farm

My old friend's prepared a meal of chicken and millet,
And invited me to join him at his farmhouse.
The village is surrounded by green trees,
Blue hills slope up beyond the city wall.
The window opens onto the vegetable garden,
Where holding wine, we talk of mulberry and hemp.
We are looking forward to the autumn festival,
When I'll return to see the chrysanthemums bloom.

## 10. పాత స్నేహితుడిని అతడి పొలంలో కలవడం

నా స్నేహితుడు నాకోసం కోడికూర, జొన్నరొట్టె సిద్ధం చేసాడు
తన తోటలోకి ఇంటికి రమ్మని నన్ను ఆహ్వానించాడు
గ్రామం చుట్టూరా ఆకుపచ్చని చెట్లున్నవి
పట్టణపు గోడల కావల నీలికొండలు వాలుగా ఉన్నాయి
కిటికీ తెరుచుకున్నది కూరగాయల తోటలోకి
మధుపాత్రలు చేతిలో, మేం మల్బెర్రీ, జనుము గురించి ముచ్చటించాము.
శరత్కాలపు పండుగ కోసం ఎదురుచూస్తున్నాం
నేను తిరిగి వచ్చేప్పటికి చేమంతులు విరగబూస్తాయి.

夕阳度西岭

群壑倏已暝
松月生夜凉
风泉满清听
樵人归欲尽
烟鸟栖初定
之子期宿来
孤琴候萝径

## Waiting for Ding

The sun is setting behind the western hills,
And swiftly all the valleys fill with shadow.
Between the pines, the moon brings in night's cool,
The sound of wind and stream is full and clear.
Now almost all the woodsmen have returned,
The birds are perching somewhere in the mist.
As I am expecting you to come and stay,
I take my qin and wait on the ivy path.

## 11. డింగ్ కొరకు నిరీక్షణ

పడమటి కొండల వెనక అస్తమిస్తున్నాడు సూర్యుడు
లోయల నిండా వేగంగా నీడ పడుతున్నది
పైన్ చెట్ల మధ్య చంద్రుడు రాత్రి చల్లదనాన్ని తెస్తున్నాడు
గాలి, నీటి ప్రవాహపు శబ్దాలు పూర్తిగా, స్పష్టంగా ఉన్నాయి.
కట్టెలు కొట్టేవాళ్లందరూ దాదాపుగా తిరిగివచ్చారు
పొగమంచులో పక్షులు ఎక్కడో చెట్లపై వాలినవి
నీవు వచ్చి నాతో ఉంటావని ఆశిస్తున్నాను నేను
క్విన్‌ను చేతబట్టి 'ఐవీ' దారిలో వేచి చూస్తున్నాను.





# WANG WEI (701-761)
# వాంగ్ వెయి

కవి, చిత్రకారుడు, సంగీతజ్ఞుడు, అక్షరశిల్పి అయిన వాంగ్ వెయి టాంగ్ సామ్రాజ్యం ఉన్నతస్థితిలో ఉన్నప్పటి కవులలో ముఖ్యుడు. అతడి కవితలపై బౌద్ధమత ప్రభావం కనిపిస్తుంది. లి బయ్, డు ఫు, వాంగ్ వెయిలు ముగ్గురు చైనా క్లాసికల్ కవులలో అత్యంత ప్రసిద్ధికెక్కివారు.

## 书事

轻阴阁小雨
深院昼慵开
坐看苍苔色
欲上人衣来

## A Study

There's light cloud, and drizzle round the pavilion,
In the dark yard, I wearily open a gate.
I sit and look at the color of green moss,
Ready for people's clothing to pick up.

## 1. ఒక అధ్యయనం

అక్కడ ఓ చిన్నమబ్బు, భవనం చుట్టూరా వాన
వెనక ఆవరణలో చీకటి, నీరసంగా నేను తలుపు తెరచాను
అక్కడ కూర్చుని ఆకుపచ్చ నాచువేపు చూసాను ఆసక్తిగా
అది సిద్ధంగా ఉంది దారినపోయేవాళ్ల బట్టలకంటుకోవడానికి.

## 鸟鸣涧

人闲桂花落
夜静春山空
月出惊山鸟
时鸣春涧中

## Birds Calling in the Ravine

I'm idle, as osmanthus flowers fall,
This quiet night in spring, the hill is empty.
The moon comes out and startles the birds on the hill,
They don't stop calling in the spring ravine.

## 2. లోయలో పక్షుల పిలుపు

ఖాళీగా ఉన్నాను, ఒస్మాంథియా పుష్పాలు రాలుతున్నపుడు
వసంతరాత్రి నిశ్శబ్దంగా ఉంది, కొండ ఖాళీగా ఉన్నది
చంద్రుడు బయటకు రాగానే పక్షులు ఉలిక్కిపడినాయి
వసంత ప్రవాహాన్ని పిలుస్తున్నాయి అదేపనిగా.

## 送别

下马饮君酒
问君何所之
君言不得意
归卧南山陲
但去莫复问
白云无尽时

## Farewell (I)

Dismounting, I offer my friend a cup of wine,
I ask what place he is headed to.
He says he has not achieved his aims,
Is retiring to the southern hills.
Now go, and ask me nothing more,
White clouds will drift on for all time.

## 3. వీడ్కోలు-1

గుర్రం దిగుతుండగానే నా మిత్రుడికి మధుకలశాన్నందించాను
అడిగాను అతడెక్కడికి వెళుతున్నాడని
అతడన్నాడు తన లక్ష్యాలింకా సాధించబడలేదని
దక్షిణ కొండలవేపు వెళ్తున్నాడట
వెళ్లిపో, ఇక నన్నేమీ అడగవద్దు
తెల్లమబ్బులు అన్నివేళలా వచ్చిపోతూనే ఉంటాయి

送别

山中相送罢
日暮掩柴扉
春草明年緑
王孙归不归

## Farewell (II)

We bid each other farewell beside the hill,
As day meets dusk, I close the wooden gate.
Next year, in spring, there will be green grass again,
But will my honored friend return?

## 4. వీడ్కోలు-2

కొండపక్కన మేము వీడ్కోలు చెప్పుకున్నాం పరస్పరం
పగలు మసకచీకటిని కలిసినాక నేను తలుపు మూసాను
వచ్చే ఏడాది వసంతకాలంలో మరల పెరుగుతుంది పచ్చిక
మరల, నా గౌరవనీయుడైన అతిథి వస్తాడా, ఏమో!

杂诗

君自故乡来
应知故乡事
来日绮窗前
寒梅著花未

## Random Poem

You also come from my home town,
You must know all the home town news.
At dawn, before the silken window,
Is it too cold for plum blossom to show?

## 5. ఇంకో కవిత

నీవు మా ఊరి నుంచి వచ్చావు
అక్కడి విశేషాలు నీకు తెలిసే ఉంటాయి
వేకువజామున కిటికీ పక్కన
ఇంకా చల్లగానే ఉన్నదా ప్లమ్ పూలవికాసం కానవచ్చేందుకు?

酬张少府

晚年惟好静
万事不关心
自顾无长策
空知返旧林
松风吹解带
山月照弹琴
君问穷通理
渔歌入浦深

## Replying to Subprefect Zhang

Now in old age, I know the value of silence,
The world's affairs no longer stir my heart.
Turning to myself, I have no greater plan,
All I can do is return to the forest of old.
Wind from the pine trees blows my sash undone,
The moon shines through the hills; I pluck the qin.
You ask me why the world must rise and fall,
Fishermen sing on the steep banks of the river.

## 6. సహాయ గవర్నర్ ఝాంగ్‌కు సమాధానం

వృద్ధాప్యం, నాకు తెలుసు నిశ్శబ్దపు విలువ
ప్రాపంచిక విషయాలు నా హృదయాన్ని ప్రభావితం చేయవు
నాకిప్పుడు ఏ పెద్ద ప్రణాళికలూ లేవు
నేను చేయగలిగిందల్లా పాత అడవిలోకి వెళ్లడం
పైన్ వృక్షాలగాలి నా తువ్వాలు నెగరేస్తున్నది
చంద్రుడు కొండలపై ప్రకాశిస్తున్నాడు; నేను క్విన్‌ను మీటాను
నీవడుగుతావు ఎందుకీ ఉత్థాన పతనాలు ప్రపంచానికి అని
నది లోతుల వద్ద జాలరులు పాటలు పాడుతున్నారు.

归嵩山作

清川带长薄
车马去闲闲
流水如有意
暮禽相与还
荒城临古渡
落日满秋山
迢递嵩高下
归来且闭关

## Returning to Songshan Mountain

The limpid river runs between the bushes,
The horse and cart are moving idly on.
The water flows as if with a mind of its own,
At dusk, the birds return to perch together.
The desolate town is faced by an ancient ferry,
The setting sun now fills the autumn hills.
And far below high Songshan's tumbling ridges,
Returning home, I close the door for now.

## 7. సాంగ్ షాన్ కొండకు రావడం

పొదల మధ్య నది ప్రవహిస్తున్నది చక్కగా
గుర్రం, బండి పోతున్నవి నెమ్మదిగా
నదీజలాలు వాటి మానాన అవి ప్రవహిస్తున్నవి.
చీకటిపడే వేళకు పక్షులు గూళ్లకు చేరుకుంటున్నవి
ఏకాంతంగా ఉన్న పట్టణానికి అభిముఖంగా ఉన్నది అనాది పడవ
అస్తమిస్తున్న సూర్యుడిప్పుడు శరత్కాలపు కొండలపై ఉన్నాడు
దిగువన సాంగ్ షాన్ కొండ అంచులు పడుతున్నట్లున్నాయి
ఇంటికి తిరిగి వచ్చి తలుపులు మూసాను నేను, ప్రస్తుతానికి

渭城朝雨浥轻尘
客舍青青柳色新
劝君更尽一杯酒
西出阳关无故人

## Seeing Off Yuan the Second on a Mission to Anxi

At Weicheng morning rain has dampened light dust,
By the hostel, the willows are all fresh and green.
I urge my friend to drink a last cup of wine,
West of Yang Pass, there will be no friends.

## 8. రెండవ యువాన్ 'యాంక్సి'కి వెళుతున్నపుడు వీడ్కోలు

వెయి ఛెంగ్ కొండల వద్ద వర్షం దుమ్మును తడిపింది
వసతిగృహం పక్కన విల్లో చెట్లు తాజాగా, ఆకుపచ్చగా ఉన్నాయి
నేను అర్థించాను నా మిత్రులను ఆఖరి కప్పును సేవించమని
యాంగ్ కనుమ దారికి పశ్చిమాన స్నేహితులెవరూ ఉండరు.

# Peach Blossom Journey

渔舟逐水爱山春
两岸桃花来古津
坐看红树不知远
行尽青溪不见人
山口潜行始隈隩
山开旷望旋平陆
遥看一处攒云树
近入千家散花竹
樵客初传汉姓名
居人未改秦衣服
居人共住武陵源
还从物外起田园
月明松下房栊静
日出云中鸡犬喧
惊闻俗客争来集
境引还家问都邑
平明闾巷扫花开
薄暮渔樵乘水入
初因避地去人间
更问神仙遂不还
峡里谁知有人事
世中遥望空云山
不疑灵境难闻见
尘心未尽思乡县
出洞无论隔山水
辞家终拟长游衍
自谓经过旧不迷
安知峰壑今来变
当时只记入山深
青溪几度到云林
春来遍是桃花水
不辨仙源何处寻

A fisher's boat chased the water into the coveted hills,
Both banks were covered in peach blossom
at the ancient river crossing.
He knew not how far he sailed,
gazing at the reddened trees,
He travelled to the end of the blue stream,
seeing no man on the way.
Then finding a crack in the hillside,
he squeezed through the deepest of caves,
And beyond the mountain a vista opened of
flat land all about!
In the distance he saw clouds and trees gathered together,
Nearby amongst a thousand homes flowers
and bamboo were scattered.
A wood-gatherer was the first to speak a Han-era name,
The inhabitants' dress was unchanged since the time of Qin.
The people lived together on uplands above Wu Ling river,
Apart from the outside world they laid their fields and plantations.
Below the pines and the bright moon, all was quiet in the houses,
When the sun started to shine through the clouds,
the chickens and dogs gave voice.
Startled to find a stranger amongst them,
the people jostled around,
They competed to invite him in and ask about his home.
As brightness came, the lanes had all been swept of blossom,
By dusk, along the water the fishers and woodsmen returned.
To escape the troubled world they had first left men's society,
They live as if become immortals, no reason now to return.
In that valley they knew nothing of the way we live
outside,
From within our world we gaze afar at empty clouds and hills.
Who would not doubt that magic place so hard to find,
The fisher's worldly heart could not stop thinking of his home.
He left that land, but its hills and rivers never left his heart,
Eventually he again set out, and planned to journey back.
By memory, he passed along the way he'd taken before,
Who could know the hills and gullies had
now completely changed?
Now he faced only the great mountain where he
remembered the entrance,
Each time he followed the clear stream,
he found only cloud and forest.
Spring comes, and all again is peach blossom and water,

# 9. పీచ్ పూల వికాసం వేపు ప్రయాణం

ఓ చేపల పడవ ప్రవాహాన్ని ఆ కొండలలోకి వెంటాడినది
రెండుపక్కల అపురూపమైన పీచ్ పూల వికాసము
ఎంతదూరం ప్రయాణించాడో అతనికి తెలియలేదు, ఆ ఎర్రటి చెట్లను చూస్తూంటే
నీలి ప్రవాహపు చివరి వరకూ వెళ్లాడు, దారిలో మనిషి జాడలేదు
కొండపక్కన చిన్న నెరియ, గుహల్లోంచి వెళ్లాడతడు
పర్వతాలకావల ఓ సుందరమైన మైదానం
సుదూరంగా చెట్లు మబ్బులు కలిసిపోయినట్లున్నాయి
దగ్గర్లో వేయి ఇళ్లు; వెదుర్లు, పూలతో అక్కడక్కడ
కట్టెలు పోగుచేసేవాడు మాట్లాడినాడు 'హాన్' కాలపు మాటను
క్విన్ కాలం నుంచి అక్కడి ప్రజల దుస్తులలో మార్పు లేదు
'వులింగ్' నదికి ఎగువనున్న పొలాల్లో ఈ ప్రజలున్నారు
పొలాలు, తోటలు చక్కగా ఉన్నాయి
పైన్ చెట్లు, చంద్రుడికి దిగువన ఇళ్లు నిశ్శబ్దంగా ఉన్నాయి
సూర్యుడు బయటకురాగానే కోళ్లు కుక్కలు అరవడం మొదలెట్టాయి
కొత్తవ్యక్తిని చూడగానే జనం గుమికూడారు ఆసక్తిగా
అతడిని ఆహ్వానిస్తున్నారు పోటీలు పడుతూ, వివరాలడుగుతున్నారు
వెలుతురులో కనిపిస్తున్నది ఎక్కడ చూసినా పుష్పవికాసమే
చీకటి పడేసరికి జాలరులు, చెట్లు నరికేవాళ్లు తిరిగి వచ్చారు
బాధామయ ప్రపంచానికి దూరంగా వీళ్లు సమాజాన్ని వదిలేసారు
అమరుల్లా బతుకుతున్నారు, బయటి ప్రపంచానికి రాదలుచుకోలేదు
ఈ లోయలో ఉన్నవాళ్లకు మన ప్రపంచం గురించి తెలీదు
మనం చూస్తాం సుదూరంగా ఉన్న కొండలు, లోయలవేపు
ఇటువంటి మంత్రముగ్ధమైన ప్రపంచముంటుందని అనుకోము
జాలరికి తన హృదయం ఇంటివేపే లాగుతుందని తెలుసు
అతడు ఆ అద్భుత లోకాన్ని వదిలి ఇంటికి వచ్చాడు, కాని జ్ఞాపకాలు వదల్లేదు
మరల ఆ లోకానికి వెళ్లేందుకు ప్రయాణమైనాడు
ఇదివరకు వెళ్లినట్లే అదే దారిన బయల్దేరినాడు
ఎవరికి తెలుసు కొండలు, లోయలు పూర్తిగా మారిపోయాయని?
అతడికి కనిపించినవల్లా ఆకుపచ్చని కొండలు మాత్రమే.
నది కిరువైపులా మబ్బులు, అడవి, అంతే,
వసంతకాలం వచ్చింది, పీచ్ పూలవికాసం, జలప్రవాహంతో;
కాని ఎవరికీ తెలీదు, ఆ అమరుల ప్రపంచం ఎక్కడ ఉందో! ఏమైందో!

过香积寺

不知香积寺
数里入云峰
古木无人径
深山何处钟
泉声咽危石
日色冷青松
薄暮空譚曲
安禅制毒龙

## Stopping at Incense Storing Temple

I did not know the incense storing temple,
I walked a few miles into the clouded peaks.
No man on the path between the ancient trees,
A bell rang somewhere deep among the hills.
A spring sounded choked, running down steep rocks,
The green pines chilled the sunlight's coloured rays.
Come dusk, at the bend of a deserted pool,
Through meditation I controlled passion's dragon.

## 10. అగరుధూపాల దేవాలయం వద్ద ఆగినప్పుడు

నాకు తెలియదు ఈ అగరుధూపాల దేవాలయం
మబ్బులావరించిన కొండలలో నడిచాను నేను
పాతకాలపు చెట్ల మధ్య నాకెవరూ కానరాలేదు
కొండల మధ్యనుంచి ఓ ఘంటారావం వినిపించింది
ఆకుపచ్చటి పైన్ చెట్లు సూర్యకిరణాలను చల్లగా వణికిస్తున్నాయి
చీకటి పడింది, ఎవరూలేని సరస్సు వంపు దగ్గర,
ధ్యానంతో నేను నియంత్రించగలిగాను ఉద్వేగపు డ్రాగన్‌ను.

临湖亭

轻舸迎上客
悠悠湖上来
当轩对樽酒
四面芙蓉开

## At the Lake Pavilion

On a skiff I meet an honored guest,
Slowly, slowly, it comes across the lake.
Facing at the railing, we drink a cup of wine,
On all sides, lotus flowers are in bloom.

## 11. సరోవర భవనం దగ్గర

పుట్టి మీద కలుసుకున్నానో గౌరవనీయుడైన అతిధిని
నెమ్మది, నెమ్మదిగా మేం సరస్సును దాటి వచ్చినాము
పిట్టగోడ వద్ద ఇద్దరం మధువు సేవించినాము
అన్ని పక్కలా, తామరపూలు అద్భుతంగా వికసించి కానవచ్చాయి.

茱萸沜

结实红且绿
复如花更开
山中倘留客
置此茱萸杯

## The Cornel Grove

When bearing fruit it's red and green,
As if the flowers were budding again.
If a guest remains on the hill,
Set a cup of cornel here.

## 12. కార్నెల్ తోపు

పండ్లతో ఉన్నపుడది ఎరుపు, ఆకుపచ్చ
మరల పూలు మొగ్గలుగా ఉన్నట్లు
అతిధి కొండపైన ఉండిపోతే
ఇక్కడ ఓ పాత్రను సిద్ధం చేసినట్లు.

鹿柴

空山不见人
但闻人语响
返景入深林
复照青苔上

**Deer Enclosure (Deer Park)**

Hills are empty, no man is seen,
Yet the sound of people's voices is heard.
Light is cast into the deep forest,
And shines again on green moss.

## 13. జింకల సంరక్షణా ప్రదేశం

కొండలు ఖాళీగా ఉన్నాయి, మనుషులు లేరు
అయినా మాటలు వినవస్తున్నాయి
దట్టమైన అడవిలోకి వెలుగు చొచ్చుకు వెళ్లింది
ఆకుపచ్చని నాచుపై అందంగా ప్రకాశించింది.

(ఈ కవితను ఉదహరిస్తూ Eliot Weinberger - "Nineteen Ways of Looking at Wang Wei" అనే పుస్తకాన్ని ప్రచురించాడు. Octavio Paz ముందుమాట వ్రాసినాడు)

文杏馆

文杏裁为梁
香茅结为宇
不知栋里云
去作人间雨

**Fine Apricot Lodge**

Fine apricot was cut for the roof-beam,
Fragrant cogon grass tied for the eaves.
I know not when the cloud from this house
Will go to make rain among the people.

## 14. చక్కని ఏప్రికాట్ వసతిగృహం

చక్కని ఏప్రికాట్ కాండం పైకప్పు వాసంగా,
పరిమళభరిత కొగన్ గడ్డి పైకప్పుగా
నాకు తెలియదు ఈ ఇంటిని వదిలివెళ్లి
మేఘం ప్రజలపై ఎప్పుడు కురుస్తుందో వర్షం?

## 华子冈

飞鸟去不穷
连山复秋色
上下华子冈
惆怅情何极

## Huazi Ridge

A bird in flight goes on without limit,
Joined hills are autumn's colours again.
From top to bottom of Huazi Ridge,
Melancholy feeling has no end.

## 15. హువాజి అంచు

ఎగుర్తున్న పక్షి ఓ పరిమితి లేకుండాపోతున్నది
శరత్కాలపు వర్ణాలచే కొండలు కలుపబడినాయి
హువాజి అంచు పైనుంచి కింద వరకు చూసినపుడు
విషాదపు భావాలకు ముగింపు దొరకకున్నది.

斤竹岭

檀栾映空曲
青翠漾涟漪
暗入商山路
樵人不可知

## Jinzhu Ridge

Wing celtis and golden rain shine at the empty bend,
Fresh and green, rippling ever onward.
A secret road leads up to Shangshan hill,
Even the woodcutter does not know.

## 16. జింఝు అంచు

రెక్కల మొక్క, స్వర్ణ వర్షం ఖాళీ వంపు దగ్గర మెరుస్తున్నవి
తాజాగా, ఆకుపచ్చగా కదలాడుతున్నవి అలల్లా
ఓ రహస్యమార్గం షాంగ్‌సాన్ కొండకు వెళుతున్నది
అది కట్టెలు కొట్టేవాడికి కూడా తెలినిది.

## 木兰柴

秋山敛馀照
飞鸟逐前侣
彩翠时分明
夕岚无处所

### Lily Magnolia Enclosure

The autumn hill gathers remaining light,
A flying bird chases its companion before.
The green color is momentarily bright,
Sunset mist has no fixed place.

## 17. లిల్లీ, మాగ్నొలియా తోట

శరత్కాలపు కొండ వెలుగును పోగు చేసుకుంటున్నది
ఎగుర్తున్న పక్షి తన సహచరుడిని వెంటాడి చేరుతున్నది
ఆకుపచ్చని వర్ణం ఇప్పుడు ప్రకాశవంతంగా ఉన్నది
సూర్యాస్తమయ పొగమంచుకు నిర్ణీతమైన చోటంటూ లేదు.

孟城坳

新家孟城口
古木余哀柳
来着复为谁
空愁昔人有

**Mengcheng Col**

I have a new house at Mengcheng's mouth,
The old willow tree is full of grief.
Who will come after, I do not know,
He must feel sorrow for those in the past.

## 18. మెంగ్‌ఛెంగ్ కనుమ

మెంగ్ ఛెంగ్‌లోని కొత్త ఇంటికి పోతున్నాను,
పాత విల్లో చెట్టు దుఃఖంలో మునిగినది,
ఎవరొస్తారో తరువాత, నాకు తెలీదు, ఇక్కడకు.
వచ్చినవాడు, వెళ్లిపోయినవారి గురించి జాలి పడతాడు.

## 南垞

轻舟南垞去
北垞淼难即
隔浦望人家
遥遥不相识

**South Hill**

A light boat sets off from the southern hill,
The north is hard to reach across the vastness.
On the other bank, I look for my home,
It cannot be recognized so far off.

## 19. పడమటి కొండ

దక్షిణ కొండలవేపు నుంచి ఓ పడవ వెళ్తున్నది
అంత విస్తృతిలో ఉత్తరానికి చేరడం చాలా కష్టం
ఆవలి ఒడ్డున ఉన్న నా ఇంటికై చూసాను
ఇంత దూరం నుంచి గుర్తు పట్టలేకున్నాను.

## 宫槐陌

仄径荫宫槐
幽阴多绿苔
应门但迎扫
畏有山僧来

### Temple Tree Path

A narrow, sunless path to the temple tree,
Deep and dark; abundant green moss.
Wait by the gate when finished sweeping the yard,
In case a monk should come down from the hill.

## 20. దేవాలయ వృక్షం వేపు దారి

ఎండ పడని సన్నటి దారి దేవాలయవృక్షం వేపు
దట్టంగా, ముదురుగా బోల్డెంత ఆకుపచ్చని నాచు
ఆవరణను ఊడ్చి ద్వారం దగ్గర నిలబడ్డాను
సాధువు ఎవరైనా కొండనుంచి దిగివస్తాడేమోనని.



# LI BAI (701-762)
# లి బయ్

లి బొ, లి తైబయి గా పిలువబడిన 'లి బయ్' టాంగ్ కాలపు ఉచ్ఛస్థితిలో గొప్ప కవిగా పేరు తెచ్చుకున్నాడు. ఆంగ్లకవి బైరన్‌లా జీవితంలోనూ, కవిత్వంలోనూ, శృంగారం, స్వేచ్ఛ; పాత ఆచారాలపై తిరుగుబాటు ధోరణులతో మెలిగినాడు.



自遣

对酒不觉瞑
落花盈我衣
醉起步溪月
鸟远人亦稀

**Amusing Myself**

Facing my wine, I did not see the dusk,
Falling blossoms have filled the folds of my clothes.
Drunk, I rise and approach the moon in the stream,
Birds are far off, people too are few.

## 1. స్వకీయానందం

మధువు తాగుతూ చీకటి పడడాన్ని గమనించలేదు నేను
నా దుస్తుల మడతలనిండా రాలిపడిన పూలు
తాగిన మత్తులో, నదిలోని చంద్రుడిని అందుకోబోయాను
పక్షులు దూరంగా ఉన్నాయి, జనం చాలా తక్కువగా ఉన్నారు.

古风（三十九）

登高望四海
天地何漫漫
霜被群物秋
风飘大荒寒
荣华东流水
万事皆波澜
白日掩徂辉
浮云无定端
梧桐巢燕雀
枳棘栖鸳鸾
且复归去来
剑歌行路难

## Ancient Air (39)

I climb up high and look on the four seas,
Heaven and earth spreading out so far.
Frost blankets all the stuff of autumn,
The wind blows with the great desert's cold.
The eastward-flowing water is immense,
All the ten thousand things billow.
The white sun's passing brightness fades,
Floating clouds seem to have no end.
Swallows and sparrows nest in the wutong tree,
Yuan and luan birds perch among jujube thorns.
Now it's time to head on back again,
I flick my sword and sing Taking the Hard Road.

# 2. పాతగాలి (39)

కొండ శిఖరాన్నెక్కి నాలుగు సముద్రాల వేపు చూసాను
స్వర్గము, భూమి సుదూరంగా విస్తరించి ఉన్నాయి
శరత్కాలపు విషయాలను కప్పివేసింది దుప్పటిలా మంచు
గాలి వీస్తున్నది గొప్ప ఎడారి శీతలాన్ని అందిబుచ్చుకుని
తూర్పువేపు నీళ్లు అధికంగా ప్రవహిస్తున్నాయి
పదివేల విషయాలు అరుస్తున్నవి
తెల్లటి సూర్యుడి కాంతి పాలిపోయినది
తేలియాడ్తున్న మబ్బుల సంఖ్యకు లెక్కలేదు
'స్వాలో'లు, పిచ్చుకలు వ్యుటాంగ్ చెట్టుపై గూళ్లు కట్టుకున్నాయి
యువాన్, లువాన్ పక్షులు రేగిముళ్ల మధ్య కూర్చున్నాయి
ఇప్పుడు ఇంటికి వెళ్లే సమయం
నేను చేతో కత్తిని ఝళిపించి పాట పాడాను– 'ఇది కష్టాల దారి'–

秋风词

秋风清
秋月明
落叶聚还散
寒鸦栖复惊
相知相见知何日
此时此夜难为情

## Autumn Air

The autumn air is clear,
The autumn moon is bright.
Fallen leaves gather and scatter,
The jackdaw perches and starts anew.
We think of each other- when will we meet?
This hour, this night, my feelings are hard.

## 3. శరత్కాలపు గాలి

శరత్కాలపు గాలి స్వచ్ఛంగా ఉన్నది
శరత్ చంద్రుడు ప్రకాశవంతంగా వెలుగుతున్నాడు
రాలిన ఆకులు పోగుపడ్తున్నాయి, చెల్లాచెదురవుతున్నాయి
జాక్డా బొంతకాకి కొమ్మపై కూర్చుని కొత్తపాట పాడుతున్నది
మనం ఒకరి గురించి ఒకరు ఆలోచిస్తున్నాం, ఎప్పుడు కలుద్దామని?
ఈ గంటలో, ఈ రాత్రి నా భావనలు తీవ్రమైనాయి.

长干行二首（一）

妾发初覆额
折花门前剧
郎骑竹马来
绕床弄青梅
同居长干里
两小无嫌猜
十四为君妇
羞颜尚未开
低头向暗壁
千唤不一回
十五始展眉
愿同尘与灰
常存抱柱信
岂上望夫台
十六君远行
瞿塘滟滪堆
五月不可触
猿声天上哀
门前迟行迹
一一生绿苔
苔深不能扫
落叶秋风早
八月蝴蝶黄
双飞西园草
感此伤妾心
坐愁红颜老
早晚下三巴
预将书报家
相迎不道远
直至长风沙

## Changgan Memories

When first my hair began to cover my forehead,
I picked and played with flowers before the gate.
You came riding on a bamboo horse,
And circled the walkway, playing with green plums.
We lived together, here in Changgan county,
Two children, without the least suspicion.
When I was fourteen, I became your wife,
So shy that still my face remained unopened.
I bowed my head towards the shadowed wall,
And called one thousand times, I turned not once.
At 15 I began to lift my brows,
And wished to be with you as dust with ashes.
You always kept your massive pillar faith,
I had no need to climb the lookout hill.
When I was sixteen, you went far away,
To Yanyudui, within the Qutang gorge.
You should not risk the dangerous floods of May,
Now from the sky, the monkeys cry in mourning.
Before the gate, my pacing's left a mark,
Little by little, the green moss has grown.
The moss is now too deep to sweep away,
And leaves fall in the autumn's early winds.
This August, all the butterflies are yellow,
A pair fly over the western garden's grass.
I feel that they are damaging my heart,
Through worrying, my rosy face grows old.
When you come down the river from Sanba,
Beforehand, send a letter to your home.
We'll go to meet each other, however far,
I'll come up to Changfengsha.

# 4. ఛాంగాన్ జ్ఞాపకాలు

నా శిరోజాలు నుదుటిని కప్పడం మొదలైనప్పుడు
నేను ద్వారం దగ్గర పూలతో ఆడుకునేవాడిని
నీవు వచ్చావు వెదురుగుర్రంపై స్వారీ చేస్తూ
ఆకుపచ్చ ప్లమ్‌లతో ఆడుకుంటూ బాటలో వెళ్లిపోయేవాడివి.
మనం కలిసి పెరిగాం ఈ ఛాంగాన్ దేశంలో
ఎటువంటి సంశయాలు లేకుండా ఇద్దరం.
నాకు పధ్నాలుగేళ్లప్పుడు నీకు భార్యనైనాను.
సిగ్గుతో ముఖం విప్పారేదికాదు అప్పుడు.
గోడ నీడవేపు తలదాచుకునే దానిని
వేయిసార్లు పిలిచినా తలతిప్పేదానిని కాదు
పదిహేనవ ఏట కనులు పైకెత్తి చూసాను
దుమ్ములో బూడిదలా నీతో కలిసిపోవాలనుకున్నాను
నీకు అనంతమైన విశ్వాసం ఉండేది
నేను కొండశిఖరాన్నెక్కి చూడాల్సిన అవసరం రాలేదు
నా పదహారవ ఏట నీవు దూరంగా వెళ్లిపోయావు
యన్యుదికి, కుటాంగ్ లోయలో ఉన్న చోటుకు
మే నెల వరదలను దాటడానికి ప్రయత్నించకు,
ఇప్పుడు నింగిలో విలపిస్తున్నాయి కోతులు
ద్వారం వద్ద నా పాదాలు లోతైన అడుగులను చెక్కాయి
కొద్దికొద్దిగా ఆకుపచ్చని నాచు పెరిగింది
ఇప్పుడు దట్టంగా ఉంది కొట్టుకుపోవడం లేదు
శరత్కాలపు తొలి గాలులకు ఆకులు రాలుతున్నాయి
ఈ ఆగష్టులో, అన్నీ పసుపుపచ్చ సీతాకోకచిలుకలే.
పడమట తోటగడ్డిలో ఎగుర్తున్నాయి ఓ జంట.
అవి నా హృదయాన్ని గాయపరుస్తున్నాయి
బాధతో నా గులాబీ వదనం వాడిపోతున్నది
'సాంబా' నుంచి నదిని దాటి వచ్చే ముందు ఉత్తరం వ్రాయి.
ఎంత దూరమైనా వస్తాను,
ఛాంగ్ ఫెంగ్‌షా వరకైనా, నిన్ను కలిసేందుకు.

## 乌夜啼

黄云城边乌欲栖
归飞哑哑枝上啼
机中织锦秦川女
碧纱如烟隔窗语
停梭怅然忆远人
独宿孤房泪如雨

## Crows Calling at Night

Yellow clouds beside the walls;  crows roosting near.
Flying back, they caw, caw; calling in the boughs.
In the loom she weaves brocade, the Qin river girl.
Made of emerald yarn like mist, the window hides her words.
She stops the shuttle, sorrowful, and thinks of the distant man.
She stays alone in the lonely room, her tears just like the rain.

## 5. కాకులు పిలుస్తున్నాయి రాత్రివేళ

గోడల పక్కన పచ్చమబ్బులు, కాకులు అరుస్తున్నాయి
అటు ఇటూ ఎగుర్తూ ‘కా’ ‘కా’ అంటున్నాయి కొమ్మలలో
మగ్గం వద్ద ఆమె జరీ నేస్తున్నది, ఆ క్విన్ నదీ బాలిక
మరకతపు ఆకుపచ్చదారంతో; కిటికీ ఆమె మాటలను దాస్తున్నది
నేయడం ఆపి, విచార వదనంతో, ఆలోచిస్తున్నది దూరమేగిన అతడి గురించి
ఒంటరిగదిలో ఒంటరిగా ఆమె, ఆమె కన్నీళ్లు కురుస్తున్నాయి వర్షంలా

赠汪伦

李白乘舟将欲行
忽闻岸上踏歌声
桃花潭水深千尺
不及汪伦送我情

### For Wang Lun

Li Bai is already on the boat, preparing to depart,
I suddenly hear the sound of stamping and singing on the shore.
The water of Taohua pond reaches a thousand feet in depth,
But still it's not as deep as Wang Lun's feelings seeing me off.

## 6. వాంగ్ లున్ కోసం

లి బయ్ అప్పటికే పడవలో ఉన్నాడు, వీడ్కోలు చెబుతూ
అకస్మాత్తుగా ఒడ్డుమీద అడుగుల, పాటల చప్పుడు
టావొహువ సరస్సులో నీరు వేయి అడుగుల లోతుంటుందట!
కాని, అది నాపై 'వాంగ్ లున్'కున్న భావాలంత లోతు కాదు.

春夜洛城闻笛

谁家玉笛暗飞声
散入春风满洛城
此夜曲中闻折柳
何人不起故园情

## Hearing a Flute on a Spring Night in Luoyang

From whose home secretly flies the sound of a jade flute?
It's lost amid the spring wind which fills Luoyang city.
In the middle of this nocturne I remember the snapped willow,
What person would not start to think of home!

## 7. వసంతరాత్రి వేణుగానం

ఎవరింటికి రహస్యంగా వేణుగానం ప్రవహిస్తున్నది?
లుయొయాంగ్ పట్టణాన్ని నింపిన వసంతగాలిలో కలిసిపోయినది.
ఈ సంగీత ధునిలో నేను విన్నాను విల్లో విరిగిన చప్పుడు
ఇంటి గురించి ఆలోచించకుండా ఎవరుండగలరు ఇప్పుడు?

劳劳亭

天下伤心处
劳劳送客亭
春风知别苦
不遣柳条青

## Laolao Ting Pavilion

What place under heaven most hurts the heart?
Laolao Ting, for seeing visitors off.
The spring wind knows how bitter it is to part,
The willow twig will never again be green.

## 8. లావో లావో టింగ్ భవనం

నింగి కింద ఏ ప్రదేశం హృదయాన్ని గాయపరుస్తుంది?
లావొలావొ టింగ్, సందర్శకులకు వీడ్కోలు చెప్పేటప్పుడు;
వసంత సమీరానికి తెలుసు విడిపోవడం ఎంత కష్టమో
విల్లో శాఖ ఇక ఎన్నడూ ఆకుపచ్చగా ఉండబోదు.

长相思
长相思
在长安
络纬秋啼金井阑
凝霜凄凄簟色寒
孤灯不明思欲绝
卷帷望月空长叹
美人如花隔云端
上有青冥之高天
下有渌水之波澜
天长路远魂飞苦
梦魂不到关山难
长相思
摧心肝

## Long Yearning

To be in Chang'an.
The grasshoppers weave their autumn song
by the golden railing of the well;
Frost coalesces on my bamboo mat,
changing its color with cold.
My lonely lamp is not bright,
I'd like to end these thoughts;
I roll back the hanging, gaze at the moon,
and long sigh in vain.
The beautiful person's like a flower beyond
the edge of the clouds.
Above is the black night of heaven's height;
Below is the green water billowing on.
The sky is long, the road is far, bitter flies my spirit;
The spirit I dream can't get through,
the mountain pass is hard.
Long yearning, breaks my heart.

# 9. దీర్ఘ నిరీక్షణ

దీర్ఘ నిరీక్షణ
ఛాంగాన్‌లో ఉండాలని
బావి బంగరుగోడ వద్ద మిడతలు రచిస్తున్నాయి శరదృతు గీతాన్ని
వెదురు మంచంపై మంచు కలిసి చలినిబట్టి రంగు మారుతున్నది
ఒంటరి దీపమంత కాంతిగా లేదు, ఈ ఆలోచనల్ని మానివేయాలి నేను
తెరపైకెత్తి, చంద్రుడివేపు చూసాను, వృథా నిట్టూర్పు
మబ్బుల అంచున అందమైన పూవులా చంద్రుడు
ఇంకాపైన చీకటిరాత్రి
దిగువన ఆకుపచ్చని నీరు ప్రవహిస్తున్నది సవ్వడి చేస్తూ
ఆకాశం పెద్దది, దారి దూరంగా ఉన్నది, నా ఆత్మలో ఏదో చేదు
నేను స్వప్నించే ఆత్మ పోలేకున్నది; కనుమదారి దుస్తరమైనది
దీర్ఘ నిరీక్షణ నా హృదయాన్ని వ్రయ్యలు చేస్తున్నది.

## 玉阶怨

玉阶生白露
夜久侵罗袜
却下水晶帘
玲珑望秋月

## Marble Steps Complaint

White dew grows on the marble steps,
And in the long night, soaks into my stockings.
But now I let the crystal curtain down,
And gaze through it at the autumn moon.

## 10. చలువరాతి మెట్ల ఫిర్యాదు

తెల్లటి పొగమంచు పెరుగుతున్నది చలువరాతి మెట్లపైన
నా మేజోళ్లలోకి చేరుతున్నది దీర్ఘరాత్రిలో
ఇప్పుడు నేను స్ఫటిక తెరను జారవిడుస్తున్నాను
దానిగుండా శరత్‌చంద్రుని అందాలు వీక్షిస్తాను.

子夜吴歌

长安一片月
万户捣衣声
秋风吹不尽
总是玉关情
何日平胡虏
良人罢远征

## Midnight Song of Wu

In Chang'an city is the disk of the moon,
The sound of pounding clothes in ten thousand households.
The autumn wind is blowing without cease,
All the time I think of Yuguan pass.
When will we pacify the pillaging Hu,
So my husband can end his long journey?

## 11. వ్యు అర్ధరాత్రి పాట

ఛాంగాన్ పట్టణం చంద్రుడి చక్రం
పదివేల ఇళ్లలో బట్టలుతుకుతున్న చప్పుడు
శరత్కాలపు గాలి ఆగకుండా వీస్తున్నది
ఎప్పుడూ నేను యుగువాన్ కనుమదారి గురించే ఆలోచిస్తాను
దోపిడీ చేసే ‘హ్యూ’ను మనం ఎప్పుడు శాంతపరుస్తాం
నా భర్త తన దీర్ఘ ప్రయాణాన్ని ముగించేందుకు!

山中问答

问余何意栖碧山
笑而不答心自闲
桃花流水窅然去
别有天地在人间

**Question and Answer on the Mountain**

You ask for what reason I stay on the green mountain,
I smile, but do not answer, my heart is at leisure.
Peach blossom is carried far off by flowing water,
Apart, I have heaven and earth in the human world.

## 12. కొండపై ప్రశ్న జవాబు

నీవడుగుతావు 'నేనెందుకు ఆకుపచ్చకొండపై ఉన్నానని?'
చిరునవ్వు నవ్వాను కాని మాట్లాడలేదు, నా హృదయం విశ్రాంతిగా ఉన్నది
పీచ్ పూల వికాసం నది ద్వారా ప్రవహించింది చాలా దూరం
నాకీ ప్రపంచంలో లభించాయి స్వర్గం, భూమి.

## 送友人

青山橫北郭
白水遶東城
此地一為別
孤蓬萬里征
浮雲游子意
落日故人情
揮手自茲去
蕭蕭班馬鳴

## Seeing Off a Friend

Green hills above the northern wall,
White water winding east of the city.
On this spot our single act of parting,
The lonely tumbleweed journeys ten thousand li.
Drifting clouds echo the traveller's thoughts,
The setting sun reflects my old friend's feelings.
You wave your hand and set off from this place,
Your horse whinnies as it leaves.

## 13. స్నేహితుడిని సాగనంపడం

ఉత్తర గోడకు ఎగువన ఆకుపచ్చటి కొండలు
తెల్లటి నీరు పట్టణపు తూర్పుదిక్కున వంపుగా ప్రవహిస్తున్నది
ఇక్కడ మనం విడిపోబోతున్నాం
ఒంటరిగా పదివేల మైళ్ల ప్రయాణం
కదుల్తున్న మేఘాలు బాటసారి మనోభావ రూపాలు
అస్తమిస్తున్న సూర్యుడు నా మిత్రుడి ఉద్వేగాల్ని తెలియబరుస్తున్నాడు.
చేతిని ఊపి నీవక్కడ నుంచి వెళ్లిపోతావు
నీ గుర్రం సకిలించి నిట్టూరుస్తుంది వెళ్లేప్పుడు.

黄鹤楼送孟浩然之广陵

故人西辞黄鹤楼
烟花三月下扬州
孤帆远影碧空尽
唯见长江天际流

**Seeing off Meng Haoran for Guangling at Yellow Crane Tower**

My old friend's said goodbye to the west, here at Yellow Crane Tower,
In the third month's cloud of willow blossoms, he's going down to Yangzhou.
The lonely sail is a distant shadow, on the edge of a blue emptiness,
All I see is the Yangtze River flow to the far horizon.

## 14. పసుపుకొంగ టవర్ వద్ద మెంగ్ హవోరాన్‌కు వీడ్కోలు

నా స్నేహితుడు పడమరకు వీడ్కోలు చెప్పాడు పసుపుకొంగల మిట్ట వద్ద,
మూడవనెల విల్లో పూల మబ్బులలో అతడు యాంగ్‌ఝౌకు వెళ్తున్నాడు.
నీలి శూన్యపు అంచువద్ద ఒంటరి పడవ ఓ దూరపు నీడలా ఉన్నది
నేను చూస్తున్నదల్లా యాంగ్‌ట్జినది ఆకాశపు అంచువేపు ప్రవహించడం!

沙丘城下寄杜甫

我来竟何事
高卧沙丘城
城边有古树
日夕连秋声
鲁酒不可醉
齐歌空复情
思君若汶水
浩荡寄南征

## Sent to Du Fu below Shaqiu City

What is it that I've come to now?
High before me: Shaqiu city.
Beside the city, ancient trees;
The sunset joins the autumn sounds.
The Lu wine cannot make me drunk,
Qi's songs cannot restore my feelings.
My thoughts of you are like the Wen's waters,
Mightily sent on their southern journey.

## 15. షకియు పట్టణానికి దిగువనున్న 'డు ఫు'కు పంపడం

చివరికి ఎక్కడకు వచ్చాను నేను?
ఎగువన ఉన్నది షకియు పట్టణం.
పట్టణం పక్కన పాతకాలపు చెట్లు,
సూర్యాస్తమయం కలుస్తున్నది శరత్‌శబ్దాలతో,
'ల్యు' మధువు నాకు సరిపడా మత్తునివ్వదు
'క్వి' పాటలు నా భావాలను జీవింపచేయలేవు
నీ గురించిన నా ఆలోచనలు 'వెన్' జలాల్లాంటివి
దక్షిణ ప్రయాణానికి రాజసంగా పంపబడినవి.

独敬亭山

众鸟高飞尽
孤云独去闲
相看两不厌
只有敬亭山

### Sitting Alone on Jingting Shan Hill

A flock of birds is flying high in the distance,
A lonely cloud drifts idly on its own.
We gaze at each other, neither growing tired,
There is only Jingting Shan.

## 16. జింగ్‌టింగ్ షాన్ కొండపై ఒంటరిగా కూర్చోవడం

దూరంగా పక్షుల గుంపొకటి పై ఎత్తున ఎగుర్తున్నది.
ఒంటరి మేఘమొకటి తన మానాన తాను పోతున్నది
మేము ఒకరినొకరు చూసుకున్నాం, అలసట లేకుండా
అక్కడ ఉన్నది అదే జింగ్‌టింగ్ షాన్ పర్వతం!

夜宿山寺

危楼高百尺
手可摘星辰
不敢高声语
恐惊天上人

**Staying the Night at a Mountain Temple**

The high tower is a hundred feet tall,
From here one's hand could pluck the stars.
I do not dare to speak in a loud voice,
I fear to disturb the people in heaven.

## 17. కొండమీద గుడిలో రాత్రి బసచేయడం

వంద ఎడుగుల ఎత్తు ఆ బురుజు
అక్కడ నుంచి తారలను కోసుకోవచ్చు
నేను పెద్ద గొంతుతో మాట్లాడలేను
స్వర్గలోక నివాసులను ఇబ్బంది పెట్టలేను.

静夜思

床前明月光
疑是地上霜
举头望明月
低头思故乡

## Thoughts on a Still Night

Before my bed, the moon is shining bright,
I think that it is frost upon the ground.
I raise my head and look at the bright moon,
I lower my head and think of home.

## 18. నిశ్చల రాత్రి ఆలోచనలు

నా శయ్యకు ఎదురుగా వెన్నెల మెరుస్తున్నది,
నేననుకున్నాను నేలపై మంచు పేరుకుందని
తలపైకెత్తి ప్రకాశిస్తున్న చంద్రుడి వేపు చూసాను
తలవాల్చి ఇంటిగురించి ఆలోచిస్తున్నాను దిగులుగా!

望天门山

天门中断楚江开
碧水东流至此回
两岸青山相对出
孤帆一片日边来

## Viewing Heaven's Gate Mountains

The River Chu cuts through the middle of heaven's gate,
The green water flowing east reaches here then swirls.
On either bank the blue hills face towards each other,
The flatness of a lonely sail comes from by of the sun.

## 19. స్వర్గద్వారపు పర్వతాలను చూడడం

‘చ్యు’ నది స్వర్గద్వారం మధ్యగా పోతున్నది
తూర్పుకు పోయే ఆకుపచ్చ జలాలిక్కడ సుళ్లు తిరుగుతాయి
రెండువేపులా నీలికొండలు ఒకదానికొకటి ఎదురుపడతాయి
ఒంటరి పడవ చదునైన నీడ సూర్యుడి వలన ఏర్పడుతున్నది.

访戴天山道士不遇

犬吠水声中
桃花带雨浓
树深时见鹿
溪午不闻钟
野竹分青霭
飞泉挂碧峰
无人知所去
愁倚两三松

## Visiting the Taoist Priest Dai Tianshan But Not Finding Him

A dog's bark amid the water's sound,
Peach blossom that's made thicker by the rain.
Deep in the trees, I sometimes see a deer,
And at the stream I hear no noonday bell.
Wild bamboo divides the green mist,
A flying spring hangs from the jasper peak.
No-one knows the place to which he's gone,
Sadly, I lean on two or three pines.

## 20. టావోయిస్టు పూజారి కనబడకపోవడం

నీటి అలజడి మధ్య కుక్క అరుపు శబ్దం
వర్షంతో చిక్కనైన పీచ్ పూల వికాసం
చెట్లమధ్య నాకొక్కోసారి కనిపిస్తుంది జింక
ప్రవాహం వద్ద నాకు వినిపించదే మధ్యాహ్నపు గంట
అడవి వెదురు చీలుస్తున్నది ఆకుపచ్చ పొగమంచును
జాస్పర్ శిఖరం నుండి జలధార వేలాడుతున్నది
అతడెక్కడికి వెళ్లాడో ఎవరికీ తెలీదు
విచారంగా, నేను పైన్ చెట్ల దగ్గర కూలబడ్డాను.


枫橋之春
歲在二〇〇八年
丘樂寧作



# DU FU (712-770)
# డు ఫు

డు ఫు (టు ఫు) చైనీస్ క్లాసికల్ కవులలో అత్యంత ప్రసిద్ధికెక్కిన కవి. ఈతని కవితలు ఎక్కువ భాగం టాంగ్ డినాస్టి పాలనాకాలానివి. యుద్ధం తనపై కావించిన ప్రభావాన్ని కవితల రూపంలో వ్రాసినాడు.

## 兵车行

车辚辚
马萧萧
行人弓箭各在腰
耶娘妻子走相送
尘埃不见咸阳桥
牵衣顿足阑道哭
哭声直上干云霄
道傍过者问行人
行人但云点行频
或从十五北防河
便至四十西营田
去时里正与裹头
归来头白还戍边
边亭流血成海水
武皇开边意未已
君不闻汉家山东二百州
千村万落生荆杞
纵有健妇把锄犁
禾生陇亩无东西
况复秦兵耐苦战
被驱不异犬与鸡
长者虽有问
役夫敢申恨
且如今年冬
未休关西卒
县官急索租

# Song of the Wagons

The wagons rumble and roll,
The horses whinny and neigh,
The conscripts each have bows and
arrows at their waists.
Their parents, wives and children
run to see them off,
So much dust's stirred up,
it hides the Xianyang bridge.
They pull clothes, stamp their feet and,
weeping, bar the way,
The weeping voices rise straight up
and strike the clouds.
A passer-by at the roadside asks
a conscript why,
The conscript answers only that
drafting happens often.
"At fifteen, many were sent north
to guard the river,
Even at forty, they had to till fields
in the west.
When we went away, the elders
bound our heads,
Returning with heads white,
we're sent back off to the frontier.
At the border posts,
shed blood becomes a sea,
The martial emperor's dream of
expansion has no end.
Have you not seen the two hundred
districts east of the mountains,
Where thorns and brambles grow in
countless villages and hamlets?
Although there are strong women to
grasp the hoe and the plough,
They grow some crops, but there's
no order in the fields.
What's more, we soldiers of Qin
withstand the bitterest fighting,

# a. ఛాంగాన్

## (తిరుగుబాటుకు ముందు 750-755)

## 1. వ్యాగన్ల పాట

డబడబ శబ్దాలతో పోతున్నాయి వ్యాగన్లు
సకిలిస్తూ పరిగెడ్తున్నాయి వడిగా గుర్రాలు
నడుముకు విల్లమ్ములతో సిద్ధమైనారు యువకులు
తల్లిదండ్రులు, భార్యాబిడ్డలు చెబుతున్నారు వీడ్కోలు
ఎంత దుమ్ము లేచిందంటే గ్జియాన్‌యాంగ్ వంతెన కానరావడంలేదు.
దుస్తులు చింపుకుంటూ, నేలను తొక్కుతూ ఏడుస్తూ, దారికడ్డంగా వాళ్లు
ఆ రోదనాస్వరాలు మిన్నంటి, తాకినాయి మబ్బులను.
దారినపోతున్న దానయ్య అడిగాడు ఓ యువకుడిని– "ఏమిటని"
"సైన్యంలో చేరడానికి పోతున్నాం మేం, తప్పదు కదా"–
పదిహేనేళ్ల వయసులో ఉత్తర దిక్కుకు పోతాం నదీరక్షణకు
నలభై ఏళ్లు వచ్చినా అక్కడ పడమట పొలాల్లో దున్నుతాం.
ఇక్కడ నుంచి వెళ్లేముందు గ్రామపెద్ద మాకు తలపాగా చుడతాడు
నల్లగా ఉండే జుట్టు మళ్లీ మేం వచ్చేసరికి తెల్లగా ముగ్గుబుట్టవుతుంది.
సరిహద్దుల దగ్గర రక్తం ఏరులై పారుతుంది
చక్రవర్తి సామ్రాజ్య విస్తరణా స్వప్నానికి ముగింపు లేదు
పర్వతాలకు తూర్పున ఉన్న రెండు వందల జిల్లాలను చూడలేదా నీవు?
ఊళ్లు, గ్రామాలనిండా నిండినాయి ముళ్లూ ముళ్లపొదలు
నాగలి పట్టగలిగిన బలమున్న స్త్రీలున్నారు ఊళ్లలో
అందుకే కనీసం కొన్ని పంటలైనా పండుతున్నాయి, చెదురుమదురుగా
అంతేకాక, క్విన్ సైనికులం మా పరిస్థితి చాలా దారుణం
కుక్కలు, కోళ్లకన్నా మా బతుకులు మరీ హీనం
ఎవరైనా పెద్దాయన అనవచ్చు మమ్మల్ని
"సైనికుడిలా పిరికిమాటలు అనవచ్చునా?"

租税从何出
信知生男恶
反是生女好
生女犹得嫁比邻
生男埋没随百草
君不见青海头
古来白骨无人收
新鬼烦冤旧鬼哭
天阴雨湿声啾啾

We're always driven onwards just
like dogs and chickens.
Although an elder can ask me this,
How can a soldier dare to complain?
Even in this winter time,
Soldiers from west of the pass keep moving.
The magistrate is eager for taxes,
But how can we afford to pay?
We know now having boys is bad,
While having girls is for the best;
Our girls can still be married to the neighbours,
Our sons are merely buried amid the grass.
Have you not seen on the border of Qinghai,
The ancient bleached bones
no man's gathered in?
The new ghosts are angered by injustice,
the old ghosts weep,
Moistening rain falls from dark heaven
on the voices' screeching."

ఇటువంటి కఠిన శీతాకాలంలో కూడా
పశ్చిమాన సైనికులు కదుల్తారు కనుమ వేపు
న్యాయాధిపతి పన్నులు కట్టమని ఆజ్ఞాపిస్తాడు
మేం ఎలా పన్నులు కట్టగలం?
మగపిల్లలు పుట్టడమిప్పుడొక శాపం
ఆడపిల్లలుంటే కాస్త నయం
వాళ్లు ఉన్నవాళ్లని పెళ్లిచేసుకుని ఇక్కడే ఉంటారు
మగపిల్లలు ఎక్కడో గడ్డికింద పాతిపెట్టబడతారు
నీవు చూడలేదా 'క్వింగ్‌హయి' సరిహద్దులో
పోగులుపడిన పాతకాలపు ఎముకలు?
ఆ అన్యాయానికి కొత్త దయ్యాలు కోపంగా ఉన్నాయి, పాతవి ఏడుస్తున్నాయి
ఏడుస్తున్న గొంతులపై చీకటిస్వర్గం నుంచి భోరున వాన పడుతున్నది.

## 秋雨叹三首 (一)

雨中百草秋烂死
阶下决明颜色鲜
著叶满枝翠羽盖
开花无数黄金钱
凉风萧萧吹汝急
恐汝后时难独立
堂上书生空白头
临风三嗅馨香泣

## Sighs of Autumn Rain (1)

In autumn rain, the grasses rot and die,
Below the steps, the jueming's colour is fresh.
Full green leaves cover the stems like feathers,
And countless flowers bloom like golden coins.
The cold wind, moaning, blows against you fiercely,
I fear that soon you'll find it hard to stand.
Upstairs the scholar lets down his white hair,
He faces the wind, breathes the fragrance, and weeps.

## 2. శరత్కాలపు వాన నిట్టూర్పులు-1

శరత్కాలపు వాన, పచ్చగడ్డి కుళ్లి చచ్చిపోతుంది
మెట్లకింద జ్యూమింగ్ రంగు తాజాగానే ఉన్నది
ఆకుపచ్చటి ఆకులు కాండాన్ని పూర్తిగా కప్పుతున్నాయి ఈకల్లా
అసంఖ్యాక పుష్పాలు వికసించాయి బంగరు నాణేల్లా
చల్లగాలి మూలుగుతూ విసిరికొడ్తోంది నిన్ను తీవ్రంగా
నీకు నిలబడడం కష్టమేమోనని భయంగా ఉంది నాకు
మేడమీది పండితుడు తన తెల్లటి శిరోజాలను స్వేచ్ఛగా వదిలేసాడు
గాలికి ఎదురువెళ్లి, ఆ సువాసనలను ఆఘ్రాణిస్తూ దుఃఖిస్తున్నాడు.

## 秋雨叹三首(二)

阑风长雨秋纷纷
四海八荒同一云
去马来牛不复辨
浊泾清渭何当分
禾头生耳黍穗黑
农夫田妇无消息
城中斗米换衾绸
相许宁论两相直

## Sighs of Autumn Rain (2)

Ceaseless wind and lengthy rain swirl together this autumn,
The four seas and eight deserts are covered by one cloud.
A horse going, an ox coming, cannot be distinguished,
How now can the muddy Jing and clear Wei be told apart?
The standing grain begins to sprout, the millet's ears turn black,
Farmers and the farmers' wives have no hopeful news.
In the city, a bucket of rice can cost a silken quilt,
And both the buyer and seller have to agree the bargain is fair.

## 3. శరత్కాలపు వాన నిట్టూర్పులు-2

ఆగని గాలి, దీర్ఘ వర్షం ఈ శరత్తును సుళ్లు తిప్పుతున్నాయి
నాలుగు సముద్రాలు, ఎనిమిది ఎడార్లను కప్పింది ఒక పెను మబ్బు.
అటుపోతున్న గుర్రాన్ని, ఇటువస్తున్న ఎద్దును గుర్తు పట్టలేము.
ఎలా బురద జింగ్‌ను, శుభ్రంగా ఉన్న 'వెయి'లో తేడా కనిపెట్టడం?
నిలబడిన వరిధాన్యం మొలకలెత్తుతున్నది, నల్లబడ్డాయి చిరుధాన్యాలు
రైతులకు వాళ్ల భార్యాబిడ్డలకు లేవేమీ శుభవార్తలు.
నగరంలో ఓ బకెట్‌నిండా బియ్యం పట్టుదుప్పటంత ఖరీదైనాయి.
కొనేవాళ్లు, అమ్మేవాళ్లు బేరాలాడుకుంటున్నారు.

# 秋雨叹三首 (三)

长安布衣谁比数
反锁衡门守环堵
老夫不出长蓬蒿
稚子无忧走风雨
雨声飕飕催早寒
胡雁翅湿高飞难
秋来未曾见白日
泥污后土何时干

## Sighs of Autumn Rain (3)

In Chang'an, who notices the cloth-gowned scholar?
Locked behind his gate and guarding his walls.
The old man doesn't go out, the weeds grow tall,
Children blithely rush through wind and rain.
The rustling rain hastens the early cold,
And geese with wet wings find high flying hard.
This autumn we've had no glimpse of the white sun,
When will the mud and dirt become dry earth?

## 4. శరత్కాలపు వాన నిట్టూర్పులు-3

ఛాంగాన్‌లో పండితుడినెవరు పట్టించుకుంటారు?
తలుపుకు తాళం వేసి గోడల వెనక దాక్కున్న అతగాడిని.
ఆ వృద్ధుడు బయటకు పోడు; పిచ్చిమొక్కలు పెరిగాయి ఏపుగా
గాలివానలో పిల్లలు హుషారుగా పరుగులిడుతున్నారు.
వానజల్లు చలిని మరింత ఎక్కువ చేస్తున్నది
రెక్కలు తడిచి అడవి బాతులు ఎగరలేకపోతున్నవి
ఈ శరత్కాలపు వానలో సూర్యుడు కానరాలేదు
ఎప్పుడు ఈ బురదమట్టి ఎండి నేలగా మారుతుందో?

## b. ఛాంగాన్ (755-757)

对雪

战哭多新鬼
愁吟独老翁
乱云低薄暮
急雪舞回风
瓢弃尊无绿
炉存火似红
数州消息断
愁坐正书空

### Facing Snow

After the battle, many new ghosts cry,
The solitary old man worries and grieves.
Ragged clouds are low amid the dusk,
Snow dances quickly in the whirling wind.
The ladle's cast aside, the cup not green,
The stove still looks as if a fiery red.
To many places, communications are broken,
I sit, but cannot read my books for grief.

### 1. మంచును ఎదుర్కోవడం

యుద్ధం తరువాత మరిన్ని కొత్త దయ్యాలు అరుస్తున్నాయి
ఒంటరి వృద్ధుడు దిగులుపడుతూ దుఃఖిస్తున్నాడు
గరుకు అంచు మబ్బులు కిందికి దిగినాయి మసకచీకటికి తోడు
సుడిగాలిలో మంచు వేగంగా నృత్యం చేస్తున్నది
గరిటె పక్కన పడి ఉన్నది, పాత్ర ఆకుపచ్చగా లేదు.
పొయ్యి ఇంకా ఎర్రగా మండుతూ కనిపిస్తున్నది.
వార్తా సౌకర్యాలు తెంపబడినాయి అనేకచోట్లకు.
నేను కూర్చున్నాను, కాని, చదవలేకపోతున్నాను, దుఃఖం వలన.

大云寺赞公房四首 (一)

心在水精域
衣沾春雨时
洞门尽徐步
深院果幽期
到扉开复闭
撞钟斋及兹
醍醐长发性
饮食过扶衰
把臂有多日
开怀无愧辞
黄鹂度结构
紫鸽下罘罳
愚意会所适
花边行自迟
汤休起我病
微笑索题诗

## In Abbot Zan's Room at Dayun Temple: Four Poems (1)

My heart is in a world of water and crystal,
My clothes are damp in this time of spring rains.
Through the gates I slowly walk to the end,
The great court the appointed tranquil space.
I reach the doors- they open and shut again,
Now strikes the bell- the meal time has arrived.
This cream will help one's nature
strengthen and grow,
The diet gives support in my decline.
We've grasped each other's arms so many days,
And opened our hearts without shame or evasion.
Golden orioles flit across the beams,
Purple doves descend from lattice screens.
Myself, I think I've found a place that suits,
I walk by flowers at my own slow pace.
Tangxiu lifts me from my sickly state,
And smiling, asks me to write a poem.

# 2. దయున్ గుడివద్ద జాన్ సాధువు గదిలో-1

జల, స్ఫటిక ప్రపంచంలో ఉన్నది నా హృదయం
వసంత వర్షాలతో తడిచి ముద్దైనాయి నా వస్త్రసంచయం
ద్వారాలను దాటి నేను నెమ్మదిగా చివరికి చేరుకున్నాను
ప్రశాంత ప్రదేశమైన మహా న్యాయస్థానం ఆ చోటు.
తలుపుల వద్దకు చేరుకున్నాను, అవి తెరవబడి మరల మూసుకున్నాయి
గంట మోగింది; భోజనాల సమయమది.
సత్యమనే మీగడ ఇస్తుంది సహజశక్తిని, పెరుగుదలను.
నేను పతనమవుతున్నపుడు నాకు ఆధారమౌతుంది.
చానాళ్లు మేము ఒకరి చేతులనొకరు పట్టుకున్నాము.
బిడియం, దాపరికం లేకుండా హృదయాలను విప్పి చెప్పుకున్నాము.
బంగరు పిచ్చుకలు అడ్డ కమ్మీలపై ఎగురుతున్నవి
ఊదారంగు పావురాలు అలంకృత గవాక్షాలను దిగి వస్తున్నవి.
నేననుకున్నాను నాకు అనువైన చోటు దొరికిందని.
నాకు నచ్చిన రీతిలో నేను పూలబాటలో నడిచాను
టాంగ్క్షియు నన్ను రుగ్మతస్థితి నుంచి పైకి లేవనెత్తినాడు
చిరునవ్వు నవ్వుతూ ఒక కవితను లిఖించమన్నాడు.

(**టాంగ్క్షియు** – బౌద్ధసన్యాసి, రచయిత)

# 大云寺赞公房四首 (二)

细软青丝履
光明白氎巾
深藏供老宿
取用及吾身
自顾转无趣
交情何尚新
道林才不世
惠远德过人
雨泻暮檐竹
风吹青井芹
天阴对图画
最觉润龙鳞

## In Abbot Zan's Room at Dayun Temple: Four Poems (2)

Fine green silk shoes,
Bright white cotton scarves,
Deep in storage for the elders,
Fetched to wear upon my body.
I see myself as old and dull,
How can our friendship stay so fresh?
Daolin's talents exceed the age,
Huiyuan's virtue's superhuman.
Rain-drenched bamboo by the eaves at dusk;
Wind in green celery at the well;
The sky dark, I face a mural,
Most feeling the damp of the dragon's scales.

## 3. దయున్ గుడివద్ద జాన్ సాధువు గదిలో-2

చక్కని ఆకుపచ్చ పట్టు పాదరక్షలు
ప్రకాశవంతమైన తెలుపు నూలు శాలువాలు
పెద్దవాళ్లకోసం బీరువాలో దాచబడినాయి.
అవి ఇప్పుడు నేను తొడుక్కునేందుకు తేబడినాయి.
నాకు నేను వృద్ధుడిగా, మందకొడిగా కనిపించాను
మరి, మన స్నేహమెందుకింత తాజాగా ఉన్నది?
దొవొ లిన్ సాధువు కౌశల్యం వయసుకు మించినది.
హుయి యువాన్ సాధువు గుణశీలాలు లోకాతీతమైనవి.
పొద్దుగుంకేసరికి చూరువద్ద వెదురుబొంగులు వానలో తడిచాయి
బావి దగ్గర ఆకుకూరల మడిలో గాలి ఎక్కువగా ఉన్నది
ఆకాశం నల్లబడింది, కుడ్యచిత్రానికి ఎదురుగా నేను
డ్రాగన్ పొలుసుల తడి బాగా తెలుస్తున్నది.

(దావొ లిన్, హుయి యువాన్ 4,5 శతాబ్దాలకు చెందిన బౌద్ధ సాధువులు)

## 大云寺赞公房四首 (三)

灯影照无睡
心清闻妙香
夜深殿突兀
风动金锒铛
天黑闭春院
地清栖暗芳
玉绳回断绝
铁凤森翻翔
梵放时出寺
钟残仍殷床
明朝在沃野
苦见尘沙黄

### In Abbot Zan's Room at Dayun Temple: Four Poems (3)

The lamplight shines on my sleeplessness,
My mind clear, I smell the splendid incense.
Deep in the night, the hall rears up high,
The wind stirs, and gold is heard to clank.
The black sky masks the springtime court,
To the pure earth clings a hidden fragrance.
The Jade Rope wheels round and is cut,
The iron phoenix seems about to soar.
Sanskrit sometimes flows out from the temple,
The lingering bells still echo round my bed.
Tomorrow morning in the fertile field,
I'll bitterly behold the yellow dirt.

## 4. దయున్ గుడివద్ద జాన్ సాధువు గదిలో-3

దీపం వెలుగు నా నిద్రలేమిపై ప్రకాశిస్తున్నది
నా మనసు ప్రశాంతమైనది, అంతటా సాంబ్రాణి పరిమళాలు
గాఢరాత్రిలో ఆవరణ ఉన్నతస్థితిని చేరుకున్నది
గాలి తీవ్రమైనది, స్వర్ణపు చప్పుడు వినవస్తున్నది
నల్లటి ఆకాశం వసంతపు ఆవరణను కప్పివేసినది
స్వచ్ఛమైన నేలకు అతుక్కున్నది లోన దాగిన సువాసన.
పచ్చతాడు చుట్టలు చుట్టి కత్తిరించబడినది
లోహపు ఫీనిక్స్ విహంగం ఎగరబోతున్నది
కొద్దిసార్లు గుడి నుండి సంస్కృతం ప్రవహిస్తున్నది.
నా శయ్య వద్ద గుడిగంటలింకా ప్రతిధ్వనిస్తూనే ఉన్నవి
సారవంతమైన పొలాల్లో రేపటి ఉదయాన నేను
పసుపుపచ్చ మట్టిని క్రూరంగా పట్టుకుంటాను.

(**పచ్చతాడు** – Jade Rope = Ursa Minor)

## 大云寺赞公房四首 (四)

童儿汲井华
惯捷瓶上手
沾洒不濡地
扫除似无帚
明霞烂复阁
霁雾搴高牖
侧塞被径花
飘摇委墀柳
艰难世事迫
隐遁佳期后
晤语契深心
那能总箝口
奉辞还杖策
暂别终回首
泱泱泥污人
听听国多狗
既未免羁绊
时来憩奔走
近公如白雪
执热烦何有

## In Abbot Zan's Room at Dayun Temple: Four Poems (4)

The boy draws shining water from the well,
He nimbly lifts the bucket to his hand.
He sprinkles water without soaking the earth,
And sweeps so well as if no broom had passed.
The rosy dawn again lights the pagoda,
The clearing mist lifts from the higher windows.
Leaning blossoms cover over the path,
Dancing willow leaves reach down to the steps.
I'm driven by these troublesome affairs,
Retirement from the world must be put off.
We've met and talked, our deepest hearts agreeing,
How can our mouths be forced completely shut?
I say goodbye and fetch my riding crop,
Parting for now, I turn my head at the last.
There's so much mud that can defile a man,
Just listen to all the dogs throughout the land.
Although I cannot get free from this yoke,
I'll sometimes come to rest from all the bustle.
Your presence, Abbot, acts just like white snow,
How can I be upset to grasp what's hot?

# 5. దయున్ గుడివద్ద జాన్ సాధువు గదిలో-4

బావి నుంచి ఆ బాలుడు మంచినీళ్లు తోడుతున్నాడు
నీళ్లు నిండిన బొక్కెనను చురుకుగా చేతితో పట్టుకున్నాడు
నేల తడవకుండా నీళ్లను జిమ్మినాడు
చీపురు వాడనంత చక్కగా ఊడ్చినాడు
గులాబీ సంధ్యావెలుగులతో పగోడా కాంతివంతమైనది
ఎత్తైన కిటికీల నుంచి పొగమంచు అదృశ్యమవుతున్నది
వంగిన పూలగుత్తులు దారిని కప్పుతున్నవి
నాట్యం చేస్తున్న విల్లో శాఖలు మెట్లను తాకుతున్నవి
ఈ క్లిష్ట విషయాలు నన్ను కలవరబెడుతున్నవి
ప్రాపంచిక విషయాల్నుంచి విశ్రాంతిని ఇప్పుడు తీసుకోలేను
మనం కలిసి మాట్లాడుకున్నాం, మన హృదయాలు అంగీకరించాయి
మన నోళ్లను ఎలా బలవంతంగా మూయించగలం పూర్తిగా?
వీడ్కోలు చెప్పి, నేను నా బండిని పిలవనంపాను
విడిపోబోతూ, తలతిప్పి, ఆఖరుసారిగా చూసాను,
అక్కడ చాలా మట్టి ఉన్నది మనిషిపై దుమ్మెత్తడానికి,
దేశమంతటా మొరుగుతున్న కుక్కల అరుపులు విను!
ఈ కాడి బరువు నుంచి ఇంకా స్వేచ్ఛను పొందలేదు నేను,
ఒక్కోసారి ఈ గొడవ నుంచి లభిస్తుంది విశ్రాంతి
ఓ సాధుపుంగవా! నీ సన్నిధి తెల్లటి మంచులాంటిది
నేనెందుకు కలవరపడాలి మండే వేడి వస్తువునైనా పట్టుకోడానికి?

## 月夜

今夜鄜州月
闺中只独看
遥怜小儿女
未解忆长安
香雾云鬟湿
清辉玉臂寒
何时倚虚幌
双照泪痕干

## Moonlit Night

The moon shines in Fuzhou tonight,
In her chamber, she watches alone.
I pity my distant boy and girl-
They don't know why she thinks of Chang'an.
Her cloud-like hair is sweet with mist,
Her jade arms cold in the clear moonlight.
When shall we lean in the empty window,
Together in brightness, and tears dried up?

## 6. వెన్నెల రాత్రి

ఫ్యుజో లో ఈ రాత్రి వెన్నెల ప్రకాశిస్తున్నది
గదిలో ఒంటరిగా కూర్చుని ఆమె గమనిస్తున్నది
దూరంగా ఉన్న యువతీయువకులంటే నాకు జాలి
వాళ్లకు తెలియదు ఆమె ఎందుకు ఆలోచిస్తున్నదో 'ఛాంగాన్' గురించి
మేఘాల్లాంటి ఆమె శిరోజాలు పొగమంచులా ఉన్నాయి చక్కగా
అందమైన వెన్నెలలో ఆమె పసుపుపచ్చ చేతులున్నాయి చల్లగా
ఖాళీ కిటికీ వద్ద మనం ఎప్పుడు వంగి నిలబడతాం,
ఆ వెన్నెలకాంతిలో ఇద్దరం, కన్నీళ్లు ఎండిపోతుండగా?

## 春望

国破山河在
城春草木深
感时花溅泪
恨别鸟惊心
烽火连三月
家书抵万金
白头搔更短
浑欲不胜簪

## Spring View

The country is broken, though hills and rivers remain,
In the city in spring, grass and trees are thick.
Moved by the moment, a flower's splashed with tears,
Mourning parting, a bird startles the heart.
The beacon fires have joined for three months now,
Family letters are worth ten thousand pieces.
I scratch my head, its white hairs growing thinner,
And barely able now to hold a hairpin.

## 7. వసంత దృశ్యం

దేశం ముక్కలైంది; కొండలు, నదులు అలానే ఉన్నాయి
వసంతకాలం, పట్టణంలో గడ్డి, చెట్లు దట్టమైనాయి
క్షణపు కదలికలో, ఒక పువ్వుపై కన్నీళ్లు కురిసాయి.
విరహపు వేదనతో ఓ పక్షి హృదయాన్ని కదిలించింది.
మూడు నెలలైంది ప్రమాదపు నెగళ్లు వెలిగి,
ఇంటినుంచి వచ్చే ఉత్తరాలు పదివేల నాణాలకన్నా విలువైనవి.
నేను తల గోక్కున్నాను, తెల్లటి వెంట్రుకలు మరింత సన్నమైనవి
అవిప్పుడు తలపై టోపీని నిలిపి ఉంచలేవు.

# c. క్వియాంగ్ (757)

羌村 (一)

峥嵘赤云西
日脚下平地
柴门鸟雀噪
归客千里至
妻孥怪我在
惊定还拭泪
世乱遭飘荡
生还偶然遂
邻人满墙头
感叹亦歔欷
夜阑更秉烛
相对如梦寐

**Qiang Village (1)**

Red clouds tower in the west,
The sun is sinking on the plain.
A sparrow chirps on the wicker gate,
I return from a thousand li away.
My wife and children are shocked to see me,
Then calm themselves and wipe their tears.
I floated through this disordered life,
By chance I have managed to return alive.
The neighbours all lean over the wall,
And they as well are sighing and sobbing.
Late at night we bring out candles,
And face each other as in a dream.

## 1. క్వియాంగ్ గ్రామం-1

పశ్చిమాన ఎర్రటి మబ్బులు
సూర్యుడు అస్తమిస్తున్నాడు మైదానంలో
ఓ పిచ్చుక కిచకిచలాడుతున్నది కంచె తలుపుపై
వెయ్యి మైళ్లదూరం నుంచి తిరిగి వచ్చాను నేను
భార్యాబిడ్డలు ఆశ్చర్యపోయారు నన్ను చూసి
కాస్త స్థిమితపడినాక కన్నీళ్లు తడుచుకున్నారు
పొంతనలేని జీవితంలో తేలుతున్నాను నేను.
మొత్తానికి సజీవంగా తిరిగివచ్చాను అదృష్టంకొద్దీ
పొరుగువాళ్లు గోడకు ఆనుకుని చూస్తున్నారు
వాళ్లూ నిట్టూర్పులు విడుస్తూ దుఃఖిస్తున్నారు.
రాత్రి మేం కొవ్వొత్తులు వెలిగించినాము
ఎదురెదురుగా కూర్చుని చూసుకున్నాం ఒకరినొకరిని కలలోలా!

羌村 (二)

晚岁迫偷生
还家少欢趣
娇儿不离膝
畏我复却去
忆昔好追凉
故绕池边树
萧萧北风劲
抚事煎百虑
赖知禾黍收
已觉糟床注
如今足斟酌
且用慰迟暮

## Qiang Village (2)

I'm late in years, and only marking time,
Returning home, I find but little joy.
My darling son now will not leave my knee,
He's scared that I will go away again.
I remember when we used to seek the coolth,
And wound between the trees beside the pool.
The soughing and sighing of the north wind's strong,
I'm thinking of a hundred different worries.
At least I know the millet harvest's good,
Already I hear the grain press trickle.
For now I have enough to pour and drink,
I use it to get comfort near the end.

## 2. క్వియాంగ్ గ్రామం-2

వయసు మీరింది, లెక్కబెడ్తున్నాను కాలాన్ని
ఇంటికి వచ్చాను, ఆనందంగా ఉన్నది.
నా ప్రియకుమారుడు నా మోకాలు వీడడం లేదు.
నేను మళ్లీ వెళ్లిపోతానన్న భయం అతడికి.
నాకు గుర్తుంది మేం కలిసి వెళ్లేవాళ్లం
చెరువు పక్కన చెట్లకింద చల్లగా సేదదీరేవాళ్లం
ఉత్తరపుగాలి బలంగా వీస్తున్నది శబ్దిస్తూ, నిట్టూరుస్తూ
నేనాలోచిస్తున్నాను వంద విభిన్న కష్టాల గురించి
నాకు తెలుసు ఈసారి చిరుధాన్యాలు బాగానే పండాయని
నాకు వినబడ్తున్నవి ధాన్యపు మర శబ్దాలు
ఇప్పుడు మాకు సరిపడా తిండీ, నీరూ ఉన్నాయి
చివరి వరకు సంతృప్తిగా బతకగలను నేను.

## 羌村 (三)

群鸡正乱叫
客至鸡斗争
驱鸡上树木
始闻叩柴荆
父老四五人
问我久远行
手中各有携
倾榼浊复清
苦辞酒味薄
黍地无人耕
兵革既未息
儿童尽东征
请为父老歌
艰难愧深情
歌罢仰天叹
四座泪纵横

## Qiang Village (3)

The flock of chickens starts to call wildly,
As guests arrive, the chickens begin to fight.
I drive the chickens up into the tree,
And now I hear the knock on the wicker gate.
Four or five elders from the village,
Ask how long and far I have been travelling.
Each of them brings something in his hands,
We pour the clear and thick wine in together.
They apologize because it tastes so thin,
There's no-one left to tend the millet fields.
Conscription still continues without end,
The children are campaigning in the east.
I ask if I can sing a song for the elders,
The times so hard, I'm ashamed by
these deep feelings.
I finish the song, look to heaven and sigh,
Everyone around is freely weeping

# 3. క్వియాంగ్ గ్రామం-3

కోళ్ల గుంపు ఆందోళనగా అరుస్తున్నవి
అతిథులు వచ్చేప్పటికి అవి పోట్లాడుకుంటున్నవి
నేను వాటిని తరిమేసాను చెట్టు వద్దకు
నాకు ఇప్పుడు వినబడింది తలుపు చప్పుడు
గ్రామ పెద్దలు నలుగురైదుగురున్నారక్కడ
వాళ్లడిగారు నన్ను ఎంతదూరం ప్రయాణించావని!
ప్రతి ఒక్కరూ ఏదో ఒక వస్తువు తెచ్చారు.
మేం కలిసి తాగినాము మధువు పాత్రలలో పోసుకుని
పలుచగా ఉన్నదని క్షమాపణలు చెప్పినారు వాళ్లు
పొలాల్ని కాపుకాసేవాళ్లెవరూ లేరట ఇప్పుడు
సైన్యంలో బలవంతంగా చేర్చుకోవడమింకా ఆగలేదు
పిల్లలు తూర్పువేపున శిబిరంలో ఉన్నారు
ఆ పెద్దల కోసం ఓ పాట పాడేందుకు అనుమతి తీసుకున్నాను
గడ్డుకాలం, ఈ భావనలంటే బాధ కలిగింది నాకు.
నేను పాట ముగించి, నింగివేపు చూసి, నిట్టూర్చాను.
చుట్టూ ఉన్న అందరూ వలవలా దుఃఖిస్తున్నారు.

# d. ఛాంగాన్ (757-758)

## 曲江二首 (一)

一片花飞减却春
风飘万点正愁人
且看欲尽花经眼
莫厌伤多酒入唇
江上小堂巢翡翠
花边高冢卧麒麟
细推物理须行乐
何用浮名绊此身

## Winding River (1)

Each piece of flying blossom leaves spring the less,
I grieve as myriad points float in the wind.
I watch the last ones move before my eyes,
And cannot have enough wine pass my lips.
Kingfishers nest by the little hall on the river,
Unicorns lie at the high tomb's enclosure.
Having studied the world, one must seek joy,
For what use is the trap of passing honor?

## 1. నది మలుపు-1

ఎగిరిపోయే ప్రతి పూలగుత్తి తగ్గిస్తుంది వసంతశోభను
అసంఖ్యాకంగా గాలిలో తేలుతున్న రేకలను చూసి దుఃఖిస్తాను.
ఆఖరువి నా కనులముందే అదృశ్యమయ్యాయి
నా పెదాల్ని దాటిపోను సరిపడా మధువు నా దగ్గర లేదు.
నది పక్కన ఆవరణలో పాలపిట్టల గూళ్లున్నాయి
పై సమాధి ప్రదేశంలో ఒంటికొమ్ము అశ్వాలు నిద్రిస్తున్నాయి
ప్రపంచాన్ని అర్థం చేసుకున్నవాళ్లు ఆనందాన్ని కోరుకోవాలి
గౌరవాన్ని పోగొట్టుకోవడం వలన ఏమిటి ప్రయోజనం?

## 曲江二首 (二)

朝回日日典春衣
每日江头尽醉归
酒债寻常行处有
人生七十古来稀
穿花蛱蝶深深见
点水蜻蜓款款飞
传语风光共流转
暂时相赏莫相违

## Winding River (2)

I come back from the court each day and pawn some spring clothing,
Every day I return to the river as drunk as I can be.
I have many debts for wine all over the place,
For men to live to seventy has always been unusual.
I see the butterflies go deeper and deeper between the flowers,
And dragonflies in leisured flight between drops of water.
As we're told, passing time is always on the move,
So little time to know each other: we should not be apart.

## 2. నది మలుపు-2

సభ నుంచి వచ్చి ప్రతిరోజూ వసంత దుస్తుల్ని తాకట్టుపెడతాను
పీకల్దాకా తాగి నది వద్దకు వెళ్తాను
మధువు కోసం అందరి దగ్గరా అప్పులు చేసాను
డెబ్భై ఏళ్లు బతకడమనేది అసాధారణమే కదా
నేను చూసాను తూనీగలు నింపాదిగా సాగడం
కాలం అలా గడచిపోతూనే ఉంటుంది, దాని మానాన అది.
ఒకరి గురించి ఒకరు తెలుసుకునే సమయం లేదు, మనం విడిపోవద్దు.

## 春宿左省

花隐掖垣暮
啾啾栖鸟过
星临万户动
月傍九霄多
不寝听金钥
因风想玉珂
明朝有封事
数问夜如何

## Spring Night in the Left Office

Flowers in shadow, palace wall at dusk,
Chirping birds are flying back to roost.
Stars move above the ten thousand doors;
The moon is big nearing the nine heavens.
Not sleeping, I hear a golden key;
In the wind, I think there are jade pendants.
Tomorrow morning, I have to present a memorial,
Again and again, I ask about the night.

## 3. వసంతరాత్రి

పూలున్నాయి నీడలో, రాజభవనపు గోడలు మసకచీకటిలో
పక్షులు కిచకిచలాడుతూ చేరుకుంటున్నాయి గూళ్లకు,
పదివేల ద్వారాలకు ఎగువన తారలు కదులుతున్నవి.
తొమ్మిది స్వర్గాలకు చేరువవుతూ చంద్రుడు పెద్దగా కానవస్తున్నాడు
నిద్ర పట్టడం లేదు, ఎక్కడో బంగరు తాళపుచెవి చప్పుడు
గాలిలో ఉన్నట్లున్నాయి పచ్చటి కడియాలు
రేపు ఉదయం నేను ఒక జ్ఞాపికను బహూకరించాలి
మరల మరల నేనడుగుతున్నాను వసంతరాత్రిని.

## e. హువాఝొ (758-759)

雨晴（一作秋霁）

天水秋云薄
从西万里风
今朝好晴景
久雨不妨农
塞柳行疏翠
山梨结小红
胡笳楼上发
一雁入高空

## Clearing Rain

The sky's water has fallen, and autumn clouds are thin,
The western wind has blown ten thousand li.
This morning's scene is good and fine,
Long rain has not harmed the land.
The row of willows begins to show green,
The pear tree on the hill has little red flowers.
A hujia pipe begins to play upstairs,

## 1. తగ్గుతున్న వాన

ఆకాశపు జలాలు పడినాయి, శరత్ మేఘాలు పలచబడినాయి
పడమటిగాలి పదివేల మైళ్ల వేగంతో వీస్తున్నది
ఉదయ దృశ్యం అందంగా, చక్కగా ఉన్నది
దీర్ఘ వర్షాలు నేలకు చెరపు చేయలేదు
విల్లో వృక్షాలిప్పుడిప్పుడే హరితాన్ని సంతరించుకుంటున్నాయి.
కొండమీది పియర్ వృక్షం చిన్ని ఎర్రపూలను పూస్తున్నది
హుజియా వేణువు పై అంతస్తులో పాటలు పాడుతున్నది.

石壕吏（陕县有石壕镇）

暮投石壕村
有吏夜捉人
老翁逾墙走
老妇出门看
吏呼一何怒
妇啼一何苦
听妇前致词
三男邺城戍
一男附书至
二男新战死
存者且偷生
死者长已矣
室中更无人
惟有乳下孙
有孙母未去
出入无完裙
老妪力虽衰
请从吏夜归
急应河阳役
犹得备晨炊
夜久语声绝
如闻泣幽咽
天明登前途
独与老翁别

## Official at Stone Moat Village

At dusk, I stopped to rest at Stone Moat village,
An officer came that night to capture men.
The old man escaped by climbing over the wall,
The old wife went to look outside the door.
How angrily the officer now shouted,
How bitterly the wife did weep out loud!
I heard the words the wife was sending forth:
"Three sons of mine were sent to defend Yecheng.
From one of my sons, a letter has arrived,
The other two have recently died in battle.
The one who survived has kept alive for now,
The dead ones though have met their final end.
Inside this house, there are no people left,
There's just a grandson suckling on the breast.
The grandson's mother also cannot go,
She goes about without a skirt intact.
Although I'm an old woman with failing strength,
I ask you to take me with you tonight.
If you should need workers at Heyang,
I can prepare the morning meal for you."
Her voice then died away into the night,
I seemed to hear her sob and whimper still.
At dawn, before I set upon the road,
It's only from the old man that I part.

# 2. రాతికందకం గ్రామం వద్ద అధికారి

చీకటి పడేవేళకు నేను రాతికందకం గ్రామంలో ఆగాలి
ఓ అధికారి వచ్చాడు ఆరాత్రి మనుషుల్ని పట్టుకునేందుకు,
వృద్ధుడొకడు గోడదూకి తప్పించుకున్నాడు
వృద్ధురాలు బయటకు వచ్చింది తలుపుతీసి.
అధికారి కోపంతో అరిచాడు
ఆ ముసలామె బాధతో ఏడ్చింది.
ఆమె మాటల్ని విన్నాను నేను.
–"నా ముగ్గురు కొడుకుల్ని పంపాను 'యెఛెంగ్' రక్షణకు
ఒక కొడుకు నుంచి ఉత్తరం వచ్చింది
మిగతా ఇద్దరూ యుద్ధంలో ఈమధ్యనే చనిపోయారని
అతడు బతికి ఉన్నాడు ప్రస్తుతానికి.
ఆ ఇద్దరూ అలా వెళ్లిపోయారు,
ఇప్పుడు ఈ ఇంట్లో మనుషులు లేరు
పాలు చీకుతున్న పసిపిల్లాడున్నాడు ఒకడు
ఆ పిల్లాడి తల్లి రాలేదు.
ఆమెకు సరైన దుస్తులు లేవు
నేను ముసలి దానిని, బలం లేదు, కాని
నన్ను తీసుకుపో ఈపూట
నీకు హెయాంగ్‌లో పనివాళ్లు లేకపోతే.
నీకు ఉదయభోజనం తయారు చేయగలను నేను"–
ఆమె గొంతు అలా రాత్రిలో కలిసిపోయింది
ఆమె దుఃఖం, నిట్టూర్పులు నాకు వినబడినాయి
ఉదయాననే నేను ఆ ఊరు విడిచి వెళ్లే సమయానికి
ఆ ఊళ్లో మిగిలిన వృద్ధుడి నుంచి వీడ్కోలు తీసుకున్నాను.

赠卫八处士

人生不相见
动如参与商
今夕复何夕
共此灯烛光
少壮能几时
鬓发各已苍
访旧半为鬼
惊呼热中肠
焉知二十载
重上君子堂
昔别君未婚
儿女忽成行
怡然敬父执
问我来何方
问答乃未已
驱儿罗酒浆
夜雨翦春韭
新炊间黄粱
主称会面难
一举累十觞
十觞亦不醉
感子故意长
明日隔山岳
世事两茫茫

## Written for Scholar Wei

We've lived our lives and have not seen each other,
We've been just like the stars of Shen and Shang.
Oh what an evening is this evening now,
Together in the light of this one lamp?
Young and vigorous for so short a time,
Already now we both have greying temples.
We ask of old friends, half of them now dead,
Your exclamation stirs up my own heart.
We did not know it would be twenty years,
Before we met again inside your hall.
When we parted then, you were unmarried,
Suddenly boys and girls come in a row.
Happy and content, they respect their father's friend,
Asking me from which direction I come.
And even before the question has been answered,
The boys and girls have gone to fetch the wine.
In the rainy night, they cut spring chives,
And mix the fresh cooked rice with golden millet.
My host says it's been hard for us to meet,
One draught's repeated, now becomes ten cups.
After ten cups, still I am not drunk,
It's your lasting friendship which is moving.
Tomorrow we'll be sundered by the hills,
Just two in a boundless world of human affairs.

## 3. ‘వెయి’ పండితుడి గురించి వ్రాసినది

మన బతుకులు మనం బతికాం, ఒకరినొకరు చూసుకోలేదు
షెన్, షాంగ్ తారల్లా మనం ప్రకాశించాం
ఎటువంటి సాయంకాలమీ దినం!
ఒకే దీపకాంతిలో మనమిద్దరం కలవడం.
శక్తివంతమైన యవ్వనమున్నది చాలా కొద్దికాలం.
అప్పుడే మన చెంపలు నెరుస్తున్నాయి
మన స్నేహితులు, దాదాపు సగంమంది కాలం చేసినారు.
నీ ఆశ్చర్యార్థకమైన భావన నా హృదయాన్ని తట్టిలేపింది
ఇరవై ఏళ్లు గడిచాయని మనకనిపించలేదు
నీ ఆవరణలో మరల కలిసామిప్పుడు
మనం విడిపోయేప్పుడు అవివాహితుడవు నీవు
చటుక్కున బాలబాలికలు వచ్చారు వరుసలో
తమ తండ్రి స్నేహితుడిని గౌరవంగా ఆదరించారు
ఎటునుంచి వచ్చావని నన్ను అడిగారు
సమాధానం చెప్పేలోపునే వాళ్లు
వెళ్లిపోయినారు నాకోసం మధువును తెచ్చేందుకు.
వర్షపురాత్రి వాళ్లు కింజల్కాలను కోసినారు
తాజా అన్నంలో బంగరు చిరుధాన్యాల్ని కలిపి వడ్డించినారు
మనం కలవడానికి చాలా కష్టమైందన్నాడు నా మిత్రుడు
ఒక పాత్ర తరువాత ఒకటి పది కప్పులు సేవించాము
పది కప్పుల తరువాత కూడ నాకు మత్తెక్కలేదు
మన స్నేహం నన్ను కదిలిస్తున్నది
రేపు మనల్ని విడదీస్తాయి కొండలు గుట్టలు
మరల అంతులేని ప్రాపంచిక విషయాల్లో మునిగిపోతాం.

别赞上人

百川日东流
客去亦不息
我生苦漂荡
何时有终极
赞公释门老
放逐来上国
还为世尘婴
颇带憔悴色
杨枝晨在手
豆子雨已熟
是身如浮云
安可限南北
异县逢旧友
初忻写胸臆
天长关塞寒
岁暮饥冻逼
野风吹征衣
欲别向曛黑
马嘶思故枥
归鸟尽敛翼
古来聚散地
宿昔长荆棘
相看俱衰年
出处各努力

## Parting from Abbot Zan

The hundred rivers flow east every day,
The traveler keeps on moving, without rest.
My life is one of bitterness and drift,
What time will they finally reach their end?
Abbot Zan, learned in Buddhist teaching,
Banished from the capital to here.
Still we're bothered by these earthly cares,
Reflected in our lean and haggard faces.
We stood one morning with willow twigs in hand;
The beans sprouted; then rain; then they ripened again.
The body floats along just like a cloud,
What limit can there be, to south or north?
I meet my old friend in a foreign region,
Newly happy, I write what's in my breast.
The sky is long, the fortified pass is cold,
At the year's end, hunger and chill pursue me.
The desert wind blows my travelling clothes,
I'm ready to leave and journey into the sunset.
The horse neighs, remembering its old stable,
Returning birds have all now folded their wings.
The places where we used to meet and part,
Thorns and brambles have quickly covered over.
We look at each other, both in years of decline;
Leaving or staying, we each must do our best.

## f. క్విన్ ఝూ (759)

## 1. జాన్ సాధువును వీడి వెళ్లడం

వంద నదులు ప్రవహిస్తాయి తూర్పువేపు ప్రతిరోజూ
విశ్రాంతి లేకుండా బాటసారులు పోతూనే ఉంటారు
నా జీవితం కష్టాల చేదుతో కదిలిపోతున్నది
ఎప్పుడు గమ్యాన్ని చేరుతామో తెలియకున్నది.
జాన్ సాధువు బౌద్ధమతావలంబీకుడు
నగరం నుంచి బహిష్కరింపబడగా ఇక్కడకు వచ్చినాడు
ఇంకా మేమీ ప్రాపంచిక విషయాలతో బాధపడుతున్నాము
అవన్నీ మా అలసిసొలసిన ముఖాల్లో కానవస్తున్నాయి
ఓరోజు ఉదయాన మేం విల్లో శాఖల్ని చేతిలో పట్టుకున్నాము
గింజలు మొలకెత్తినాయి, వర్షం పడింది, అవి ఏపుగా పెరిగాయి.
దేహం మేఘంలా గాలిలో తేలుతున్నది
దక్షిణమైనా, ఉత్తరమైనా నియమితి ఏమున్నది?
నేను నా స్నేహితుడిని పరాయిదేశంలో కలిసాను.
ఎంతో సంతోషంగా, నా మనసులోని మాట వ్రాస్తున్నాను.
నింగి దీర్ఘమైనది, కనుమదారి శీతలంగా దుర్భేధ్యమైనది
సంవత్సరాంతాన ఆకలి, చలి నన్ను వెంటాడుతున్నవి
ఎడారి గాలి నా ప్రయాణ దుస్తుల్ని రెపరెపలాడిస్తున్నది
సూర్యాస్తమయ ప్రయాణంలోకి నేను సిద్ధమైనాను
గుర్రం సకిలిస్తున్నది, తన పాత గుర్రాలశాలను తలచుకుని.
గూటికి చేరుతున్న పక్షులు తమ రెక్కలను ముడుస్తున్నవి
మేము కలిసి మాట్లాడుకుని, విడిపోయే ప్రదేశాలు
ముళ్లు, పొదల్తో కప్పబడి కాన వస్తున్నవి.
పతనమవుతున్న సంవత్సరాలలో మేం ఒకరినొకరు చూసుకున్నాం
ఉన్నా, వెళ్లినా, మేమిద్దరం మాకు సాధ్యమైనది చేయాలి.

宿赞公房
（京中大云寺主谪此安置）

杖锡何来此
秋风已飒然
雨荒深院菊
霜倒半池莲
放逐宁违性
虚空不离禅
相逢成夜宿
陇月向人圆

**Staying Overnight with Abbot Zan**
**(Abbot of Dayun Temple in the capital, exiled to this place)**

How did your tin-edged cane get here?
The autumn wind's already sighing.
The rain's laid waste the great court's chrysanthemums,
And frost has felled half the pond's lotuses.
Banished, you don't renounce your nature,
In limbo, you don't depart from Chan.
Now we've met, we can spend all night together,
The Gansu moon shines round upon us.

## 2. జాన్ సాధువుతో ఓ రాత్రి

**(దయున్ గుడి సాధువు నగరం నుంచి ఇక్కడకు బహిష్కరింపబడినాడు)**

ఇక్కడికెలా వచ్చింది నీ తగరపు అంచు బెత్తం?
శరత్కాలపు గాలి అప్పుడే నిట్టూరుస్తున్నది.
ఆవరణలోని చేమంతులు వానకు తడిసి పాడైనాయి.
సరస్సులోని సగం తామరపూలపై మంచు పేరుకున్నది
బహిష్కరింపబడినా నీ నైజాన్ని మార్చుకోలేదు నీవు
నిజానికి నీవు ఛాన్‌ను విడిచిరాలేదు మానసికంగా
ఇప్పుడు మనం కలిసాం, రాత్రంతా మాట్లాడుకోవచ్చు
గన్‌సు చంద్రుడు మనపై కురిపిస్తున్నాడు వెన్నెలను.

## 除架

束薪已零落
瓠叶转萧疏
幸结白花了
宁辞青蔓除
秋虫声不去
暮雀意何如
寒事今牢落
人生亦有初

## Taking Down a Trellis

The sticks I tied already wither and fall,
The pumpkin leaves are getting sparse and thin.
It's lucky that the white flowers fully grew,
You have to help the green vines fade away.
There's no end to the sound of insects in autumn,
Whatever's in the minds of the sparrows at dusk?
Now, the world is one of cold and waste;
Human life has its beginning too.

# 3. పందిరిని పీకివేయడం

నేను కట్టిన గుంజలు శిథిలమై పడిపోతున్నవి,
గుమ్మడి ఆకులు పలచగా తగ్గిపోయినవి.
అదృష్టం తెల్లపూలు విరివిగా విరిసాయి.
నీవు సాయం చేయాలి ఆకుపచ్చటి తీగలు మాయమయ్యేందుకు
శరత్కాలపు పురుగుల శబ్దాలకు అంతం లేదు
మసక చీకటి పడేప్పుడు పిచ్చుకల మనసుల్లో ఏముంటుంది?
ఇప్పుడు ప్రపంచం ఓ శీతల, చెత్త విషయం
మానవ జీవితానికి కూడా ఉన్నది ప్రారంభం.

## 天末怀李白

凉风起天末
君子意如何
鸿雁几时到
江湖秋水多
文章憎命达
魑魅喜人过
应共冤魂语
投诗赠汨罗

## Thinking of Li Bai at the End of the Sky

Cold wind rises at the end of the sky,
What thoughts occupy the gentleman's mind?
What time will the wild goose come?
The rivers and lakes are full of autumn's waters.
Literature and worldly success are opposed,
Demons exult in human failure.
Talk together with the hated poet,
Throw a poem into Miluo river.

## 4. ‘లి బయ్’ను ఆకాశపు అంచున చూడడం

శీతల గాలి వీస్తున్నది ఆకాశపు అంచు నుండి
ఆ పెద్దమనిషి మనసులో ఏమున్నదో?
ఎన్ని గంటలప్పుడు వస్తాయి అడవి బాతులు?
నదులు, చెరువుల నిండా రాలిపడిన ఆకులు.
సాహిత్యం, సంపాదనలు పరస్పర వ్యతిరేకం
మానవుడి అపజయంలో దయ్యాలు పేట్రేగుతాయి
ద్వేషించే కవితో మాట్లాడడం,
మిలుయొ నదిలో కవితను పారేయడం.

月夜忆舍弟

戍鼓断人行
边秋一雁声
露从今夜白
月是故乡明
有弟皆分散
无家问死生
寄书长不达
况乃未休兵

## Thinking of My Brothers on a Moonlit Night

The army drums cut off human travel,
A lone goose sounds on the borderland in autumn.
Tonight we start the season of White Dew,
The moon is just as bright as in my homeland.
My brothers are spread all throughout the land,
No home to ask if they are living or dead.
The letters we send always go astray,
And still the fighting does not cease.

## 5. వెన్నెలరాత్రి - సోదరుల గురించి ఆలోచన

మనుషుల ప్రయాణాన్ని సైనికుల డప్పులు ఆపివేసాయి
శరత్కాలంలో సరిహద్దు వద్ద ఓ ఒంటరి బాతు అరుస్తున్నది
ఈ రాత్రి మనం ప్రారంభిద్దాం తెల్లటి మంచు ఋతువును
మా ఇంటి వద్ద ఉన్నట్లే ఈరోజు చంద్రుడు ప్రకాశిస్తున్నాడు
నా సోదరులు దేశంలో దూరంగా వెదజల్లబడినారు
వాళ్లు బతికున్నారో లేదో ఎవరికీ తెలియదు.
మేం పంపే ఉత్తరాలు దారి తప్పిపోతాయి
ఇంకా యుద్ధం ఆగే సూచనలు లేవు.

# ౭. ఛెంగ్ దు (759-765)

## 客至（喜崔明府相过）

舍南舍北皆春水
但见群鸥日日来
花径不曾缘客扫
蓬门今始为君开
盘餐市远无兼味
樽酒家贫只旧醅
肯与邻翁相对饮
隔篱呼取尽馀杯

## A Guest Arrives

South of my hut, north of my hut, all is spring water,
A flock of gulls is all I see come each day.
The floral path has never been swept for a guest,
Today for the first time the rough gate opens for the gentleman.
Far from the market, my food has little taste,
My poor home can offer only stale and cloudy wine.
Consent to have a drink with my elderly neighbor,
At the fence I'll call him, then we'll finish it off.

## 1. అతిథి రాక

నా గుడిసెకు ఉత్తరాన, దక్షిణాన అంతా వసంతజలమే
ప్రతిరోజూ నేను చూసేది ఓ సముద్రపు పక్షుల గుంపును మాత్రమే
అతిథి వచ్చేందుకు వీలుగా పూలదారిని శుభ్రంగా ఊడ్వలేదు.
తొలిసారిగా అతడి కోసం తలుపు తెరవబడింది
సంత దూరంగా ఉన్నది, ఆహారం రుచిగా లేకున్నది
నా పేదగృహం పాత, మురిగిన మధువునే ఇవ్వగలదు
పొరుగు వృద్ధుడితో కలిసి తాగాలనుకున్నాను.
కంచె వద్దకు పోయి ఆహ్వానిస్తాను, కలిసి తాగుతాం మేమిద్దరం.

杂曲歌辞 入破第二

锦城丝管日纷纷
半入江风半入云
此曲只应天上去
人间能得几回闻

## For Hua Qing

In Jincheng, music of silk and flutes mixes together all day,
Half goes to the river breeze, half goes to the clouds.
Music such as this should only go to heaven above,
In this human world, how many times can it be heard?

# 2. హువ కింగ్ కోసం

జింఛెంగ్‌లో సిల్కు, వేణువుల సంగీతం రోజల్లా వినిపిస్తుంది
సగం నదిపై గాలుల్లోకి, సగం మబ్బుల్లోకి విస్తరిస్తుంది
ఇటువంటి సంగీతం దివ్యలోకంలోకి గదా వెళ్లాల్సింది?
ఈ మానవ ప్రపంచంలో ఎన్నిసార్లు ఇలా వినిపిస్తుంది?

(జింఛెంగ్ – జరీ పట్టణం – ఛెంగ్ దు)

## 奉济驿重送严公四韵

远送从此别
青山空复情
几时杯重把
昨夜月同行
列郡讴歌惜
三朝出入荣
江村独归处
寂寞养残生

## Four Rhymes to See Off Duke Yan Again at Fengji Station

After long escort, from now on we part,
Green mountains: in vain I repeat my emotion.
What day will we grasp the cup again?
Last night we travelled together under the moon.
In each region, you are eulogised and cherished,
In three reigns old and new you have been honoured.
I return alone to my riverside village,
To live the last of life in solitude.

## 3. ఫెంగ్జి స్టేషను వద్ద

దీర్ఘ రక్షణ తరువాత మనం విడిపోతున్నాము
ఆకుపచ్చని కొండల్లో నా భావాల్ని తెలుపుతున్నాను
మరల ఎప్పుడు మనం మధుపాత్రల్ని పట్టుకుంటామో?
గతరాత్రి మనం వెన్నెలలో నడిచాము
ప్రతి దేశంలో నీవు గౌరవింపబడినావు,
మూడు దేశాల్లో నీవు ఘనంగా కీర్తింపబడినావు
నేను ఒంటరిగా నా నది పక్కన గ్రామానికి వెళ్తాను
నా శేషజీవితాన్ని ఒంటరిగా గడిపేందుకు.

## 江畔独步寻花

黄师塔前江水东
春光懒困倚微风
桃花一簇开无主
可爱深红爱浅红

**Jueju (Enjoying Flowers Walking Alone on a Riverbank, No. 5 of 7)**

Before Abbot Huang's pagoda, east of the river water,
Spring is bright and delicate in the gentle breeze.
One clump of peach blossom's opened, no-one to own it,
Is dark or light red more to be loved?

## 4. జుయెజు-1

**(నది ఒడ్డున నడుస్తూ విరిసిన పూలను చూసినప్పుడు)**

హువాంగ్ పగోడాకు ఎదురుగా, నదికి తూర్పుగా
చల్లని గాలిలో వసంతం ఉన్నది కాంతివంతంగా, కోమలంగా
పీచ్ పూలగుత్తి ఒకటి వికసించినది, ఎవరూ స్వంతం చేసుకోలేరు.
అందరికీ లేత లేదా ముదురు ఎరుపు కావాలేమో!

江畔独步寻花

黄四娘家花满蹊
千朵万朵压枝低
留连戏蝶时时舞
自在娇莺恰恰啼

## Jueju (Enjoying Flowers Walking Alone on a Riverbank, No. 6 of 7)

At Huang Si's house, flowers fill the path,
Myriad blossoms press the branches low.
Constantly dancing butterflies stay to play,
Unrestrained, the lovely orioles cry.

## 5. జుయెజు-2

హువాంగ్ సి ఇంటిదగ్గర దారినిండా పూలే
అసంఖ్యాక పూలగుత్తుల భారానికి కొమ్మలు వంగిపోయినాయి.
సీతాకోక చిలుకలు నృత్యం చేస్తూ ఆడుకుంటున్నాయి
అందమైన గిజిగాళ్లు నిర్విఘ్నంగా అరుస్తున్నాయి.

漫兴

熟知茅斋绝低小
江上燕子故来频
衔泥点污琴书内
更接飞虫打著人

## Jueju Free Mood, No. 3 of 9 (I Know Well That My Thatched Hut)

I know well that my thatched hut is very low and small,
Because of that, the swallows on the river often come.
The bits of mud they bring in their mouths get into my zither and books,
And trying to catch the flying insects, they drive them into me.

## 6. జుయెజు-3

నాకు తెలుసు నా పూరిగుడిసె దిగువ పల్లంలో ఉన్నదని,
అందుకేనేమో తరచుగా స్వాలోపక్షులు వస్తాయి నా ఇంటిలోకి
ముక్కులతో ఇంత మట్టి తెచ్చి పుస్తకాలపై, వీణపై పడవేస్తాయి
కీటకాలను వేటాడుతూ వాటిని నాపైకి తోలతాయి.

漫兴

糁径杨花铺白毡
点溪荷叶叠青钱
笋根稚子无人见
沙上凫雏傍母眠

## Jueju Free Mood, No. 7 of 9 (The Path is Paved With Poplar Catkins)

The path is paved with poplar catkins, a carpet of white grain,
Lotus leaves on the little stream are piled like green coins.
Among the roots of new bamboo, sprouts that no man has seen,
On the sand nearby, a duckling sleeps beside its mother.

## 7. జుయెజు-4

దారినిండా బూరుగు దూది దారాలు, తెల్లటి తివాచీలా
ప్రవాహాల్లో తామరాకులున్నాయి ఆకుపచ్చని నాణాల్లా
వెదురు పొదల్లో కొత్త శాఖలు ఏ మనిషీ చూడనివి.
దగ్గరే ఉన్న ఇసుక తిన్నెపై బాతుపిల్ల నిద్రిస్తున్నది తన తల్లి పక్కనే.

迟日江山丽
春风花草香
泥融飞燕子
沙暖睡鸳鸯

## Jueju, No. 1 of 2 (In Late Sun, the River and Hills are Beautiful)

In late sun, the river and hills are beautiful,
The spring breeze bears the fragrance of flowers and grass.
The mud has thawed, and swallows fly around,
On the warm sand, mandarin ducks are sleeping.

## 8. జుయెజు-5

అస్తమయ సూర్యుడిలో అందంగా కనిపిస్తున్నాయి నది, కొండలు
వసంత సమీరం నిండా పూల, పచ్చికల పరిమళాలు
బురద కరిగింది, స్వాలో పక్షులెగుర్తున్నాయి.
వెచ్చటి ఇసుకపై మందారిన్ బాతులు నిద్రిస్తున్నాయి.

江碧鸟逾白
山青花欲燃
今春看又过
何日是归年

## Jueju, No. 2 of 2 (The River's Blue, The Bird a Perfect White)

The river's blue, the bird a perfect white,
The mountain green with flowers about to blaze.
I've watched the spring pass away again,
When will I be able to return?

## 9. జుయెజు-6

నది నీలం, పక్షి తెల్లని తెలుపు వర్ణం
ఆకుపచ్చని పర్వతం, విస్ఫోటించబోతున్న వికాసం
నేను చూసాను వసంతం మరల వచ్చిపోవడం,
మరి నేనెప్పుడు తిరిగి రావడం?

两个黄鹂鸣翠柳
一行白鹭上青天
窗含西岭千秋雪
门泊东吴万里船

## Jueju, No. 3 of 4 (Two Golden Orioles Sing in the Green Willows)

Two golden orioles sing in the green willows,
A row of white egrets against the blue sky.
The window frames the western hills' snow of a thousand autumns,
At the door is moored, from eastern Wu, a boat of ten thousand *li*.

## 10. జుయెజు-7

రెండు బంగరు పిచ్చుకలు పాడుతున్నాయి హరిత విల్లోలపై
తెల్లకొంగలు ఒక వరుసగా పోతున్నాయి నీలి నింగిపై
వేయి శరత్తుల పడమటి కొండల మంచు కిటికీ ఫ్రేము నుంచి
పదివేల మైళ్ల దూరపు తూర్పు 'వ్యు' నుంచి వచ్చిన పడవ ఆగింది, తలుపు దగ్గర

茅屋为秋风所破歌

八月秋高风怒号
卷我屋上三重茅
茅飞度江洒江郊
高者挂罥长林梢
下者飘转沉塘坳
南村群童欺我老无力
忍能对面为盗贼
公然抱茅入竹去
唇焦口燥呼不得
归来倚杖自叹息
俄顷风定云墨色
秋天漠漠向昏黑
布衾多年冷似铁
骄儿恶卧踏里裂
床床屋漏无干处
雨脚如麻未断绝
自经丧乱少睡眠
长夜沾湿何由彻
安得广厦千万间
大庇天下寒士俱欢颜
风雨不动安如山
呜呼何时眼前突兀见此屋
吾庐独破受冻死亦足

## Song of My Cottage Unroofed By Autumn Gales

In the eighth month autumn's high winds
angrily howl,
And sweep three layers of thatch
from off my house.
The straw flies over the river, where it scatters,
Some is caught and hangs high up in the treetops,
Some floats down and sinks into the ditch.
The urchins from the southern village bully me,
weak as I am;
They're cruel enough to rob me to my face,
Openly, they carry the straw into the bamboo.
My mouth and lips are dry from pointless calling,
I lean again on my cane and heave a sigh.
The wind soon calms, and the clouds
turn the color of ink;
The autumn sky has turned completely black.
My ancient cotton quilt is cold as iron,
My darling children sleep badly, and kick it apart.
The roof leaks over the bed- there's nowhere dry,
The rain falls thick as hemp, and without end.
Lost amid disorder, I hardly sleep,
Wet through, how can I last the long nights!
If I could get a mansion with a thousand,
ten thousand rooms,
A great shelter for all the world's scholars, to-
gether in joy,
Solid as a mountain, the elements could
not move it.
Oh! If I could see this house before me,
I'd happily freeze to death in my broken hut!

# 11. శరత్కాలపు గాలికి కొట్టుకుపోయింది గుడిసె పైకప్పు

ఎనిమిదవ నెలలో శరత్కాలపు గాలి ఉగ్రంగా వీచింది.
నా ఇంటి పైకప్పు పైనున్న మూడు వరుసల్ని విసిరికొట్టింది.
గడ్డి ఎగిరిపోయి నదిపైన కమ్ముకున్నది
కొంత చెట్టు కొమ్మల్లో ఇరుక్కుని వేలాడుతున్నది.
దక్షిణ గ్రామపు ఆకతాయి పిల్లలు నను గేలిచేస్తున్నారు
నా ముఖం ఎదుటగానే నన్ను హేళన చేస్తున్నారు
గడ్డి ఎత్తుకుని వెదురు బొంగులపై మోసుకుపోతున్నారు
నా గొంతు, పెదాలు ఎండిపోయాయి అరిచీ, అరిచీ
నా చేతికర్రకు ఆనుకుని నిట్టూర్చాను దీర్ఘంగా
గాలి తగ్గింది, మబ్బులు నల్లసిరా రంగులో ఉన్నాయి
శరత్కాలపు ఆకాశం పూర్తిగా నల్లగా మారింది.
నా పాతకాలపు బొంత ఇనుములా వేడిగా ఉన్నది
నా పిల్లలు దానిని కాళ్లతో తన్నివేస్తున్నారు.
మంచం మీద నీళ్లు పడుతున్నాయి, పొడి నేల లేదు.
వర్షం జనుములా దట్టంగా పడుతున్నది, విరామం లేకుండా.
ఆ హడావుడిలో నాకు నిద్ర పట్టడం లేదు
తడిచి, ఎన్ని రాత్రుళ్లు ఇలా గడపగలను?
నాకే గనక వేయి, పదివేల గదులున్న రాజభవనం ఉండి ఉంటే
ప్రపంచంలోని పండితులు అందరు అక్కడ ఆశ్రయం పొందితే
పర్వతంలా అది ఉండి, మూలకాలకు అది లొంగకుంటే
ఓహ్! ఆ భవనం ఇప్పుడు నా కళ్లముందు సాక్షాత్కరిస్తే
నా ఈ విరిగిన గుడిసెలో హాయిగా గడ్డకట్టి మరణించనా!

## 后游

寺忆曾游处
桥怜再渡时
江山如有待
花柳更无私
野润烟光薄
沙暄日色迟
客愁全为减
舍此复何之

## Travelling Again

I remember the temple, this route I've travelled before,
I recall the bridge as I cross it again.
It seems the hills and rivers have been waiting,
The flowers and willows all are selfless now.
The field is sleek and vivid, thin mist shines,
On soft sand, the sunlight's color shows it's late.
All the traveler's sorrow fades away,
What better place to rest than this?

## 12. మరల ప్రయాణం

నాకు గుడి గుర్తున్నది, నేను ప్రయాణం చేసిన దారీ,
ఇదుగో నేను నడిచే వంతెనా నాకు గుర్తే!
కొండలూ, నదులూ ఎదురు చూస్తున్నట్లున్నాయి
పూలు, విల్లోచెట్లు స్వార్థరహితంగా కనిపిస్తున్నాయి
మైదానం వివిధ వర్ణభరితమైనది, పొగమంచు ప్రకాశిస్తున్నది
మెత్తటి ఇసుకపై ఎండ ఆలస్యంగా వచ్చి పాలిపోయినది
బాటసారి దుఃఖమంతా ఆవిరైనది
ఇంతకంటే విశ్రాంతికి అనువైన చోటు ఎక్కడున్నది?

黄河二首

黄河北岸海西军
椎鼓鸣钟天下闻
铁马长鸣不知数
胡人高鼻动成群
黄河西岸是吾蜀
欲须供给家无粟
愿驱众庶戴君王
混一车书弃金欲

**Two Verses on the Yellow River**

On the north bank of the Yellow River, west of the sea, is an army,
Hammered drums and sounded bells are heard beneath the sky.
The armored horses cry out loud, I cannot tell their number,
The high-nosed tribe of Hu are moving in great numbers.

On the western bank of the Yellow River lies my own Sichuan,
I yearn to do my duty and provide for my home, without millet.
I wish I could expel the horde in honor of my king,
And for one book or chariot I'd abandon gold and jade.

# 13. పసుపు నదిపై రెండు కవితలు

పసుపునది ఉత్తరపు ఒడ్డున, సముద్రానికి పడమట, ఒక సైన్యం
ఆకాశానికి దిగువన డప్పులు, గంటల కోలాహలం
యుద్ధాశ్వాల సకిలింపులు, వాటి సంఖ్య నేను చెప్పలేను
పెద్ద ముక్కున్న 'హ్యు' తెగ వాళ్లు పెద్ద ఎత్తున కదుల్తున్నారు.

పసుపునది పశ్చిమ దిక్కున మేం సిచుయాన్ వాళ్లమున్నాం
నా విధి నేను నిర్వర్తించి నా ఇంటిని కాపాడుకోవాలి
వాళ్లను పారద్రోలి నా రాజు గౌరవాన్ని నిలబెట్టాలనుంది నాకు
ఒక పుస్తకం, రథం కోసం నేను వదిలేస్తాను పచ్చలు, స్వర్ణాన్ని.

野望

西山白雪三城戍
南浦清江万里桥
海内风尘诸弟隔
天涯涕泪一身遥
惟将迟暮供多病
未有涓埃答圣朝
跨马出郊时极目
不堪人事日萧条

## Viewing the Plain

White snow lies on the western hills by the three walled cities,
To the south, from the clear river's bank, stretches the thousand li bridge.
In this world of war and confusion, I'm cut off from my brothers,
Standing alone at the end of the sky, I weep for distant places.
Past my prime, all I have to offer is this sick body,
I have no trickle or mote of strength with which to repay the emperor.
On my horse, out with the city, at times I gaze afar,
I cannot bear our condition, which daily grows more desolate.

## 14. మైదానపు దృశ్యం

మూడు గోడలున్న పట్టణాలకు పశ్చిమాన కొండలపై తెల్లని మంచు
దక్షిణాన నది ఒడ్డున విశాలమైన వేయి మైళ్ల వంతెన
ఈ యుద్ధపు గందరగోళంలో నేను నా సోదరుల నుంచి వేరుచేయబడినాను
ఒంటరిగా నిలబడి, నింగివేపు చూస్తూ, సుదూర దేశాలవేపు దుఃఖిస్తాను.
వయసు ముదిరింది, నేనివ్వగలిగిందల్లా ఈ నీరసించిన దేహాన్నే
చక్రవర్తికి చెల్లించేందుకు ఇంకా నాదగ్గరేమీ లేదు
గుర్రం మీద పట్టణం బయటకు వెళ్లి దూరతీరాలవేపు చూస్తాను
ఈ స్థితిని భరించలేకున్నాను, రోజురోజుకూ పెరుగుతున్న ఒంటరితనాన్ని.

春夜喜雨

好雨知时节
当春乃发生
随风潜入夜
润物细无声
野径云俱黑
江船火独明
晓看红湿处
花重锦官城

**Welcome Rain on a Spring Night**

The good rain knows its season,
When spring arrives, it brings life.
It follows the wind secretly into the night,
And moistens all things softly, without sound.
On the country road, the clouds are all black,
On a riverboat, a single fire bright.
At dawn one sees this place now red and wet,
The flowers are heavy in the brocade city.

## 15. వసంతకాలపు రాత్రిలో వర్షం

మంచి వర్షానికి తెలుసు దాని ఋతువు, తరుణం.
వసంతం వచ్చేప్పుడు తెస్తుంది జీవం
రహస్యంగా గాలితో కలిసి రాత్రిలో ప్రవేశిస్తుంది.
నిశ్శబ్దంగా అన్నిటిని మృదువుగా తడుపుతుంది.
పల్లెటూరి దారిలో నల్లగా ఉన్నాయి మబ్బులు
నదిపైన పడవలో, ఒంటరి వెలుగు ప్రకాశవంతంగా
సాయంసంధ్యలో ఈ చోటు కనిపిస్తుంది ఎర్రగా, తడిగా
పూలు బరువెక్కి ఉన్నాయి ఈ జరీ పట్టణంలో.

# h. ఛెంగ్ దు నుంచి క్యుయి ఝౌకు
# (765-766)

漫成

江月去人只数尺
风灯照夜欲三更
沙头宿鹭联拳静
船尾跳鱼拨剌鸣

**Overflowing**

The moon's reflected on the river a few feet away,
A lantern shines in the night near the third watch.
On the sand, egrets sleep, peacefully curled together,
Behind the boat I hear the splash of jumping fish.

## 1. పొంగి పొర్లడం

నదిలో చంద్రుడి ప్రతిబింబం కొద్ది అడుగుల దూరంలో
మూడవ వేకువ దగ్గర లాంతరు వెలుగుతున్నది రాత్రిపూట
ఇసుకలో నిద్రిస్తున్నవి కొంగలు ప్రశాంతంగా ముడుచుకుని
పడవకు అవతల చేపలు దుముకుతున్న శబ్దం వినిపిస్తున్నది నాకు

# i. క్యుయి ఝో (766-768)

秋兴八首 (一)

玉露凋伤枫树林
巫山巫峡气萧森
江间波浪兼天涌
塞上风云接地阴
丛菊两开他日泪
孤舟一系故园心
寒衣处处催刀尺
白帝城高急暮砧

**Autumn Meditations (1)**

Jade dew withers and wounds the groves of maple trees,
On Wu mountain, in Wu gorge, the air is dull and drear.
On the river surging waves rise to meet the sky,
Above the pass wind and cloud join the earth with darkness.
Chrysanthemum bushes open twice, weeping for their days,
A lonely boat, a single line, my heart is full of home.
Winter clothes everywhere are urgently cut and measured,
Baidicheng above, the evening's driven by beating on stones.

# 1. శరత్కాలపు ధ్యానం-1

పసుపు పొగమంచు మేపుల్ చెట్ల తొర్రలను మాడ్చి గాయపరుస్తున్నది
వ్యు పర్వతంపై, వ్యు లోయలో గాలి వేడిగా, ఉక్కగా ఉన్నది
నదిలో అలలు పైకెగిసి నింగిని తాకుతున్నవి
కనుమ దారివద్ద గాలి, మబ్బులు కలిసి నేలను చీకటితో కలుపుతున్నవి
చేమంతి పొదలు విరిసినాయి రెండుసార్లు, దుఃఖిస్తున్నాయి మంచిరోజుల కోసం
ఒంటరి పడవ, ఒకటే గాలం, నా గుండెనిండా ఇల్లు,
శీతాకాలం వస్త్రంలా అన్నిచోట్లా కత్తిరించి కుట్టినట్లు.
బైదిఛెంగ్ పైన, సాయంకాలం వస్తున్నది రాళ్లను మోదుతూ

# 秋兴八首 (二)

夔府孤城落日斜
每依南斗望京华
听猿实下三声泪
奉使虚随八月查
画省香炉违伏枕
山楼粉堞隐悲笳
请看石上藤萝月
已映洲前芦荻花

## Autumn Meditations (2)

Over Kuizhou's lonely wall, the setting sun slants,
Every day I follow the Plough to look to the capital city.
I hear an ape; the third call really makes tears fall,
Undertaking a mission, in vain I follow the eighth month raft.
The muralled ministry's incense stove is far from my hidden pillow,
The mountain tower's white battlements hide the sad reed flutes.
Just look at the moonlight on the creepers that cover the stones,
Already in front of the islet, the rushes and reed flowers shine!

## 2. శరత్కాలపు ధ్యానం-2

క్యుయిఝౌ ఒంటరిగోడ మీద ఏటవాలుగా అస్తమయ సూర్యకాంతి
ప్రతిరోజూ నేను నాగేటి చాలును అనుసరిస్తాను నగరం వేపు చూసేందుకు
ఎక్కడో కోతి అరుపు, మూడో కేక నాకు కన్నీళ్లను తెప్పించింది
ఓ కార్యక్రమాన్ని చేబట్టి, నేను ఎనిమిదవ నెలను అనుసరించాను వృథాగా
నా తలగడకు దూరంగా ఉన్నది రంగుల చిత్రాలున్న సుగంధపు పొయ్యి.
కొండ శిఖరంపైని తెల్లని సైనిక పటాలాలు దాచిపెడ్తున్నాయి విషాద వేణుగానాల్ని
రాళ్లను కప్పుతున్న తీగ మొక్కల్ని చూడు ఈ వెన్నెలలో
ఇప్పటికే ద్వీపం ముందు పిట్టలు, రెల్లుపూలు ప్రకాశిస్తున్నాయి.

## 秋兴八首 (三)

千家山郭静朝晖
一日江楼坐翠微
信宿渔人还泛泛
清秋燕子故飞飞
匡衡抗疏功名薄
刘向传经心事违
同学少年多不贱
五陵衣马自轻肥

## Autumn Meditations (3)

A mountain suburb of a thousand homes in the quiet morning light,
All day I sit by the river in my tower on the green hill.
For two nights the fishermen have stayed there floating, floating,
In the clear autumn still the swallows fly and fly.
Kuang Heng submitted memorials; I've won little praise,
Liu Xiang passed on the classics; my wishes are not realized.
The schoolmates of my early years mostly are not poor,
In the five tomb towns their furs and horses light and fat.

## 3. శరత్కాలపు ధ్యానం-3

తొలి వేకువ వెలుగులో వేయి ఇళ్లున్న పర్వత ప్రాంతం అది
నది పక్కన ఆకుపచ్చ కొండపైనున్న బురుజులో రోజంతా కూర్చుంటాను
రెండు రాత్రుళ్లు జాలరులు అక్కడే తిష్ఠ వేసారు నదిపై తేలుతూ
చక్కని శరత్కాలంలో స్వాలో పక్షులు ఎగుర్తుండగా
కువాంగ్ హెంగ్ జ్ఞాపికలనందజేసాడు; నాకు ప్రశంస లభించలేదు
లియు క్జియాంగ్ ఉత్తీర్ణుడైనాడు ఉత్తమ గ్రంథాలలో; నా ఆశలు నెరవేరలేదు
నా చిన్నప్పటి పాఠశాల మిత్రులు పేదవాళ్లు కాదు
ఐదు సమాధుల పట్టణాలలో వాళ్ల ఫర్ కోట్లు, గుర్రాలు ప్రశస్తమైనవి

## 秋兴八首 (四)

闻道长安似弈棋
百年世事不胜悲
王侯第宅皆新主
文武衣冠异昔时
直北关山金鼓振
征西车马羽书迟
鱼龙寂寞秋江冷
故国平居有所思

## Autumn Meditations (4)

I've heard them say that Chang'an seems like in a game of chess,
A hundred years of world events have caused unbearable pain.
The palaces of the noblemen all have their new masters,
Civil and military dress and caps are not like those before.
Straight north over mountain passes, gongs and drums ring out,
Conquering the west, carts and horses, feather-hurried dispatches.
The fish and dragons are still and silent, the autumn river cold,
A peaceful life in my homeland always in my thoughts.

## 4. శరత్కాలపు ధ్యానం-4

వాళ్లనుకుంటున్నారు ఇప్పుడు ఛాంగాన్ పరిస్థితి చదరంగంలా ఉందని
ఒక శతాబ్దపు సంఘటనలు కలుగుచేసాయి భరించలేని బాధను
ఉన్నత కుటుంబాల భవనాలలో కొత్త యజమానులు వచ్చారు
సాధారణ ప్రజలు, సైనికుల దుస్తులు, టోపీలలో వచ్చింది మార్పు
ఉత్తరపు కనుమ దారుల వద్ద యుద్ధభేరీలు మోగుతున్నాయి
పశ్చిమాన్ని ఆక్రమించుకుని గుర్రాలు, బళ్లు, వేగంగా పోతున్నాయి
చేపలు, డ్రాగన్లు మౌనంగా ఉన్నాయింకా, శీతలమైె శరత్కాలపు నది
ప్రశాంతమైన జీవితం నా మాతృభూమిలో అన్నది నా ఆలోచనలలోనే!

## 秋兴八首 (五)

蓬莱宫阙对南山
承露金茎霄汉间
西望瑶池降王母
东来紫气满函关
云移雉尾开宫扇
日绕龙鳞识圣颜
一卧沧江惊岁晚
几回青琐照朝班

### Autumn Meditations (5)

Penglai imperial palace faces the southern hill,
A golden stem to catch the dew is high up in the sky.
Gazing west, the Queen Mother descends at the Jade Lake,
From the east, Han pass is filled with purple vapor.
Like shifting cloud, the pheasant tail screens of the palace open,
Bathed in sun of dragon scales, I know the holy face.
Now I lie by this cold river, amazed the year's so late,
How many times by the blue chains was I there in the morning court?

## 5. శరత్కాలపు ధ్యానం-5

పెంగ్లాయి రాజభవనం దక్షిణకొండకు ఎదురుగా ఉన్నది
పొగమంచును పట్టుకునేందుకు ఓ స్వర్ణశాఖ నింగికెగిసినది.
పడమటి వేపు చూస్తూ రాజమాత పచ్చల సరస్సులోకి అడుగిడినది
తూర్పున హాన్ కనుమ వద్ద ఊదా ఆవిరి నిండి ఉన్నది.
కదుల్తున్న మేఘంలా ఫీజంట్ పక్షి తోక రాచభవనాన్ని చూపిస్తున్నది.
డ్రాగన్ పొలుసుల ఎండలో స్నానం చేసిన నాకు ఆ పవిత్ర దినం పరిచితమే.
ఈ శీతల నది వద్ద పరుండి, ఆలస్యంగా వచ్చిన ఏడాదిని చూసి ఆశ్చర్యపోయాను
ఎన్నిసార్లు నీలిసంకెళ్లలో నేను ఉదయపు సభకు వెళ్లి ఉంటాను?

## 秋兴八首 (六)

瞿唐峡口曲江头
万里风烟接素秋
花萼夹城通御气
芙蓉小苑入边愁
朱帘绣柱围黄鹤
锦缆牙樯起白鸥
回首可怜歌舞地
秦中自古帝王州

## Autumn Meditations (6)

The mouth of the Qutang Gorge, the bank of the Bending River,
Ten thousand miles of wind and mist join them in pale autumn.
Through Calyx Hall's hidden passage the imperial aura passed,
Now the little Lotus Park is filled with border sorrows.
Pearls on curtains, embroidery on pillars, around the yellow cranes,
From brocade hawsers and ivory masts rise the white gulls.
I turn my head, sad now for the place of song and dance,
Qin has been since olden days the land of emperors.

## 6. శరత్కాలపు ధ్యానం-6

కుటాంగ్ లోయ ముఖద్వారం, వంగిన నది ఒడ్డు,
పదివేల మైళ్ల గాలి–మంచు, శరత్తులో కలిసాయి
కాలిక్స్ రహస్య మార్గంలో రాచరికపు శోభ వెళ్తున్నది.
ఇప్పుడు పద్మాల ఉద్యానవనంలో సరిహద్దు దుఃఖాలు
తెరలకు ముత్యాలు, స్తంభాలకు అలంకారాలు, పసుపు కొంగల చుట్టూ
రంగుల తాళ్లు, దంతపు స్తంభాలు తెల్లటి పక్షుల పైన
నేను తలతిప్పి చూసాను, అక్కడి నృత్యగానాల ప్రదేశాన్ని
క్విన్ దేశం అనాదిగా చక్రవర్తుల దేశం.

## 秋兴八首 (七)

昆明池水汉时功
武帝旌旗在眼中
织女机丝虚月夜
石鲸鳞甲动秋风
波漂菰米沈云黑
露冷莲房坠粉红
关塞极天唯鸟道
江湖满地一渔翁

## Autumn Meditations (7)

The waters of the Kunming Lake were made in the time of Han,
Banners and flags of the martial emperor are still in my mind's eye.
The weaver girl's loom and thread are idle beneath the night's moon,
The stone whale's scales and armor move in the autumn wind.
Waves toss the wild rice seeds, black clouds sink,
Dew chills the lotus pod, red powder falls.
Between the passes at the end of the sky only birds can travel,
Rivers and lakes fill this land; there's one old fisherman.

## 7. శరత్కాలపు ధ్యానం-7

హాన్ పరిపాలనా కాలంలో కున్మింగ్ సరస్సులోకి నీరు వచ్చింది
నా మనోనేత్రంలో ఆ ప్రభువు పతాకలు, చిహ్నాలింకా కదలాడుతున్నాయి
రాత్రి వెన్నెలలో సాలెపడుచు మగ్గము, దారం బద్ధకంగా పడి ఉన్నాయి
శరత్కాలపు గాలికి రాతి తిమింగలపు పొలుసులు కవచం ఊగుతున్నాయి
అలలు ఊపుతున్నాయి అడవి ధాన్యాన్ని; నల్లమబ్బులు దిగుతున్నాయి.
పొగమంచు తామరకాయలను వణికిస్తుంటే, ఎర్రటి పొడి రాలుతున్నది
ఆకాశపు చివరనున్న కనుమదారుల్లో పక్షులు మాత్రమే పోగలవు
నదులు, సరస్సులు ఈ దేశమంతటా, కాని, ఒక్కడే జాలరి; వృద్ధుడు.

## 秋兴八首 (八)

昆吾御宿自逶迤
紫阁峰阴入渼陂
香稻啄余鹦鹉粒
碧梧栖老凤凰枝
佳人拾翠春相问
仙侣同舟晚更移
彩笔昔游干气象
白头吟望苦低垂

## Autumn Meditations (8)

From Kunwu, Yusu river winds round and round,
Purple Tower mountain's shadow enters Meipi lake.
Fragrant rice; pecking; leaving surplus; parrots; grains;
Emerald wutong; perching; growing old; phoenixes; branches.
Beautiful women gather green feathers, talk to each other in spring,
Immortal companions share a boat, move on in the evening.
My colored brush in olden days captured the image of life,
My white head drones and gazes, bitterly hanging low.

## 8. శరత్కాలపు ధ్యానం-8

కున్వు దగ్గర నుంచి 'యుసు' నది వంపులు తిరుగుతుంది
ఊదా శిఖరపు పర్వతపు నీడ 'మీపి' సరస్సులో పడుతుంది
సువాసన బియ్యం, చిలుకలు తినగా సరిపడినంత ధాన్యాలు;
ఆకుపచ్చ 'వుటాంగ్', గూళ్లు, వృద్ధాప్యం, ఫీనిక్స్, కొమ్మలు
అందమైన యువతులు పోగుచేస్తున్నారు ఆకుపచ్చ ఈకలు, ముచ్చటిస్తూ
శాశ్వత సహచరులు పడవలో, సాయంకాలం షికారు చేస్తున్నారు
నా రంగుల కుంచె పాతరోజుల్లో సజీవ దృశ్యాలను చిత్రీకరించేది
నా తెల్లని తల ఇప్పుడు తలవాల్చి దిక్కులు చూస్తున్నది

# 古柏行

孔明庙前有老柏
柯如青铜根如石
霜皮溜雨四十围
黛色参天二千尺
君臣已与时际会
树木犹为人爱惜
云来气接巫峡长
月出寒通雪山白

忆昨路绕锦亭东
先主武侯同閟宫
崔嵬枝干郊原古
窈窕丹青户牖空
落落盘踞虽得地
冥冥孤高多烈风
扶持自是神明力
正直原因造化功

大厦如倾要梁栋
万牛回首丘山重
不露文章世已惊
未辞剪伐谁能送
苦心岂免容蝼蚁
香叶终经宿鸾凤
志士幽人莫怨嗟
古来材大难为用

# Ballad of the Ancient Cypress

Before Kongming's shrine stands an ancient cypress,
Its branches are like green bronze,
its roots just like stone.
The frosted bark, slippery with rain,
is forty spans around,
Its blackness blends into the sky
two thousand feet above.
Master and servant have each already
reached their time's end,
The tree, however, still remains,
receiving men's devotion.
Clouds come and bring the air of
Wuxia gorge's vastness,
The moon comes out, along with the
cold of snowy mountain whiteness.

I think back to the winding road,
east of Brocade Pavilion,
Where the military master and his lord of
old share a hidden temple.
Towering that trunk, those branches,
on the ancient plain,
Hidden paintings, red and black,
doors and windows empty.
Spreading wide, coiling down,
though it holds the earth,
In the dim and distant heights are
many violent winds.
That which gives it its support must be
heaven's strength,
The reason for its uprightness, the creator's skill.

If a great hall should teeter, wanting rafters and beams,
Ten thousand oxen would turn their heads
towards its mountain's weight.
Its potential unrevealed, the world's already amazed,
Nothing would stop it being felled,
but what man could handle it?
Its bitter heart cannot avoid the entry of the ants,
Its fragrant leaves have always given
shelter to the phoenix.
Ambitious scholars, reclusive hermits-
neither needs to sigh;
Always it's the greatest timber that's
hardest to put to use.

# 9. పాత సైప్రస్ చెట్టు పాట

కాంగ్‌మింగ్ ఆలయం ముందున్నదో పాతకాలపు సైప్రస్ చెట్టు
శాఖలు ఆకుపచ్చ కంచులా, వేళ్లు గట్టి రాళ్లలా
మంచుతో తడిసి, వానకు జారే బెరడు, నలభై బారల వైశాల్యం
రెండువేల అడుగుల ఎత్తున దాని నల్లదనం కలుస్తుంది నింగిలో
యజమాని, సేవకుడు వాళ్ల జీవితపు ఆఖరి ఘడియలకు చేరుకున్నారు
కాని, ఆ చెట్టు ఇంకా అలానే ఉంది మనుషులిచ్చే గౌరవాన్నందుకుంటూ
మబ్బులు తీసుకువస్తున్నాయి విశాలమైన 'వుక్సియా' లోయ గాలిని
మంచుకొండల తెల్లదనంతోపాటు చంద్రుడూ వెన్నెలతో వచ్చాడు బయటకు

జరీ అంచు ఆవరణకు తూర్పున ఉన్న మలుపుల దారి మెదిలింది నాలో
సైన్యాధ్యక్షుడు, చక్రవర్తి ఓ రహస్య ఆలయంలో విశ్రాంతి తీసుకుంటున్నారా అని,
కాండంపైన మరింత ఎత్తుగా శాఖలు, ఆక్రమించాయి మైదానాన్ని
ఎరుపు నలుపు చిత్రాలు దాగున్నవి, తలుపులు, కిటికీలు ఖాళీగా
విశాలంగా, మెలికలు తిరుగుతూ దారి భూమిపై విస్తరించినది
చీకటి దూరపు ఎత్తులలో ఎన్నో భీకరమైన పెనుగాలులు
అయినా చెట్టు దృఢంగా ఉన్నది, బహుశా స్వర్గపు శక్తి వలన
సృష్టికర్త నైపుణ్యమే దానిని నిటారుగా నిలిపిందనవచ్చు.

పెద్ద హాలు నిర్మించాలంటే అడ్డు నిలువు వాసాలు, కర్రలు కావాలి
పదివేల గిత్తలు తలలు తిప్పుతాయి దాని పర్వత సమాన భారానికి
దాని శక్తి తెలియదు, ప్రపంచం ఆశ్చర్యపడుతున్నది
దానిని పడగొట్టవచ్చు, కాని ఏ మానవుడు పూనుకోగలడు?
చెదల చీమల రాకను అడ్డుకోలేదు దాని గుండె!
ఆ చెట్టు పరిమళభరిత పత్రాలు ఫీనిక్స్ పక్షికి ఆశ్రయమిచ్చాయి
మహా విద్వాంసులు, ఒంటరి సాధువులు నిట్టూర్పు విడవనక్కరలేదు
గొప్ప కొయ్యను పనికొచ్చే వస్తువుగా చేయడం చాలా కష్టం.

## 登高

风急天高猿啸哀
渚清沙白鸟飞回
无边落木萧萧下
不尽长江滚滚来
万里悲秋常作客
百年多病独登台
艰难苦恨繁霜鬓
潦倒新停浊酒杯

## Climbing High

Swift wind, heaven high, an ape's cry of grief,
At the islet of clear white sand, birds circle round.
Endlessly, trees shed leaves, rustling, rustling down,
Without cease, the great river surges, surges on.
Ten thousand miles in sorrowful autumn, always someone's guest,
A hundred years full of sickness, I climb the terrace alone.
Suffering troubles, I bitterly regret my whitening temples,
Frustratingly I've had to abandon my cup of cloudy wine.

# 10. పైకి ఎక్కడం

పెనుగాలి, ఎగువగా స్వర్గం, ఎక్కడో ఓ కోతి దుఃఖపు కేక
తెల్లటి ఇసుకదిబ్బలపై పక్షులు తిరుగుతున్నాయి వలయాలుగా
ఆపకుండా, వృక్షాలు రాలుస్తున్నాయి ఆకులు, గలగలలాడుతూ పడ్తున్నాయి
ఆగకుండా నది ఉరవళ్లు దొక్కుతూ ప్రవహిస్తున్నది
పదివేల మైళ్లు దుఃఖపు శరత్కాలంలో, ఎవరికో ఒకరికి అతిథిగా
వందేళ్ల రుగ్మత, నేను ఒంటరిగా మేడపైకి వెళ్లాను
కష్టాలలో కుములుతూ తెల్లబడ్డ చెక్కిళ్లకు దుఃఖించాను
నిరాశతో నేను మేఘావృత మధుపాత్రను వదిలేసాను.

## 閣夜

歲暮陰陽催短景
天涯霜雪霽寒宵
五更鼓角聲悲壯
三峽星河影動搖
野哭幾家聞戰伐
夷歌數處起漁樵
臥龍躍馬終黃土
人事音書漫寂寥

## Night in the Pavilion

At year's end, yin and yang hurry the shortened day,
At sky's end, frost and snow clear the frozen night.
Fifth watch: the drum and horn sound out mournful and strong,
Three gorges: the river of stars casts its trembling shadow.
Countryside cries from a thousand homes hearing news of the fighting,
Barbaric songs here and there rise from fishers and woodsmen.
Sleeping Dragon and Leaping Horse both ended in yellow dirt;
Waiting for news of worldly affairs brings me useless grief.

# 11. గుడారంలో ఓ రాత్రి

సంవత్సరాంతాన యిన్-యాంగ్‌లు దినాన్ని ముగించారు త్వరగా
ఆకాశపు అంచున మంచు, పొగమంచు గడ్డకట్టిన రాత్రిని తొలగించాయి
అయిదవ జాము- బాకాలు, ఢంకాలు మోగినాయి విషాదంగా, గట్టిగా
మూడు లోయల దగ్గర పాలపుంత తన వణికే నీడను ప్రదర్శించింది
యుద్ధవార్తలను విని పల్లెటూళ్లు దుఃఖంతో ఏడుస్తున్నాయి
అక్కడక్కడ అనాగరిక పాటలు పాడుతున్నారు జాలరులు, కట్టెలు కొట్టేవాళ్లు
నిద్రించే డ్రాగన్, ఉరికే గుఱ్ఱం రెండూ పచ్చమట్టిలో కలిసిపోయాయి.
ప్రాపంచిక వార్తల కోసం ఎదురుచూసిన నాకు విషాదం మిగిలింది.

醉为马坠， 诸公携酒相看

甫也诸侯老宾客
罢酒酣歌拓金戟
骑马忽忆少年时
散蹄迸落瞿塘石
白帝城门水云外
低身直下八千尺
粉堞电转紫游缰
东得平冈出天壁
江村野堂争入眼
垂鞭亸鞚凌紫陌
向来皓首惊万人
自倚红颜能骑射
安知决臆追风足
朱汗骖驔犹喷玉
不虞一蹶终损伤
人生快意多所辱
职当忧戚伏衾枕
况乃迟暮加烦促
明知来问腼我颜
杖藜强起依僮仆
语尽还成开口笑
提携别扫清溪曲
酒肉如山又一时
初筵哀丝动豪竹
共指西日不相贷
喧呼且覆杯中渌
何必走马来为问
君不见嵇康养生遭

## Many People Come to Visit and Bring Wine After I Fell Off My Horse, Drunk

I, Du Fu, the duke's elderly guest,
Finished my wine, drunkenly sang,
and waved a golden halberd.
I mounted my horse and suddenly remembered
the days of my youth,
The flying hooves sent stones pouring
down into Qutang gorge.
Baidicheng's city gates are beyond the water's clouds,
Bending over, I plunged straight down eight thousand feet.
Whitewashed battlements passed like lightning,
the purple reins were loose,
Then east, I reached the level ridge, out past heaven's cliff.
River villages and country halls vied to enter my eyes,
The whip hung down, the bridle drooped,
I reached the crimson road.
All the ten thousand people amazed by my silver head,
I trusted to the riding and shooting skills of
my rosy-cheeked youth.
How could I know that bursting its chest,
hooves chasing the wind,
That racing horse, red with sweat, breathing spurts of jade,
Would unexpectedly take a tumble and end up injuring me?
In human life, taking pleasure often leads to shame.
That's why I'm feeling sad, lying on quilts and pillows,
Being in the sunset of my life only adds to the bother.
When I knew you'd come to visit, I wanted to hide my face,
With a bramble stick I manage to rise, leaning on a servant.
Then, after we've finished talking,
we open our mouths and laugh,
Giving me support, you help to sweep
by the clear stream's bend.
Wine and meat are piled up like mountains once again,
The feast starts: sad strings and brave bamboo sound out.
Together, we point to the western sun,
not to be granted us long,
Noise and exclamations, then we tip the cup of clear wine.
Why did you have to hurry your horses, coming to ask after me?
Don't you remember Xi Kang, who nourished life and got killed?

# 11. తాగి, నేను గుర్రం మీద నుంచి పడిపోయినప్పుడు

నేను 'డుఫు' ప్రభువుకు వృద్ధుడైన అతిథిని
బాగా తాగి, పాడుతూ, స్వర్ణ ఆయుధాన్ని ఊపాను
గుర్రానెక్కగానే నాకు నా యవ్వన దినాలు గుర్తుకొచ్చాయి
గిట్టల వేగానికి రాళ్లు చెదిరి కుటాంగ్ లోయలో పడేవి
బైదిఛెంగ్ నగర ద్వారాలుండేయి నీళ్ల మబ్బుల కావల
వంగి ఎనిమిదివేల అడుగుల లోతుకు దూకేవాడిని
సున్నంకొట్టినట్లున్న పటాలాలు మెరుపులా మెరిసేవి, ఊదాకళ్లేలు వదులైనపుడు
తూర్పున నేను గట్టెక్కి స్వర్గపు శిఖరాన్ని దాటేవాడిని
నదీ గ్రామాలు, ఆవరణలు నా కళ్లలోకి చొరబడేందుకు కొట్లాడేవి.
కొరడా ఝళిపించి, కళ్లేన్ని లాగి, ఎర్రదారిలోకి వెళ్లేవాడిని
పదివేలమంది జనం నా వెండి శిరస్సును చూసి ఆశ్చర్యపడేవాళ్లు
నా శక్తిసామర్థ్యాలన్నీ నా యవ్వన చిహ్నాలే కదా
ఆ ఛాతీ పగిలే వేగం, గాలిని వేటాడే గిట్టలు
ఎర్రటి చెమటతో దూసుకుపోయే గుర్రం, పచ్చటి నురగ,
అకస్మాత్తుగా బోల్తాపడి, నన్ను గాయపరిచింది గుర్రం.
ఒక్కోసారి మానవజీవితంలో ఆనందం తెస్తుంది అవమానాన్ని
అందుకే దుఃఖం, ఇలా బొంతల్లో, తలగడల్లో పడుకోవడం
ఇప్పుడు నా జీవిత సూర్యాస్తమయ సమయం
నీవు వస్తావని తెలిస్తే, నా మొహం దాచుకునేవాడిని
కర్రసాయంతో, సేవకుడి ఆసరాతో లేచాను
కాసేపు పిచ్చాపాటీ మాట్లాడుతూ నవ్వుకున్నాం
నాకు ఆసరా ఇస్తూ నీవు నన్ను నడిపించావు
మధువు, మాంసం మరల గుట్టలుగా మనముందున్నాయి
విందు మొదలైంది, విచారపు దారాలు, సాహస వెదుర్లు
కలిసి మనం పడమటి సూర్యుడి వేపు చూసాం
శబ్దాలు, ఆశ్చర్యార్థకాలు, మధుపాత్రలను తాకించడాలు
ఎందుకు నీవు, గుర్రాలను అదిలిస్తూ వేగంగా వచ్చావు?
నీకు 'క్షి కాంగ్' గుర్తులేదా, హాయిగా జీవించి; చంపబడినాడు?

## 日暮

牛羊下来久
各已闭柴门
风月自清夜
江山非故园
石泉流暗壁
草露滴秋根
头白灯明里
何须花烬繁

## Sunset

The cows and sheep are moving slowly down,
Each villager has shut his wicker gate.
The wind and moon disturb the clear night,
This landscape of rivers and hills is not my homeland.
A spring flows from the stones of a darkening cliff,
The autumn dew drips on the grass's roots.
My white head is within the brightness of the lamp,
What need for the flower to flourish so?

## 13. సూర్యాస్తమయం

ఆవులు, గొర్రెలు కదుల్తున్నాయి నెమ్మదిగా
గ్రామస్థులు తమ కంచె తలుపుల్ని మూసినారు
గాలి, చంద్రుడు రాత్రిని కలవరపరుస్తున్నారు
ఈ నదులు, కొండల దృశ్యం నా మాతృభూమి కాదు
ఓ చీకటి శిఖరం నుంచి ప్రవహిస్తున్నదో సెలయేరు
శరత్కాలపు పొగమంచు పడ్తున్నది పచ్చగడ్డి వేళ్లపై
నా నెరసిన తల మెరుస్తున్నది దీపపు కాంతిలో
ఎందుకా పూవు అంతగా వికసిస్తున్నది?

# j. దిగువ యాంగ్ ట్జి (768-770)

江南逢李龟年

岐王宅里寻常见
催九堂前几度闻
正是江南好风景
落花时节又逢君

**Meeting Li Guinian South of the River**

In Prince Qi's mansion house, I met you often,
By Cui Jiu's hall, I heard you several times.
Truly the landscape south of the river is good,
I meet you again in the season of falling blossom

## 1. లి గ్వినియాన్‌తో సమావేశం

క్వి యువరాజు భవనంలో నిన్ను తరచుగా కలిసేవాడిని
క్యుయి జియు ఆవరణలో నిన్ను ఎక్కువగా వినేవాడిని
నదికి దక్షిణవేపునున్న ప్రాంతం నిజంగా అందమైనది
పూల వికాసం తగ్గిన ఋతువులో మరల నిన్ను కలుస్తాను

## 旅夜书怀

细草微风岸
危墙独夜舟
星垂平野阔
月涌大江流
名岂文章著
官应老病休
飘飘何所似
天地一沙鸥

## Nocturnal Reflections While Travelling

Gentle breeze on grass by the shore,
The boat's tall mast alone at night.
Stars fall to the broad flat fields,
Moon rises from the great river's flow.
Have my writings not made any mark?
An official should stop when old and sick.
Fluttering from place to place I resemble,
A gull between heaven and earth.

## 2. ప్రయాణంలో రాత్రి జ్ఞాపకాలు

తీరం దగ్గర గడ్డిపై వీస్తున్న చల్లని గాలి
పడవ స్తంభం రాత్రిపూట ఒంటరిగా ఉన్నది
విశాల మైదానాలలో తారలు రాలిపడుతున్నవి
మహానదీ ప్రవాహం నుంచి చంద్రుడు పైకి లేస్తున్నాడు
నా రచనలేవీ గొప్ప సంచలనం కలిగించడం లేదా?
వృద్ధుడై, రుగ్మతల పాలు పడ్డాక అధికారి ఆగిపోవాలి.
ఒకచోట నుంచి మరోచోటుకు కొట్టుకుపోతూ
నేను ఓ సముద్రపు పక్షిలా స్వర్గం, భూమి మధ్య.

# 登岳阳楼

昔闻洞庭水
今上岳阳楼
吴楚东南坼
乾坤日夜浮
亲朋无一字
老病有孤舟
戎马关山北
凭轩涕泗流

## On Yueyang Tower

Of old I heard of the waters of Dongting lake,
Now I've climbed to the top of Yueyang tower.
Here Wu and Chu are split to east and south,
Here heaven and earth are floating day and night.
From family and friends comes not a single word,
Old and sick, I have one solitary boat.
War horses are riding north of the mountain pass,
I lean on the railing as tears flow down.

## 3. యు యాంగ్ శిఖరం మీద

పెద్దవాళ్ల నుంచి నేను విన్నాను డాంగ్‌టింగ్ సరస్సు జలాల గురించి
ఇప్పుడు నేను యుయాంగ్ శిఖరాన్నెక్కాను
ఇక్కడ 'యు' మరియు 'ఛు' తూర్పు దక్షిణాలకు చీలిపోయినారు
ఇక్కడ స్వర్గం, భూమి పగలు రాత్రుళ్లను తేలియాడ చేస్తున్నవి.
కుటుంబం, స్నేహితుల నుంచి ఒక్క మాటకూడ ఇక్కడకు రాదు
పాత, జబ్బుపడిన ఒంటరి పడవ నా దగ్గరున్నది
యుద్ధాశ్వాలు ఉత్తర కనుమ దారివేపు పరిగెడ్తున్నవి
నేను పిట్టగోడ అంచుకు ఆనుకుని కన్నీరు కారుస్తున్నాను.

## 孤雁

孤雁不饮啄
飞鸣声念群
谁联一片影
相失万重云
望尽似犹见
哀多如更闻
野鸭无意绪
鸣噪亦纷纷

## The Solitary Goose

The solitary goose does not drink or eat,
It flies about and calls, missing the flock.
No-one now remembers this one shadow,
They've lost each other in the myriad layers of cloud.
It looks into the distance: seems to see,
It's so distressed, it thinks that it can hear.
Unconsciously, the wild ducks start to call,
Cries of birds are everywhere confused.

## 4. ఒంటరి బాతు

ఒంటరి బాతు తినదు తాగదు
ఎగురుతూ అరుస్తుంది, గుంపును వెదుకుతూ
ఎవరూ గుర్తుపెట్టుకోరు ఈ ఒంటరి నీడను
అసంఖ్యాక మబ్బుల పొరలలో ఒకరికొకరు తప్పిపోయారు
దూరంలోకి చూస్తున్నది, చూడాలనుకుంటున్నది
ఎంతో నిరాశ చెందింది, తాను వినగలననుకుంటున్నది
అచేతనంగానే అడవిబాతులు అరవసాగినాయి
ప్రతిచోటునా గందరగోళపడుతూన్న పక్షుల అరుపులే.



## HAN YU (768-824)
## హాన్ యు

నియొ కన్ఫ్యూషియనిజంకు ఆద్యుడు. వచన రచనలలో పేరుగాంచినవాడు. ఇతడి కవితలలో భాష, వస్తువు నూతనంగా ఉంటాయి. అప్పటి ప్రభుత్వానికి హాన్యు భావనలు నచ్చకపోవడంతో నగర బహిష్కారానికి గురైనాడు.

晚春

草树知春不久归
百般红紫斗芳菲
杨花榆荚无才思
惟解漫天作雪飞

**Late Spring**

The plants all know that spring will soon return,
All kinds of red and purple contend in beauty.
The poplar blossom and elm seeds are not beautiful,
They can only fill the sky with flight like snow.

## 1. ఆలస్యంగా వచ్చిన వసంతం

మొక్కలకు తెలుసు వసంతం తిరిగి వస్తుందని,
ఎరుపు, ఊదావర్ణాలున్నవన్నీ పోటీలు పడుతున్నాయి,
బూరుగుపూలు, ఎల్మ్ విత్తనాలు అందంగా లేవు
అవి నింగిని నింపుతాయి మంచులా పైకెగురుతూ.

初春小雨

天街小雨润如酥
草色遥看近却无
最是一年春好处
绝胜烟柳满皇都

**Light Rain Early in Spring**

In light rain, Heaven Street is moist like butter,
The grass is green from afar, but not nearby.
The spring is best this time every year,
The mist of willow blossom fills the capital.

## 2. వసంతకాలంలో వర్షం

చిరుజల్లు కురిసింది, స్వర్గవీధి వెన్నలా మెత్తనైనది.
దూరంగా గడ్డి పచ్చగా కానవస్తున్నది, దగ్గరది కాదు.
వసంతకాలం ప్రతి ఏడూ ఈ సమయాన బాగుంటుంది
నగరాన్ని కప్పివేసింది విల్లో పూలవికాసం.

春雪

新年都未有芳华
二月初惊见草芽
白雪却嫌春色晚
故穿庭树作飞花

## Snow in Spring

The new year's come, but still the plants don't grow,
First in March I'm startled by grass shoots.
The white snow thinks the colors of spring are late,
So through the pavilion and trees it flies like blossom.

# 3. వసంతకాలపు మంచు

కొత్త సంవత్సరం వచ్చింది, మొక్కలింకా పెరగలేదు
మార్చి నెలలో గడ్డి మొలకలను చూసి ఆశ్చర్యపోయాను
తెల్లటి మంచు అనుకుంటున్నది వసంత వర్ణాలు ఆలస్యమైనాయని
ఆవరణలు, చెట్ల గుండా మంచు ఎగుర్తున్నది పూలవికాసంలా!



# BAI JUYI
# బై జుయి

**I. Bai Juyi (772-846)** బై జుయి (బౌజుయి, పౌఛుయి) మధ్య టాంగ్ కాలానికి చెందినవాడు. అందరికీ అర్థమయ్యే భాషలో కవిత్వాన్ని వ్రాసి మెప్పించిన కవి ఇతడు.

钱唐湖春行

孤山寺北贾亭西
水面初平云脚低
几处早莺争暖树
谁家新燕啄春泥
乱花渐欲迷人眼
浅草才能没马蹄
最爱湖东行不足
绿杨阴里白沙堤

## A Visit to Qiantang Lake in Spring

Gushan Temple is to the north, Jiating pavilion west,
The water’s surface now is calm, the bottom of the clouds low.
In several places, the first orioles are fighting in warm trees,
By every house new swallows peck at spring mud.
Disordered flowers have grown almost enough to confuse the eye,
Bright grass is able now to hide the hooves of horses.
I most love the east of the lake, I cannot come often enough
Within the shade of green poplars on White Sand Embankment.

## 1. వసంతకాలంలో క్వియాన్‌టాంగ్ సరస్సు దర్శనం

ఉత్తరాన గుషాన్ ఆలయము, పడమట జియాటింగ్ భవనము
ప్రశాంతంగా సరస్సు జలము, దిగువగా మేఘాల చలనము
చాలా చోట్ల చెట్ల వెచ్చదనంలో గిజిగాళ్ల కోలాహలము
ప్రతి ఇంటి దగ్గర వసంతపు మట్టితో స్వాలో పక్షుల సరసము
విచ్చలవిడిగా విరిసి కనులను కలవరపరుస్తున్న పుష్ప వికాసము
గుర్రపు గిట్టల జాడలను కప్పేలా పెరిగిన చక్కని పచ్చికా వస్త్రము
తరచుగా రాలేను కానీ, సరస్సు తూర్పువేపు నాకు చాలా ఇష్టము
తెల్లని ఇసుక తిన్నెలపై బూరుగుచెట్ల నీడన హాయిగా సేదదీరడము.

**自河南经乱关内阻饥兄弟离散各在一处…**
**符离及下邽弟妹**

时难年饥世业空
弟兄羁旅各西东
田园寥落干戈后
骨肉流离道路中
吊影分为千里雁
辞根散作九秋蓬
共看明月应垂泪
一夜乡心五处同

## Feelings on Watching the Moon

The times are hard: a year of famine has emptied the fields,
My brothers live abroad- scattered west and east.
Now fields and gardens are scarcely seen after the fighting,
Family members wander, scattered on the road.
Attached to shadows, like geese ten thousand li apart,
Or roots uplifted into September’s autumn air.
We look together at the bright moon, and then the tears should fall,
This night, our wish for home can make five places one.

## 2. చంద్రుడిని చూస్తున్నపుడు కలిగే భావాలు

గడ్డుకాలం, కరువు పొలాల్ని ఖాళీ చేసింది
నా సోదరులు పరాయి దేశాల్లో ఉన్నారు, తూర్పు, పశ్చిమాలలో,
యుద్ధం తరువాత పొలాలు, తోటల ఆనవాళ్లు లేవు
కుటుంబ సభ్యులు వేర్వేరు దారుల్లో చెల్లాచెదురైనారు.
నీడలకు అతుక్కుని, బాతుల్లా పదివేల అడుగుల దూరంగా,
సెప్టెంబరు ఆకురాలు కాలపు గాడ్పులకు పెళ్లగింపబడిన చెట్లవేళ్లలా
చంద్రుడిని చూసినప్పుడల్లా కన్నీళ్లు బొటబొటా రాలుతాయి
ఈ రాత్రి, ఇంటి జ్ఞాపకాలు, అయిదు ప్రదేశాల్ని ఒకటిగా చేస్తాయి

草

离 离 原 上 草
一 岁 一 枯 荣
野 火 烧 不 尽
春 风 吹 又 生
远 芳 侵 古 道
晴 翠 接 荒 城
又 送 王 孙 去
萋 萋 满 别 情

## Grass

The grass is spreading out across the plain,
Each year, it dies, then flourishes again.
It’s burnt but not destroyed by prairie fires,
When spring winds blow they bring it back to life.
Afar, its scent invades the ancient road,
Its emerald green overruns the ruined town.
Again I see my noble friend depart,
I find I’m crowded full of parting’s feelings.

## 3. పచ్చగడ్డి

పచ్చగడ్డి ఏపుగా పెరుగుతున్నది మైదానాలలో
ప్రతి ఏటా నశిస్తుంది మరల పెరుగుతుంది
ప్రయరీ మంటలలో భస్మమైనా పూర్తిగా నశించదు
వసంత కాలపు గాలుల్తో ప్రాణం పోసుకుంటుంది మరల
పాత దారిలో చాలాదూరం వ్యాపిస్తాయి దాని పరిమళాలు
శిధిల నగరాన్ని మరకతపు ఆకుపచ్చ తివాచీలా కప్పివేస్తుంది
నేను చూస్తున్నాను మరల నా ప్రియ స్నేహితుడి నిష్క్రమణం
నాలో నిండినది ఏదో చెప్పలేని దిగులు, దుఃఖ భావం

绿蚁新醅酒
红泥小火炉
晚来天欲雪
能饮一杯无

## An Invitation to Mr Liu

Green lees of beer that's newly brewed,
A little stove of red clay burns.
As evening comes, the sky's about to snow,
Can you drink one cup with me?

## 4. 'లియు'కు ఆహ్వానం

కొత్తగా కాచిన ప్రశస్తమైన బీరు,
ఎర్రమట్టి నెగడు పక్కన వెచ్చదనపు జోరు,
సాయంకాలమయ్యింది, మంచు కురవబోతున్నది కాదూ,
నాతో కూర్చుని ఓ కప్పు తాగవచ్చు, రారాదూ!

夜雪

已讶衾枕冷
复见窗户明
夜深知雪重
时闻折竹声

**Night Snow**

I was surprised my quilt and pillow were cold,
I see that now the window's bright again.
Deep in the night, I know the snow is thick,
I sometimes hear the sound as bamboo snaps.

## 5. రాత్రి మంచు

నాకాశ్చర్యం నా బొంత, తలగడ చల్లగా ఉన్నాయని
అదుగో, కిటికీ ప్రకాశవంతమయ్యింది మరల ఇప్పుడు
అర్థరాత్రి, నాకు తెలుసు, మంచు దట్టంగా కురుస్తున్నదని
అప్పుడప్పుడు వినవస్తున్నది వెదురు విరిగిన చప్పుడు.

大林寺桃花

人间四月芳菲尽
山寺桃花始盛开
长恨春归无觅处
不知转入此中来

## Peach Blossom at Dalin Temple

Across the world this June, the petals all have fallen,
But the mountain temple's peach blossom has just begun to bloom.
I regretted so much that spring had gone without a trace,
I didn't know that it had only moved up here.

## 6. దాలిన్ గుడి వద్ద పీచ్ పూల వికాసము

ఈ జూన్ నెలలో పూలరేకలు రాలిపోయాయి ప్రపంచమంతా
అయితే, దాలిన్ గుడివద్ద పీచ్ పూల వికాసమే అక్కడంతా
వసంతం జాడలేకుండా వెళ్లిపోయిందని దుఃఖపడ్డాను,
కాని, కాస్త కొండపైకి వెళ్లిందని ఊహించలేకపోయాను.

读老子

言者不如知者默
此语吾闻于老君
若道老君是知者
缘何自著五千文

## Reading Laozi

Those who speak do not know, those who know are silent,
I heard this saying from the old gentleman.
If the old gentleman was one who knew the way,
Why did he feel able to write five thousand words?

# 7. లావోజి ని అధ్యయనం చేయడం

“వదరుబోతులకు తెలియదు; తెలిసినవాడు మాట్లాడడు”
ఇలా పలికినాడు ఆ జ్ఞాని, వయోవృద్ధుడు.
దారి తెలిసినవాడు ఆ వృద్ధుడే అయితే
అయిదువేల పదాలు ఎలా వ్రాయగలిగినాడు?

惜牡丹花

惆怅阶前红牡丹
晚来唯有两枝残
明朝风起应吹尽
夜惜衰红把火看

## Regret for Peony Flowers

I'm saddened by the peonies before the steps, so red,
As evening came I found that only two remained.
Once morning's winds have blown, they surely won't survive,
At night I gaze by lamplight, to cherish the fading red

## 8. అడవి గులాబీపూలను చూసి దుఃఖం

మెట్ల వద్ద చూసాను ఎర్రటి అడవి గులాబీపూలను
సాయంకాలానికి మిగిలాయి రెండే రెండు
ఉదయపు గాలికి అవికూడా మిగలవు, అందుకని
రాత్రంతా దీపపు వెలుగులో చూసాను వాటి ఎరుపు పాలిపోవడానిని;

忆江南
江南好
风景旧曾谙
日出江花红胜火
春来江水绿如兰
能不忆江南

## Remembering South of the River

South of the river is good,
Long ago, I knew the landscape well.
At sunrise, the river's flowers are red like fire,
In spring, the river's water's green as lilies.

## 9. నది దక్షిణపు వేపును గుర్తుతెచ్చుకోవడం

నదికి దక్షిణపు వేపు చాలా బాగుంటుంది,
ఎప్పటినుంచో నాకా దృశ్యం బాగా తెలుసును
ఉదయాన నదీజలాలు ఎర్రగా జ్వలిస్తాయి
వసంతకాలంలో కలువలతో ఆకుపచ్చగా మార్తాయి.

## 冬日平泉路晚归

山路难行日易斜
烟村霜树欲栖鸦
夜归不到应闲事
热饮三杯即是家

## Returning Late on the Road from Pingquan on a Winter's Day

The mountain road is hard to travel, the sun now slanting down,
In a misty village, a crow lands on a frosted tree.
I'll not arrive before night falls, but that should not concern me,
Once I've drunk three warm cups, I'll feel as if at home.

## 10. ఓ శీతాకాలం రోజున పింగ్‌క్వాన్ నుంచి ఆలస్యంగా రావడం

దుర్గమ పర్వతమార్గము, సూర్యాస్తమయ సమయము
మంచు కమ్మిన గ్రామము, తుషారావృత వృక్షముపై వాలిన కాకము
చీకటి పడక మునుపు ఇల్లు చేరలేను, కాని, లేదు నాకు భయము
మూడు వేడికప్పులు తాగినాక, అంతా నాకు స్వగృహ సమానము.

## 秋雨夜眠

凉冷三秋夜
安闲一老翁
卧迟灯灭后
睡美雨声中
灰宿温瓶火
香添暖被笼
晓晴寒未起
霜叶满阶红

## Sleeping on a Night of Autumn Rain

It's cold this night in autumn's third month,
Peacefully within, a lone old man.
He lies down late, the lamp already gone out,
And beautifully sleeps amid the sound of rain.
The ash inside the vessel still warm from the fire,
Its fragrance increases the warmth of quilt and covers.
When dawn comes, clear and cold, he does not rise,
The red frosted leaves cover the steps.

## 11. శరత్కాలపు వర్షపురాత్రిలో నిద్ర

శరత్కాలపు మూడవనెల, రాత్రి చాలా చల్లగా ఉన్నది
మనశ్శాంతితో ఓ ఒంటరి వృద్ధుడు
ఆలస్యంగా పడుకున్నాడు, దీపాన్ని మలిపినాడు
వాన చప్పుడులో హాయిగా నిద్రపోయినాడు.
నెగడులోని బూడిద ఇంకా వేడిగానే ఉన్నది
దాని పరిమళం బొంత వెచ్చదనాన్నెక్కువ చేస్తున్నది
ఉదయం వచ్చినది స్పష్టంగా, చల్లగా; కాని, అతడు లేవలేదు.
మంచు కప్పిన ఎర్రటి ఆకులు మెట్లపై పరచుకున్నవి.

## 暮江吟

一道残阳铺水中
半江瑟瑟半江红
可怜九月初三夜
露似真珠月似弓

### Song of Sunset on the River

A strip of water's spread in the setting sun,
Half the river's emerald, half is red.
I love the third night of the ninth month,
The dew is like pearl; the moon like a bow.

## 12. నది దగ్గర సూర్యాస్తమయం - పాట

కొంత నీటిభాగం కలిసింది అస్తమయ సూర్యుడిలో
సగం మరకతపు ఆకుపచ్చ, సగం కెంపు ఎరుపు,
తొమ్మిదవ నెల మూడవ రాత్రి నాకెంతో ఇష్టం
ముత్యాల్లా పొగమంచు, ధనుస్సులా చంద్రుడు.

宫词

泪尽罗巾梦不成
夜深前殿按歌声
红颜未老恩先断
斜倚薰笼坐到明

**Song of the Palace**

Her handkerchief all soaked in tears, she cannot dream,
In deepest night before the palace voices sing.
Her rosy cheeks aren't old, but first love has been cut,
Leaning, wreathed in smoke, she sits until the dawn.

# 13. రాజభవనపు గీతం

ఆమె చేతి రుమాలు కన్నీళ్లతో తడిసినది, కలలిక రావు
అర్ధరాత్రి దాటినది, రాజభవన ఉదయగీతాలు వినవచ్చేముందు;
ఆమె గులాబీ చెక్కిళ్లు ఇంకా లేతవే; కాని తొలిప్రేమ వాడినది.
పొగతో ఆవరించబడి, వేకువ వరకు, ఓ పక్కకు వాలి కూర్చున్నది.

春眠

枕低被暖身安稳
日照房门巾未开
还有少年春气味
时时暂到睡中来

**Spring Sleep**

The pillow's low, the quilt is warm, the body smooth and peaceful,
Sun shines on the door of the room, the curtain not yet open.
Still the youthful taste of spring remains in the air,
Often it will come to you even in your sleep.

# 14. వసంతకాలపు నిద్ర

మెత్తటి తలగడ, వెచ్చటి దుప్పటి, కోమలమైన దేహం
గది తలుపు వద్ద సూర్యకాంతి, కర్టెన్ ఇంకా తెరవలేదు
వసంతకాలపు యవ్వన రుచి ఇంకా గాలిలో ఉన్నది
నీవు నిద్రపోతున్నా, తరచుగా, నీవద్దకు వస్తుంది.

## 池上

山僧对棋坐
局上竹阴清
映竹无人见
时闻下子声

## On the Lake (1)

Two monks sit facing, playing chess on the mountain,
The bamboo shadow on the board is dark and clear.
Not a person sees the bamboo's shadow,
One sometimes hears the pieces being moved

## 15. సరస్సుపై-1

కొండపై ఇద్దరు సాధువులు ఆడుతున్నారు చదరంగం
చదరంగపు బల్లపై వెదురుచెట్టు నీడ పడుతున్నది స్పష్టంగా
కాని వాళ్లకు ఆ నీడ కనబడడం లేదు
పావులను కదిలిస్తున్న చప్పుడు మాత్రం వినబడుతున్నది.

## 池上

小娃撑小艇
偷采白莲回
不解藏踪迹
浮萍一道开

## On the Lake (2)

A little child paddles a little boat,
Drifting about, and picking white lotuses.
He does not know how to hide his tracks,
And duckweed's opened up along his path

## 16. సరస్సుపై-2

ఓ చిన్నిపిల్లాడు నడుపుతున్నాడో చిన్ని పడవను
నడుపుతూనే, కోస్తున్నాడు తెల్ల తామరపూలను
అతడికి తను వచ్చిన దారి జాడలను కప్పడం తెలిసినట్టు లేదు,
నాచుమొక్కలు విచ్చుకున్నాయి దారికి ఇరువేపులా!

花非花
雾非雾
夜半来
天明去
来如春梦几多时
去似朝云无觅处

## The Bloom is not a Bloom

The bloom is not a bloom, The mist not mist.
At midnight she comes, And goes again at dawn.
She comes like a spring dream - how long will she stay?
She goes like morning cloud, without a trace.

## 17. ఆ పుష్పవికాసం కాదది వికాసం

ఆ పుష్పవికాసం కాదది వికాసం; ఆ పొగమంచు కాదది పొగమంచు.
అర్ధరాత్రి వస్తుందామె, ఉదయాననే వెళ్లిపోతుంది
వసంత స్వప్నమామె, ఎన్నాళ్లుంటుంది?
ఉదయమేఘంలా జాడలేకుండా మాయమవుతుంది.



# LIU ZONGYUAN (773-819)
# లియు జాంగ్‌యువాన్

రాజాదరాన్ని కోల్పోయి దక్షిణ దేశానికి బహిష్కరించ బడినాక లియు జాంగ్ యువాన్ 805 నుండి కవిత్వం వ్రాయడం ప్రారంభించినాడు. ఆనాటి స్థితిగతుల్ని ఈ కవితలు వర్ణిస్తాయి. రాచరికపు రాజకీయాల్లో ఇబ్బందులు పడిన కవి ఇతడు.

入黄溪闻猿

溪路千里曲
哀猿何处鸣
孤臣泪已尽
虚作断肠声

## Entering Yellow Stream and Hearing an Ape

The road and stream bend for a thousand li,
Sorrowfully, an ape somewhere calls.
The lonely servant's tears are now exhausted,
The heartbreaking sound is in vain.

## 1. పసుపు ప్రవాహంలో ప్రవేశం-కోతి పిలుపు

వేయిమైళ్ల దారి, ప్రవాహం వంపులతో,

దుఃఖంతో పిలుస్తున్న కోతి

ఒంటరి సేవకుడి కన్నీళ్లు ఎండిపోయినవి.

గుండెల్ని పగలగొట్టే ధ్వనులు వృధా అయినవి.

江雪

千山鸟飞绝
万径人踪灭
孤舟蓑笠翁
独钓寒江雪

## River Snow

A thousand hills, but no birds in flight,
Ten thousand paths, with no person's tracks.
A lonely boat, a straw-hatted old man,
Fishing alone in the cold river snow.

## 2. మంచు నది

వేయి కొండలు, ఒక్క పక్షీ కానరాదు
పదివేల దారులు, ఒక్క మనిషి అడుగులజాడ లేదు
ఒంటరి పడవ, గడ్డిటోపీతో వృద్ధుడు
మంచునదిలో చేపలు పడుతున్నాడు ఒంటరిగా అతడు.

秋晓行南谷经荒村

杪秋霜露重
晨起行幽谷
黄叶覆溪桥
荒村唯古木
寒花疏寂历
幽泉微断续
机心久已忘
何事惊麋鹿

**Travelling on the Southern Valley Path to a Deserted Village on an Autumn Morning**

The end of autumn- there's heavy frost and dew;
At dawn, I rise and go to the hidden valley.
Yellow leaves cover the stream and bridge,
In the empty village, just ancient trees.
Cold flowers are scattered, each alone,
The hidden stream breaks off, and reappears.
My own heart's plans are long forgotten now,
What can it be that startles the deer?

## 3. పాడుబడిన గ్రామానికి ప్రయాణం శరత్కాలం ఉదయాన దక్షిణలోయ దారిలో

ఆకురాలు కాలం అయిపోవచ్చింది; పొగమంచు దట్టంగా కురిసింది
ప్రభాతవేళ లేచి నేను మంచులో దాగిన లోయవేపు వెళ్తున్నాను
పసుపుపచ్చని ఆకులు ప్రవాహాన్ని, వంతెనను కప్పినాయి
ఖాళీగా ఉన్నది గ్రామం, అక్కడక్కడా అనాదికాలపు చెట్లు
శీతల పుష్పాలు చెల్లాచెదురై ఉన్నాయి ఒంటరిగా
దాగిన ప్రవాహం మరల కనిపిస్తున్నది
నా ఎదలోని ప్రణాళికలను చాలాకాలమైంది మరచిపోయి
మరి ఆ 'లేడి'ని ఉలిక్కిపడేట్టు చేసింది ఎవరు, ఏమిటి?



# DU MU (803-852)
# డు ము

డు ము లేదా తుముగా పిలవబడిన ఈ కవి టాంగ్ చివరి కాలంలో నివసించినాడు. మనోరంజకమై సున్నితమైన వర్ణనలతో కూడిన నాలుగు పంక్తుల కవితలను వ్రాసి ప్రసిద్ధికెక్కినాడు.

独酌

窗外正风雪
拥炉开酒缸
何如钓船雨
篷底睡秋江

## Drinking Alone

Outside the window, wind and snow blow straight,
I clutch the stove and open a flask of wine.
Just like a fishing boat in the rain,
Sail down, asleep on the autumn river.

## 1. ఒంటరిగా తాగడం

కిటికీ బయట గాలి, మంచు తీవ్రంగా కురుస్తున్నాయి
పొయ్యిని కావలించుకుని, సారాసీసా మూత తీసాను
వర్షంలో పోతున్న చేపల పడవలా
దిగువకు పోయి, శరత్కాలపు నదిపై నిద్రపోతాను.

## 醉眠

秋醪雨中熟
寒斋落叶中
幽人本多睡
更酌一樽空

### **Drunken Sleep**

The beer's brewed well amid the autumn rain,
The cold house sits amid the falling leaves.
The hermit spends a lot of time asleep,
He pours and drains another cup of beer.

## 2. తాగుబోతు నిద్ర

శరత్తు వర్షాల మధ్య చక్కగా కాచిన బీరు
రాలుతున్న ఆకులమధ్య చల్లగా ఉన్న ఇల్లు
సాధువు ఎక్కువ కాలాన్ని నిద్రలో గడుపుతున్నాడు
పాత్ర నింపడం, తాగడం పనిలో ఉన్నాడు.

入商山

早入商山百里云
蓝溪桥下水声分
流水旧声人旧耳
此回鸣咽不堪闻

**Entering Shangshan**

I enter Shangshan early, under a hundred miles of cloud,
Beneath the bridge a blue stream, the sound of the water divided.
The flowing water's old sound reaches the ears of the old,
This time I cannot bear to listen to its call.

## 3. షాంగ్ షాన్ లో ప్రవేశం

వందమైళ్ల మేఘం కింద నేను షాంగ్‌షాన్‌లో ప్రవేశించాను
వంతెన కింద నీలి ప్రవాహం, నీరు విడిపోతున్న శబ్దం
ప్రవహించే నీటి శబ్దం చేరుతున్నది వృద్ధుడి చెవులకు
ఈసారి ఆ పిలుపును విని భరించలేకున్నాను.

齐安郡中偶题二首(一)

两竿落日溪桥上
半缕轻烟柳影中
多少绿荷相倚恨
一时回首背西风

## Ji'an Prefecture: An Occasional Poem

Two poles of bamboo in the setting sun on the bridge over the stream,
Half a thread of light mist among the reflected willows.
How many green lotuses hatefully supporting each other,
Instantly I turn my head, my back to the western wind.

## 4. జియాన్ గవర్నరు భవనం

ప్రవాహపు వంతెనపై అస్తమిస్తున్న సూర్యుడిలో కానవస్తున్న
రెండు వెదురు బొంగులు
విల్లోల ప్రతిబింబాలపై కానవస్తున్న సగం పొగమంచు కాంతులు
ఎన్ని ఆకుపచ్చ తామరలు ద్వేషించుకుంటూ ఒకరికొకరు ఆధారమైనాయి?
అదే క్షణాన నేను తల తిప్పాను, నా వీపుకు పశ్చిమగాలి తగలగా!

## 山行

远上寒山石径斜
自云生处有人家
停车坐爱枫林晚
霜叶红于二月花

### Mountain Travel

Far away on the cold mountain, a stone path slants upwards,
In the white clouds is a village, where people have their homes.
I stop the carriage, loving the maple wood in the evening,
The frosted leaves are redder than the second month's flowers.

## 5. కొండలలో ప్రయాణం

సుదూరపు మంచుకొండలపైకి ఎక్కేందుకు రాళ్లదారి
తెల్ల మబ్బులలో ఒక గ్రామం, ప్రజలకు ఇళ్లున్నాయి
నేను బండిని ఆపి మేపుల్ అడవి అందాల్ని చూస్తున్నాను
మంచు పడిన ఆకులు రెండవ నెల పూలకన్నా ఎర్రగా ఉన్నాయి.

赠别

多情却似总无情
惟觉罇前笑不成
蜡烛有心还惜别
替人垂泪到天明

## On Parting

Much feeling- but it's just as if there's none,
I think behind my cup, but cannot smile.
The candle has a heart- it too hates parting,
In our place, it sheds a tear at dawn.

## 6. వీడ్కోలు గురించి

ఎంతో ఉద్వేగం, కాని ఏమీ లేనట్లు
మధుపాత్ర వెనక నేను, నవ్వలేను
కొవ్వొత్తికీ హృదయమున్నది, దానికిష్టం లేదు వీడ్కోలు
కార్చిందో కన్నీటిబొట్టు ఉదయాన మా ఇంటిలోన!

# 清明

清明时节雨纷纷
路上行人欲断魂
借问酒家何处有
牧童遥指杏花村

## Pure Brightness Festival

At the time of the Pure Brightness festival, the rain is swirling round,
On the road, the spirit of the traveler is almost broken.
He politely asks at what place an inn can be found?
A shepherd boy points far away to apricot blossom village.

## 7. స్వచ్ఛ కాంతుల దీపాల పండుగ

స్వచ్ఛకాంతుల దీపాల పండుగ రోజున వర్షం పడుతోంది
దారినే వెళుతున్న బాటసారి ఉత్సాహం ముక్కలయ్యింది
అతడు వినయంగా అడిగాడు ‘ఇక్కడ సత్రమెక్కడ ఉన్నదని?’
ఓ పిన్నగొర్రెలకాపరి చూపించాడు సుదూరపు ఏప్రికాట్ వికాసమున్న గ్రామంవేపు

寄扬州韩绰判官

青山隐隐水遥遥
秋尽江南草木凋
二十四桥明月夜
玉人何处教吹箫

## Sent to Assistant Magistrate Han Chuo of Yangzhou

Green hills are indistinct, water stretches far,
The end of autumn south of the river- grass and trees are withered.
Twenty-four bridges under the bright moon tonight,
Where are the beautiful people blowing flutes of welcome?

## 8. యాంగ్ ఝౌ సహన్యాయాధిపతి వద్దకు

ఆకుపచ్చని కొండలు అస్పష్టంగా, విస్తరించిన నీరు సుదూరంగా
నదికి దక్షిణాన శరత్కాలం ముగిసింది, గడ్డిచెట్లు ఎండుతున్నాయి
ఇరవై నాలుగు వంతెనలు వెన్నెలలో ఈ రాత్రి,
ఏరీ వేణుగానాలతో స్వాగతం చెప్పే అందమైన ప్రజలు?

江南春

千里莺啼绿映江
水村山郭酒旗风
南朝四百八十寺
多少楼台烟雨中

## Spring South of the River

Orioles call for a thousand li, green's reflected in the river;
Waterside village; hillside rampart; wine; a banner in the wind.
In the time of the southern dynasties, there were four hundred and eighty temples;
How many pavilions there are now in the mist and rain.

## 9. నదికి దక్షిణాన వసంతం

బంగరు పిచ్చుకల కిచకిచలు వేయిమైళ్ల దూరం నుంచి, ఆకుపచ్చగా నది
నది పక్కన గ్రామం, కొండపక్కన కోటగోడ, మధువు, గాలిలో పతాక
దక్షిణ రాజ్యాల కాలంలో నాలుగువందల ఎనభై దేవాలయాలుండేవి
ఈ పొగమంచు, జడివానలో ఇప్పుడు ఎన్ని ఆవరణలు కానవస్తున్నాయి?



## LI SHANGYIN (813-858)
## లి షాంగ్‌యిన్

ఆఖరి టాంగ్ కవులలో ప్రసిద్ధుడైన లి షాంగ్ యిన్ కవితలలో చారిత్రక, రాజకీయ విశేషణాలుంటాయి. దొంగచాటు శృంగారాలపై వ్రాసిన కవితలు చాలా ప్రజాదరణకు నోచుకున్నాయి.

夜雨寄北

君问归期未有期
巴山夜雨涨秋池
何当共剪西窗烛
却话巴山夜雨时

**Sent North on a Rainy Night**

You ask me what time I'll return, but I cannot give a time,
The rain in the hills of Ba at night overflows the autumn pools.
When can we trim the candle together by the western window,
And talk together of the rain in the hills of Ba at night?

## 1. ఓ వర్షపు రాత్రి

నీవడిగావు ఎప్పుడు వస్తావని, నేను చెప్పలేను
‘బా’ కొండలపై రాత్రి కురిసిన వర్షం శరత్కాలపు చెరువులను నింపింది
పడమటి కిటికీ వద్ద కొవ్వొత్తిని మనిద్దరం ఎప్పుడు మలుపుదాం?
ఎప్పుడు మాట్లాడుకుందాం ‘బా’ కొండలపై రాత్రి కురిసిన వర్షం గురించి?

## 乐游原

向晚意不适
驱车登古原
夕阳无限好
只是近黄昏

### The Pleasure Plain

Towards evening my thoughts became uncomfortable,
I drove my carriage upon the ancient plain.
The setting sun is good without limit,
But only comes when yellow dusk is near.

## 2. మామూలు ఆనందం

సాయంకాలానికల్లా నా ఆలోచనలు ఇబ్బందిగా ఉంటాయి
పాత మైదానాల్లోకి నా బండిని నడుపుతాను
అస్తమయ సూర్యుడు చాలా అందంగా ఉన్నాడు
పచ్చటి మసక చీకటి కమ్ముకునేప్పుడే అతడు వస్తాడు.

来是空言去絶踪
月斜樓上五更钟
梦为远别啼难唤
书被催成墨未浓
蜡照半笼金翡翠
麝熏微度绣芙蓉
刘郎已恨蓬山远
更隔蓬山一万重

## Her Promises to Come Were Empty Words

Her promises to come were empty words, she's gone without a trace,
The moon is slanting on the tower as I hear the fifth watch bell.
In my dream we were far apart, I found it hard to call,
Hurriedly I try to write, but find the ink too thin.
The candle's radiance covers half the gold and emerald bed,
A tiny hint of musky scent remains on embroidered lotus.
Young Liu already regretted that Pengshan hill lay far away,
We two are separated by ten thousand Pengshan hills.

## 3. వస్తానని ఆమె చేసిన వాగ్దానాలు ఖాళీమాటలు

వస్తానని ఆమెచేసిన వాగ్దానాలు ఖాళీమాటలు, అదృశ్యమైంది ఆమె
అయిదవ జాము, చంద్రుడు ఏటవాలుగా వెలుగుతున్నాడు శిఖరంపై
కలలో మేం కడుదూరంగా ఉన్నాము, నేను పిలవలేకపోయాను
త్వరత్వరగా ఏదో వ్రాయబోయాను, సిరా పలచగా ఉన్నది
కొవ్వొత్తి వెలుగు సగం బంగరు మరకతాల శయ్యపై పడుతున్నది
ఎంబ్రాయిడరీ పద్మంపై నుంచి కస్తూరి సువాసన తేలివస్తున్నది
పెంగ్షాన్ కొండ ఇంకా దూరంగా ఉందని 'లియు' కంగారు పడుతున్నది
మేం విడదీయబడినాము పదివేల పెంగ్షాన్ కొండలచే.



# LI YU (937-978)
# లి యు

దక్షిణ టాంగ్ ప్రాంతపు ఆఖరి చక్రవర్తి అయిన 'లి యు' 975లో పదవీ భ్రష్టుడైనాడు. శృంగార, విరహ భావనలు, తాను కోల్పోయిన సుఖసంపదలను గురించి తన భావాలను చక్కని శైలిలో పాడటానికి అనుగుణంగా వ్రాసినాడు.

蓬莱院闭天台女
画堂昼寝人无语
抛枕翠云光
绣衣闻异香
潜来珠锁动
惊觉银屏梦
脸慢笑盈盈
相看无限情

## A Heavenly Woman's Imprisoned in the Palace (Buddhist Dancers)

A heavenly woman's imprisoned in the palace at Penglai Hill,
All are silent as she sleeps by day in the painted hall.
Her glossy hair is spread like cloud on the pillow,
Her embroidered clothes bear a wondrous fragrance.
I secretly come and slide the pearl lock back,
She's startled from her dream behind the silver screen.
Her smiling face is overflowing with bliss,
We gaze at each other with unbounded love.

## 1. రాజభవనంలో నిర్బంధించబడిన దివ్యయువతి (బౌద్ధ నర్తకి)

ఓ దివ్యకన్య పెంగ్లాయికొండ భవనంలో ఖైదు చేయబడింది.
ఆమె పగలు నిద్రపోతుంది కనుక నర్తనశాల నిశ్శబ్దంగా ఉన్నది
తలగడపై ఆమె శిరోజాలు మేఘంలా పరుచుకున్నాయి
ఆమె జరీ అల్లికల దుస్తులు అద్భుత పరిమళాలను వెదజల్లుతున్నాయి
నేను రహస్యంగా వెళ్లి ముత్యాల తాళాన్ని పక్కకు జరిపాను
పట్టుతెరల వెనక ఆమె ఉలిక్కిపడి లేచింది స్వప్నం నుంచి.
చిరునవ్వులు కురిసిన ఆమె వదనం ఆనందంతో నిండినది
హద్దులు లేని ప్రేమతో మేము ఒకరినొకరు చూసుకున్నాం.

樱花落尽阶前月
象床愁倚薰笼
远似去年今日恨还同
双鬟不整云憔悴
泪沾红抹胸
何处相思苦
纱窗醉梦中

## Beneath the Moon, Before the Steps (Gratitude for New Bounties)

Beneath the moon, before the steps, all cherry blossom has fallen,
Enwreathed in smoke, she looks sorrowful lying in bed.
She feels the same regret today as one long year ago.
Both braids like cloud in disarray, her face is wan and sallow,
The crimson corset wet from wiping tears.
But what's the reason why she suffers so?
She lies in a drunken dream before the window.

## 2. వెన్నెలలో మెట్ల ముందు

చంద్రుడికి దిగువన, మెట్లముందు ఛెర్రీపూలు పడి ఉన్నాయి
పొగతో కప్పబడినట్లు, ఆమె శయ్యపై విచారంగా పడి ఉన్నది
ఒక సంవత్సరం క్రితం ఎలా ఉన్నదో ఇప్పుడూ అలాగే దిగులుగా ఉన్నది
రెండు జడలూ మబ్బుల్లా చెల్లాచెదురుగా; ఆమె వదనం నీరసంగా పాలిపోయి ఉన్నది
కన్నీళ్లను తుడిచి తుడిచి ఆమె ఎర్రటి దుస్తులు తడిగా ఉన్నది
ఎందుకామె అంతగా దుఃఖిస్తున్నది?
కిటికీముందు ఆమె ఓ మత్తుగొలిపే స్వప్నంలో లీనమై ఉన్నది.

人生愁恨何能免
销魂独我情何限
故国梦重归
觉来双泪垂
高楼谁与上
长记秋晴望
往事已成空
还如一梦中

## How Can a Man Escape Life's Sorrow and Regret? (Midnight Song)

How can a man escape life's sorrow and regret?
What limit is there to my solitary grief?
I returned to my homeland in a dream,
As I awakened, I shed two tears.
Who now will climb up those high towers,
I remember those clear autumn scenes.
Those past events have lost their meaning,
They disappear as in a dream.

# 3. మనిషి కష్టాల జీవితం నుంచి ఎలా తప్పకోగలడు?

మనిషి ఎలా తప్పుకోగలుగుతాడు కష్టాల జీవితం నుంచి?
నా ఒంటరి దుఃఖానికి అంతమెప్పుడున్నది?
కలలో నేను నా స్వంత ఇంటికి చేరుకున్నాను,
మెలకువ వచ్చి రెండు కన్నీటిబొట్లు రాల్చాను
ఎవరెక్కగలరిప్పుడు ఆ ఎత్తైన బురుజుల్ని?
నాకు గుర్తున్నాయి ఆ శరత్కాలపు దృశ్యాలు.
గతకాలపు సంఘటనలు అర్థాన్ని కోల్పోయినాయి
కలలా అవి అదృశ్యమైనాయి.

多少泪

断脸复横颐
心事莫将和泪说
凤笙休向泪事吹
肠断更无疑

**How Many Tears (Gazing at the South)**

Criss-cross your cheeks and run across your face!
Don't try to speak when worry makes you weep,
Nor play the flute when it will bring your tears,
Or surely then your heart will break.

## 4. ఎన్ని కన్నీళ్లు (పడమటి వేపు చూస్తూ)

ఎన్ని కన్నీళ్లు నీ చెక్కిలిపై ప్రవహించాయి అడ్డదిడ్డంగా
దిగులు నిన్ను ఏడ్పిస్తున్నపుడు మాట్లాడేందుకు ప్రయత్నించకు.
నీకు కన్నీళ్లు వస్తుంటే వేణువునూదకు
లేకుంటే నీ హృదయం ముక్కలైపోతుంది.

无言独上西楼月如钩
寂寞梧桐深院锁清秋
剪不断理还乱是离愁
别是一般滋味在心头

## I Climb the Western Tower in Silence (Joy of Meeting)

I climb the western tower in silence, the moon like a sickle.
Clear autumn is locked in the deep courtyard,
where a wutong tree stands lonely.
Sorrowful parting has cut, but not severed our ties;
my mind is still wild.
Separation is just like a taste in head and heart.

## 5. మౌనంగా నేను పడమటి శిఖరాన్ని ఎక్కాను

### (కలయికలోని ఆనందం)

నేను మౌనంగా పడమటి శిఖరాన్నెక్కాను, కొడవలిలా ఉన్నాడు చంద్రుడు
రాచభవనపు ఆవరణలో శరత్కాలం బంధింపబడి ఉన్నది
అక్కడ ఓ వ్యుటాంగ్ చెట్టు ఒంటరిగా ఉన్నది
దుఃఖభరితమైన వీడ్కోలు విడదీసినది కాని, మా బంధాలను తెంచలేదు
నా మనసు ఉద్విగ్నమైనది; ఎడబాటు మనోహృదయాలనింతగా క్షోభింపజేస్తుందా?

昨夜风兼雨
帘帏飒飒秋声
烛残漏断频欹
起坐不能平
世事漫随流水
算来一梦浮声
醉乡路稳宜频到
此外不堪行

## Last Night the Wind and Rain Together Blew (Crows Crying at Night)

Last night the wind and rain together blew,
The wall-curtains rustled in their autumn song.
The candle died, the water-clock was exhausted,
I rose and sat, but could not be at peace.
Man's affairs are like the flow of floodwater,
A life is just like floating in a dream.
I should more often go drunken through the country,
For otherwise I could not bear to live.

## 6. గతరాత్రి గాలి-వాన కలిసి వీచాయి

### (రాత్రి కాకుల కేకలు)

గతరాత్రి గాలివాన కలిసి వీచినాయి
వాటి శరత్కాలపు గానానికి తెరలు ఊగినాయి
కొవ్వొత్తి ఆరిపోయింది, నీటి గడియారం నీరసపడింది
నేను లేచి కూర్చున్నాను, కాని ప్రశాంతంగా లేను
మనిషి వ్యవహారాలు వరదనీళ్లలాంటివి
జీవితం అనేది కలలో ఎగరడం లాంటిది
నగరంలో నేను సంచరించాలి మధువు మత్తులో
లేకుంటే ఈ బ్రదుకు నేనిక బతకలేను.

花 明 月 黯 笼 轻 雾

今 宵 好 向 郎 边 去
划 袜 步 香 阶
手 提 金 缕 鞋
画 堂 南 畔 见
一 晌 偎 人 颤
奴 为 出 来 难
教 君 恣 意 怜

## Light Mist Envelopes the Dim Moon (Buddhist Dancer)

Light mist envelopes the dim moon and bright flowers,
A perfect night to go to her darling's side.
In stocking soles, she treads the fragrant steps,
And carries in one hand her gold threaded shoes.
They meet by the south side of the painted hall,
And trembling fall into each other's arms.
"It's hard for me to creep out like a servant,
To teach my darling the recklessness of love."

## 7. పొగమంచు మసకబార్చింది చంద్రుడిని

### (బౌద్ధ నర్తకి)

పలుచటి పొగమంచు మసకబార్చింది చంద్రుడిని, చక్కటి పూలను
సరైన రాత్రి తన ప్రియతముడి వద్దకు చేరేందుకు
కాలికి మెత్తటిమేజోళ్లతో ఆమె సువాసనల మెట్లనెక్కినది
ఒక చేతిలో బంగరు తీగెల పాదరక్షలను పట్టుకున్నది
వాళ్లు నర్తనశాలకు దక్షిణపు వేపున కలుసుకున్నారు
ఆపాదమస్తకం కంపించగా ఒకరినొకరు కౌగిలించుకున్నారు
“ఇలా సేవకుడిలా, దొంగచాటుగా రాలేకున్నాను,
నా ప్రియతముడికి ‘ప్రేమ’లోని దుస్సాహసాన్ని తెలియబరచేందుకు”–

闲梦远
南国正芳春
船上管弦江面渌
满城飞絮轻尘
忙杀看花人
闲梦远
南国正轻秋
千里江山寒色远
芦花深处泊孤舟
笛在月明楼

## My Idle Dreams Roam Far (Gazing at the South)

My idle dreams roam far,
To the southern land where spring is fragrant.
Wind and strings play on a boat
on the river's clear surface,
The city is full of catkins flying like light dust.
People are occupied admiring the flowers.
My idle dreams roam far,
To the southern land where autumn is clear.
For a thousand li over rivers and hills
cold colors stretch far,
Deep in flowering reeds,
a solitary boat is moored.
Beneath the bright moon,
a flute plays in the tower.

## 8. నా సోమరి స్వప్నాలు దూరంగా పోతున్నాయి

### (దక్షిణం వేపు దృక్కులు)

నా సోమరి స్వప్నాలు దూరంగా పోతున్నాయి
పరిమళాల జలధారలుండే దక్షిణదేశం వేపు
నదిపై తేలియాడుతున్న పడవలో గాలి, తాళ్ల స్వరధుని.
పట్టణం నిండా ధూళిలా ఎగుర్తున్న పూలకేసరాలు.
జనులు పూల అందాలను మెచ్చుకోవడంలో మునిగిపోయున్నారు
నా సోమరి స్వప్నాలు దూరంగా పోతున్నాయి
శరత్కాలం స్పష్టంగా ఉన్న దక్షిణదేశం వేపు
పదివేల మైళ్ల దూరం నదులు, కొండలు శీతాకాలపు రంగుల్లో ఉన్నాయి
రెల్లుగడ్డి పూలు దట్టంగా ఉన్నచోట ఓ ఒంటరి పడవ ఆగి ఉన్నది
ప్రకాశవంతమైన వెన్నెలలో శిఖరం నుంచి వినవస్తున్నది వేణుగానం.

春花秋月何时了
往事知多少
小楼昨夜又东风
故国不堪回首月明中
雕栏玉砌应犹在
只是朱颜改
向君能有几多愁
恰似一江春水向东流

## Oh When Will Autumn Moon and Spring Flowers End (The Beautiful Lady Yu)

Oh when will autumn moon and spring flowers end?
How many past events I've known.
The east wind buffeted my room again last night,
I cannot bear to remember the bright moon of the old country.
The marble steps and carved balustrades must still be there,
The people's rosy cheeks are all that's changed.
How much sorrow can one man have to bear?
As much as a river of spring water flowing east.

## 9. ఎప్పుడు శరత్‌చంద్రుడు, వసంత పుష్పాలు నిష్క్రమిస్తాయో

### (అందాల యువతి 'యు')

ఓహ్, ఎప్పుడు నిష్క్రమిస్తాయో శరత్‌చంద్రుడు, వసంతపుష్పాలు?
ఎన్ని పాత ఘటనలు నాకు తెలియవు?
గతరాత్రి తూర్పుగాలి మరల నా గదిలోకి చొచ్చుకువచ్చింది.
స్వదేశపు ప్రకాశవంతమైన చంద్రుడిని గుర్తుతెచ్చుకోకుండా ఉండలేను.
చలువరాతి మెట్లు, చెక్కిన గోడలు ఇంకా అలానే ఉండి ఉంటాయి
ప్రజల గులాబీ చెక్కిళ్లలో మార్పు వచ్చి ఉంటుంది
ఎంత దుఃఖాన్ని ఓ మనిషి భరించగలడు?
బహుశా తూర్పుకు పోతున్న ప్రవాహంలోని నీరంత!

帘外雨潺潺
春意阑珊
罗衾不耐五更寒
梦里不知身是客
一晌贪欢
独自莫凭栏
无限江山
别时容易见时难
流水落花春去也
天上人间

## Outside the Curtains the Rain is Murmuring (Ripples Sifting Sand)

Outside the curtains the rain is murmuring,
And spring is waning,
Silk bedding cannot resist the fifth watch cold.
While in my dream, I forget I am a guest,
And covet pleasure!
I should not lean alone on these railings,
The land is unlimited;
It's easy to part- to meet again is hard.
Spring's gone like blossom fallen on flowing water,
My paradise too!

## 10. తెరకావలవేపు వాన గుసగుసలాడుతున్నది

### (అలలు ఇసుకను వడపోస్తున్నాయి)

తెరకావలివేపున వాన గుసగుసలాడుతున్నది, వసంతం క్షయమవుతున్నది.
అయిదవ జాము చలిని పట్టుదుప్పటి ఆపలేకున్నది
కలలో నేను మరచిపోయాను, నేనొక అతిధినని, కోరుకున్న సౌఖ్యాన్నని.
ఈ కంచె వెనక ఒంటరిగా బదకడం నేర్చుకోవాలి నేను
ఈ నేల అనంతమైనది.
విడిపోవడం తేలికే, మరల కలవడం మరింత కష్టం
వసంతం వెళ్లిపోయింది ప్రవాహంపై పడిన పూలలా, నా స్వర్గం కూడా.

东风吹水日衔山
春来长是闲
落花狼藉酒阑珊
笙歌醉梦间
珮声悄晚妆残
凭谁整翠鬟
留连光憬惜朱颜
黄昏独倚阑

## The East Wind Blows Over the Water (The Lover's Return)

The east wind blows over the water, the sun sits by the hill,
Though spring has come, the idleness persists.
Fallen blossom is scattered amid wine and tinkling pendants by the rail,
She listens to playing and singing in a drunken daze.
The pendants are now silent, her evening wear undone,
For what man's sake is she to dress her hair?
Her fair appearance too will pass as time slips by,
At dusk, she leans alone upon the railing.

## 11. ఉత్తరపుగాలి వీస్తున్నది ప్రవాహంపై

### (ప్రేమికుడి రాక)

ఉత్తరపుగాలి వీస్తున్నది ప్రవాహంపై; సూర్యుడు కూర్చున్నాడు కొండపై
వసంతం వచ్చినా బద్ధకమలానే ఉన్నది
రాలిన పూలు చెల్లాచెదురుగా ఉన్నాయి మధుపాత్రలు, కడియాల మధ్య
ఆమె గమనిస్తున్నది, మధువు మత్తులో నృత్యగానాలను
కడియాలు నిశ్శబ్దమైనాయి, ఆమె సాయందుస్తులు తీసివేయబడినాయి
ఏ మగవాడికోసం ఆమె తన శిరోజాలను అలంకరించుకోవాలి?
కాలం గడిచేకొద్దీ ఆమె అందమూ వాడిపోతుంది
మసక చీకటివేళ, ఆమె పిట్టగోడకు ఆనుకున్నది విచారంగా.

风回小院庭无绿
柳眼春相续
凭栏半日独芜言
依旧竹声新月似当年
笙歌未散樽前在
池面冰初解
烛明香暗画堂深
满鬓清霜残雪思难任

## The Wind Returns; My Little Courtyard is Green and Overgrown (The Beautiful Lady Yu)

The wind returns; my little courtyard is green and overgrown,
The willows seem to have grown again this spring.
I lean for a long time on the railings; alone, without a word,
The sound of bamboo and the new moon are just like in days gone by.
The playing and singing have not yet ceased; the wine cups remain,
The ice on top of the pool begins to melt.
Bright candles and a faint fragrance are deep in the painted hall,
It's hard to think I must allow my temples all to turn white.

## 12. గాలి తిరిగివచ్చింది, నా చిన్ని ఆవరణ ఆకుపచ్చగా ఎక్కువగా పెరిగింది

### (అందాల యువతి 'యు')

గాలి తిరిగివచ్చింది, నా చిన్ని ఆవరణ ఆకుపచ్చగా, ఎక్కువగా పెరిగింది.
ఈ వసంతకాలంలో విల్లో చెట్లుకూడ మరింతగా పెరిగాయి
ఒక్క పలుకూ లేకుండా నేను పిట్టగోడకు ఆనుకుని నిలబడ్డాను
గడచిన రోజుల్లానే ఉన్నాయి వెదురు, వెన్నెల ధ్వనులు.
నృత్యగానాలు ఆగిపోలేదు, మధుపాత్రలలాగే ఉన్నాయి
చెరువుపైని మంచు కరుగుతున్నది
నర్తనశాలలో ప్రకాశంగా వెలుగుతున్న కొవ్వొత్తులు, పలచని పరిమళాల మధ్య
నా చెక్కిళ్లు తెల్లబడతాయన్న ఆలోచన చాలా కష్టంగా ఉంది.





## MEI YAOCHEN (1002-1060)
## మి యవొఛెన్

సాంగ్ సామ్రాజ్యపు కాలంలో మి యవొఛెన్ తన జీవితంలోని ఆటుపోట్లను హృదయాల్ని కదిలించేలా తనకవితలలో చిత్రీకరించాడు. పామరభాషలో వ్రాయబడిన అతడి కవితలు హృదయాన్ని సూటిగా తాకుతాయి.

田家

鸡唱三声天欲明
安排饭碗与茶瓶
良人犹恐催耕早
自扯篷窗看晓星

## A Rural Home

The cock -crow crows three times; the sky is almost light.
Someone's lined up bowls of rice, along with flasks of tea.
Anxiously, the peasants rush to start the ploughing early,
I pull aside the willow shutter and gaze at the morning stars.

## 1. పల్లెటూరి ఇల్లు

కోడిపుంజు మూడుసార్లు కూసింది, ఆకాశం నిర్మలంగా ఉన్నది,
అన్నపుగిన్నెలు, తేనీటి పాత్రలు వరసలో అమర్చారెవరో,
రైతులు పెందలాడే పొలం దున్నడం ప్రారంభించారు
నేను విల్లో శాఖల్ని లాగి ఉదయపు తారల వేపు చూసాను.

## 悼亡 （一）

结发为夫妇
於今十七年
相看犹不足
何况是长捐
我鬢已多白
此身宁久全
終当与同穴
未死泪涟涟

## Mourning Loss

When we two first became husband and wife
Was seventeen years ago today.
We couldn't look at each other enough,
What loss could compare to this?
Already, my temples are mostly white,
I'd rather my body had finished its time.
In the end, we'll share a tomb;
Still not dead, I weep and weep.

## 2. వియోగ దుఃఖం

మనం భార్యాభర్తలమై ఇవాళ్టికి
పదిహేడేళ్లు. ఇద్దరం ఒకరినొకరు
సరిపడినంత చూసుకోలేదు
ఏ నష్టం దీనితో సరిపోలుతుంది?
నా చెంపలు ఇప్పటికే నెరిసినాయి
నా శరీరం దాని ఆయుర్దాయాన్ని పూర్తి చేసుకున్నట్లున్నది
అంతిమంగా మనం ఓ సమాధిని పంచుకుంటాం
చనిపోకముందే.

众鼠惊祭猫
自有五白猫
鼠不侵我书
今朝五白死
祭与饭与鱼
送之于中河
咒尔非尔疏
昔尔啮一鼠
衔鸣绕庭除
欲使众鼠惊
意将清我庐
一从登舟来
舟中同屋居
糗粮虽其薄
免食漏窃余
此实尔有勤
有勤胜鸡猪
世人重驱驾
谓不如马驴
已矣莫复论
为尔聊郗歔

## Sacrifice to the Cat that Scared all the Rats

When I had my Five White cat,
The rats did not invade my books.
This morning Five White died,
I sacrifice with rice and fish.
I see you off in the middle of the river,
I chant for you: I won't neglect you.
Once when you'd bitten a rat,
You took it crying round the yard.
You wanted to scare all the rats,
So as to make my cottage clean.
Since we came on board this boat,
On the boat we've shared a room.
Although the grain is dry and scarce,
I eat not fearing piss or theft.
That's because of your hard work,
Harder working than chickens or pigs.
People stress their mighty steeds,
Saying nothing's like a horse or ass.
Enough- I'm not going to argue,
But cry for you a little.

# 3. అన్ని ఎలుకలనూ భయపెట్టిన పిల్లికి అర్పణ

నా దగ్గర అయిదు తెలుపుల పిల్లి ఉన్నపుడు
ఎలుకలు నా పుస్తకాలను కొరికేవి కావు
ఈరోజున నా పిల్లి చనిపోయింది.
ఇంత అన్నం, చేపలు దానికి అర్పణ చేసాను
నది మధ్యలో నీకు వీడ్కోలు చెబుతాను
నీకోసం ప్రార్థిస్తాను, నిన్ను మరచిపోను
నీవొకసారి ఎలుకను కరిచావు
దానిని నోటబట్టుకుని తోటంతా పరిగెత్తావు
నీవు ఎలుకలను భయపెట్టి వణికించావు
అలా నా గుడిసెను శుభ్రంగా ఉంచినావు
మనం ఈ పడవలో నివసిస్తున్నప్పటినుంచీ
ఒకే గదిని పంచుకున్నాం మనం
ధాన్యం ఎండి తక్కువగా దొరుకుతున్నా
ఎలుక దొంగలను నీవు తిననివ్వలేదు,
నీవు బాగా శ్రమపడేదానివి
కోళ్లు, పందులకన్నా ఎక్కువ శ్రమించే దానిని
జనులు తమ గొప్ప గుర్రాలను కీర్తిస్తారు.
గుర్రం, గాడిదల్ని మించినవేవీ లేవంటారు
నేను వాళ్లతో వాదించను
నీకోసం ఎంతగానో దుఃఖిస్తాను.

## 怀悲

自尔归我家
未尝厌贫窭
夜终每至子
朝饭辄过午
十日九食齑
一日傥有脯
东西十八年
相与同甘苦
本期百岁恩
岂料一夕去
尚念临终时
拊我不能语
此身今虽存
竟当共为土

## Sad Remembrance

After you came back to my home,
You never complained that we were poor.
Up till midnight every night,
We had our breakfast after noon.
Nine or ten days eating pickles,
Then one day we'd have dried meat.
East and west for eighteen years,
Together we shared both bitter and sweet.
Expecting a hundred years of love,
How could I know you'd go one evening?
I still remember that last hour,
You held me, but you could not speak.
Although this body yet survives,
Finally we'll be dust together.

## 4. దుఃఖ జ్ఞాపకం

నీవు నా ఇంటికి తిరిగి వచ్చినాక
మనం పేదవాళ్లమని అనలేదు
ప్రతిరాత్రీ అర్ధరాత్రి వరకు శ్రమించాం
మన ఉదయపు ఫలహారం మధ్యాహ్నం తిన్నాం
తొమ్మిది పదిరోజులు పచ్చళ్లు
ఒకరోజు దొరికితే ఇంత మాంసం
తూర్పు పడమరల్ని పద్ధెనిమిదేళ్లు చూసాం
కలిసి తీపి చేదు పంచుకున్నాం
వందేళ్ల ప్రేమను ఆశించాం.
నేనెలా అనుకుంటాను నీవా సాయంత్రం వెళ్లిపోతావని?
నాకింకా గుర్తే ఆ ఆఖరి ఘడియ
నా చేతిని పట్టుకున్నావు గట్టిగా, మాట్లాడలేకపోయినావు
ఈ నా దేహమింకా బతికే ఉన్నది
చివరకు మనిద్దరం ధూళిగా మారి కలుస్తాం.

同谢师厚宿胥氏书斋闻鼠甚患之

灯青人已眠
饥鼠稍出穴
掀翻盘盂响
惊聒梦寐辍
唯愁几砚扑
又恐架书啮
疑儿效猫鸣
此计诚已拙

## Staying Overnight with Xie Shihou in the Xu Family Library and Being Bothered By Hearing Rats

The lamp is blue, the men are all asleep,
Hungry rats start to emerge from a hole.
The noise of tumbling cups and plates is loud,
I'm startled by the noise: my dream is ended.
I worry they'll knock the inkstone from the table,
I'm frightened that they'll gnaw the books on the shelf.
My silly boy tries to miaow like a cat:
That's a really daft idea.

## 5. క్జి షిహో తో క్జు కుటుంబపు గ్రంథాలయంలో రాత్రి ఉండి ఎలుకల గురించి ఇబ్బంది పడడం

నీలి దీపం, అందరూ నిద్రపోతున్నారు
ఎలుకలు ఆకలితో కన్నం నుంచి బయటకు వస్తున్నాయి
పళ్లేలు, పాత్రలు పడుతున్న చప్పుడు బిగ్గరగా వినవస్తున్నది
ఆ చప్పుడుకు ఉలిక్కిపడి లేచాను కలల నుండి
నా భయమల్లా అవి సిరాపాత్రను తొలగదోస్తాయేమోనని
అవి అరలోని పుస్తకాలను కొరుకుతాయేమోనన్న భయం
నా పిల్లవాడు పిల్లిలా అరవబోయినాడు.
అది నిజంగా తెలివితక్కువ ఆలోచన.

书哀

天既丧我妻
又复丧我子
两眼虽未枯
片心将欲死
雨落入地中
珠沉入海底
赴海可寻珠
掘地可见水
唯人归泉下
万古知己矣
抚膺当问谁
憔悴鉴中鬼

**Writing of My Sorrow**

Heaven's already taken my wife,
Now it's also taken my son.
My two eyes are still not dry,
My heart desires only death.
Rain falls and soaks into the earth,
A pearl sinks into the ocean's depths.
Dive in the sea and you can seek the pearl,
Dig in the earth and you can see the water.
Only people return to the source below.
For all of time. This we know.
I hold my chest; to whom now can I turn?
Emaciated, a ghost in the mirror.

## 6. నా దుఃఖం గురించి వ్రాయడం

స్వర్గం నా భార్యను తీసుకుపోయింది
ఇప్పుడు నా పిల్లవాడినీ ఎత్తుకుపోయింది
నా రెండు కళ్లూ ఇంకా పూర్తిగా ఎండిపోలేదు
నా హృదయం కోరుకుంటున్నది మృత్యువును
వాన కురిసి నేలలోకి ఇంకుతున్నది
ఒక ముత్యం సముద్రపు లోతుల్లోకి పోతున్నది
సముద్రంలోకి దూకి ముత్యాన్ని వెదుకు
నేలను తవ్వి నీటికై చూడు.
జనులు చివరకు పోతారు దిగువకు
ఎప్పటికైనా అంతే, ఇది మనకు తెలుసు
ఛాతీని పట్టుకుని నేనిప్పుడెవరివేపు తిరగను.
చిక్కి శల్యమై కానవస్తున్న ప్రతిబింబం అద్దంలో...



## OUYANG XIU (1007-1072)
## ఒయు యాంగ్ క్షియు

స్వయంకృషితో కవిగా, రాజకీయవేత్తగా, చరిత్రకారుడిగా, వ్యాసకర్తగా బహుముఖ ప్రావీణ్యం చూపిన ఒయుయాంగ్ క్షియు కవితా ప్రక్రియలైన 'షి', 'సి' రెండిటిలోనూ విశేషంగా కవితలు వ్రాసినాడు. తనను తాను ముసలి తాగుబోతుగా పిలుచుకునేవాడు.

轻舟短棹西湖好
绿水逶迤
芳草长堤
隐隐笙歌处处随

无风水面琉璃滑
不觉船移
微动涟漪
惊起沙禽掠岸飞

## A Light Boat with Short Oars (Picking Mulberries)

A light boat with short oars- West Lake is good.
A gentle curve in the green water,
Fragrant grass along the dyke,
The faint sound of pipes and song follows me everywhere.

Without a wind, the water's surface lies as smooth as glaze.
I don't notice boats passing,
Tiny movements start up ripples,
Startled birds rise from the sand and graze the bank in flight.

## 1. చిన్ని పడవ-పొట్టి తెడ్లు

### (మల్బెర్రీలు కోయడం)

చిన్ని పడవ-పొట్టి తెడ్లు, పశ్చిమ సరస్సు బాగున్నది
ఆకుపచ్చ ప్రవాహంలో మృదువైన వంపు
ఆనకట్ట పక్కన పరిమళభరిత పచ్చిక
వేణుగానం, పాటల శబ్దాలు నన్ననుసరిస్తున్నాయి ప్రతిచోటా
గాలి లేదు, నీటి ఉపరితలం అద్దంలా మెరుస్తున్నది
పడవలు వెళ్లిపోవడానిని గమనించలేదు నేను
చిన్ని కదలికలు అలల్ని పెంపొందిస్తాయి
ఉలికిపడిన పక్షులు ఇసుకపైనుంచి లేచి ఒడ్డుకు తాకుతూ ఎగిరిపోతున్నాయి.

春深雨过西湖好
百卉争妍
蝶乱蜂喧
晴日催花暖欲然

兰桡画舸悠悠去
疑是神仙
返照波间
水阔风高扬管弦

## Deep in Spring, the Rain's Passed (Picking Mulberries)

Deep in spring, the rain's passed- West Lake is good.
A hundred grasses vie in beauty,
Confusion of butterflies, clamor of bees,
The clear day hurries blossom to burst forth in the warmth.

Oars in lilies, a painted barge moving without haste.
I think I see a band of sprites-
Light reflected in the ripples,
The high wind carries music over the broad water.

## 2. వసంతకాలంలో వర్షం

### (మల్బెర్రీలు కోయడం)

వసంతకాలం మధ్యలో వర్షం, పశ్చిమ సరస్సు బాగున్నది
వంద రకాల పచ్చగడ్డి ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నవి
గందరగోళంలో సీతాకోకచిలుకలు; తేనెటీగల సందడి
పగటి వెచ్చదనం పూలను వికసించ తొందరపెడుతున్నది.

కలువల మధ్య తెడ్లు, బొమ్మల బల్లకట్లు కదుల్తున్నది మెల్లగా
నేను చూసాననుకున్నాను గాలి పిశాచాల గుంపును
అలలలో ప్రతిబింబిస్తున్నది వెలుగు
విశాల జలాలపై గాలి మోసుకుపోతున్నది సంగీతాన్ని.

画船载酒西湖好
急管繁弦
玉盏催传
稳泛平波任醉眠

行云却在行舟下
空水澄鲜
俯仰流连
疑是湖中别有天

## A Painted Boat Carrying Wine (Picking Mulberries)

A painted boat carrying wine- West Lake is good.
Urgent rhythms and pressing tunes,
A jade cup's imperious summons,
Gently floating on tranquil ripples, appointed Sleeping Drunk.

The moving clouds somehow are under the moving boat.
Empty water's clear and fresh,
Look up, look down, I linger on,
I feel as if here on this lake there is another heaven.

## 3. రంగుల బల్లకట్టు మధువును తెస్తున్నది

### (మల్బెర్రీలను కోయడం)

రంగుల బల్లకట్టుపై మధువు, పశ్చిమ సరస్సు బాగున్నది
చక్కటి లయ, ప్రశస్త రాగాలు
జేడ్ పచ్చపాత్ర పిలుస్తున్నది దర్పంగా
అలలపై తేలియాడుతున్న పడవపై నిద్రిస్తున్న తాగుబోతు

కదుల్తున్న మేఘాలు ఎలానో కదుల్తున్న పడవకింద కదుల్తున్నాయి
నీళ్లు స్వచ్ఛంగా తాజాగా ఉన్నాయి
పైకీ, కిందకు చూడు, అలాగే ఉండు.
నాకనిపిస్తుంది ఈ సరస్సులోనే ఇంకో స్వర్గముందని.

群芳过后西湖好
狼籍残红
飞絮蒙蒙
垂柳栏干尽日风

笙歌散尽游人去
始觉春空
垂下帘栊
双燕归来細雨中

## After the Fresh Blossoms Have Gone (Picking Mulberries)

After the fresh blossoms have gone- West Lake is good.
Tattered scraps of remnant red,
Mist of cotton catkins flying,
Weeping willow by the railing in the wind and sun.

Pipes and song scatter and cease, visitors depart.
I start to feel that spring is empty,
Let the curtain fall back down,
A pair of swallows going home through the drizzly rain.

## 4. పూలు నిష్క్రమించినాక

### (మల్బెర్రీలను కోయడం)

తాజాపూలు నిష్క్రమించినాక, పశ్చిమ సరస్సు బాగున్నది
నలిగిన పూలరేకలు ఎర్రని శిథిలాలైనవి
పత్తి దారాలు పొగమంచులా ఎగుర్తున్నవి
గాలి, ఎండలో విల్లోచెట్టు పిట్టగోడ పక్కన విలపిస్తున్నది.

వేణుగానం, పాటలు చెల్లాచెదురై ఆగిపోయినాయి; అతిథులు వెళ్లిపోయారు
వసంతం శూన్యంగా కనిపించింది నాకు
తెర మూతబడనీ
ఒక స్వాలో పక్షుల జంట వానలో ఇంటికిపోతున్నది.

何人解赏西湖好
佳景无时
飞盖相追
贪向花间醉玉卮

谁知闲凭阑干处
芳草斜晖
水远烟微
一点沧洲白鹭飞

## Who Can Explain Why We Love It (Picking Mulberries)

Who can explain why we love it- West Lake is good.
The beautiful scene is without time,
Flying canopies chase each other,
Greedy to be among the flowers, drunk, with a jade cup.

Who can know I'm idle here, leaning on the rail.
Fragrant grass in slanting rays,
Fine mist on distant water,
One white egret flying from the Immortal Isle.

## 5. ఎందుకు దానిని ప్రేమిస్తున్నామో ఎవరు చెప్పగలరు?

### (మల్బెర్రీలను కోయడం)

ఎందుకు దానిని ప్రేమిస్తున్నామో ఎవరు చెప్పగలరు? పశ్చిమ సరస్సు బాగున్నది
కాలంతో నిమిత్తం లేని సుందర దృశ్యం
ఎగుర్తున్న పందిర్లు ఒకదానినొకటి వెంటాడుతున్నవి
పూలమధ్య పరిమళించాలన్న ఆశతో, మధువు తాగాను జేడ్ కప్పులనిండా

ఎవరికి తెలుసు నేనిక్కడ సోమరిగా ఉన్నానని, పిట్టగోడకు ఆనుకుని
పరిమళభరితమైన పచ్చికపై ఏటవాలు కిరణాలు
సుదూర జలాలపై చక్కని పొగమంచు
ఒక తెల్లటి కొంగ ఎగుర్తున్నది శాశ్వత ద్వీపం నుండి.

清明上巳西湖好
满目繁华
争道谁家
绿柳朱轮走钿车

游人日暮相将去
醒醉喧哗
路转堤斜
直到城头总是花

## On the Pure Brightness Festival (Picking Mulberries)

On the Pure Brightness festival- West Lake is good.
Everywhere flowers abound,
Why does anyone need to speak?
Green willows and red wheels of decorated carriages passing.

As sun sets the visitors start to move off together.
Drunk or sober, making a noise,
The road bends, the dyke slants,
All the way to the city gate, everything is flowers.

## 6. దీపాల పండుగ రోజున

### (మల్బెర్రీలను కోయడం)

దీపాల పండగ రోజున, పశ్చిమ సరస్సు బాగున్నది
ఎక్కడ చూసినా పూలవికాసమే
ఎవరైనా ఎందుకు మాట్లాడాలనుకుంటారు?
ఆకుపచ్చని విల్లోలు, ఎర్రటి చక్రాలున్న బళ్లు వెళ్తున్నాయిటుగా

సూర్యాస్తమయ సమయంలో అతిధులు కదిలారు మూకుమ్మడిగా
తాగి కొందరు, తాగక మరికొందరు ధ్వనిస్తున్నారు
దారి వంపుగా, ఆనకట్ట ఏటవాలుగా ఉన్నది
నగర ద్వారం వరకు ఎక్కడ చూసినా పూలతో నిండి ఉన్నది.

荷花开后西湖好
载酒来时
不用旌旗
前后红幢绿盖随

画船撑入花深处
香泛金卮
烟雨微微
一片笙歌醉里归

**After the Lotus Flowers Have Opened (Picking Mulberries)**

After the lotus flowers have opened- West Lake is good.
Come for a while and bring some wine,
There's no need for flags and pennants,
Before and behind, red curtains and green canopies follow.

The painted boat is punted in to where the flowers are thick.
Fragrance floats round golden cups,
Mist and rain are so, so fine,
In a snatch of pipes and song I drunkenly return.

## 7. తామరపూలు వికసించినాక

**(మల్బెర్రీలను కోయడం)**

తామరపూలు వికసించినాక, పడమటి సరస్సు బాగున్నది
కాసేపు ఇటురా, వచ్చేప్పుడు కాస్త సారాయి తీసుకురా!
పతాకల, రాజచిహ్నాల అవసరం లేదు
ముందు వెనక ఎర్రతెరలు, ఆకుపచ్చ ఛత్రాలు అనుసరిస్తుండగా.

రంగుల పడవ పూలెక్కువగా ఉన్నచోటుకు మళ్లించబడింది
స్వర్ణపాత్రల చుట్టూరా సువాసనలు వ్యాపించినవి
పొగమంచు, వానలు అందంగా ఉన్నవి
వేణుగానం, పాటల మధ్య మత్తెక్కి నేను ఇంటికి మరలాను.

天容水色西湖好
云物俱鲜
鸥鹭闲眠
应惯寻常听管弦

风清月白偏宜夜
一片琼田
谁羡骖鸾
人在舟中便是仙

## Heaven's Aspect, the Water's Color (Picking Mulberries)

Heaven's aspect, the water's color- West Lake is good.
Creatures in the clouds all fresh,
Gulls and egrets idly sleep,
I follow my habit as of old, listen to pipes and strings.

The wind is clear, the moon is white, the night is almost perfect.
One piece of beautiful land,
Who would crave a steed or phoenix?
One man on his boat is just like an immortal.

## 8. స్వర్గపు అంశ నీటిరంగు

### (మల్బెర్రీలను కోయడం)

స్వర్గపు అంశ నీటిరంగు, పశ్చిమ సరస్సు బాగున్నది
మబ్బులలోని పక్షులన్నీ అందంగా ఉన్నాయి
గల్ పక్షులు, కొంగలు సోమరిగా నిద్రిస్తున్నాయి
నా పాత పద్ధతి నాది, వేణువు వీణలను వింటూ.

గాలి స్వచ్ఛంగా, చంద్రుడు తెల్లగా, రాత్రి చక్కగా ఉన్నవి.
ఒక సుందరమైన ప్రదేశం ఇది.
ఇప్పుడు అశ్వం, ఫీనిక్సుల ప్రసక్తి ఏమున్నది?
పడవపై ఉన్న వ్యక్తి శాశ్వతుడిలా కానవస్తున్నాడు.

残霞夕照西湖好
花坞苹汀
十顷波平
野岸无人舟自横

西南月上浮云散
轩槛凉生
莲芰香清
水面风来酒面醒

## Scraps of Cloud in Rosy Dusk (Picking Mulberries)

Scraps of cloud in rosy dusk- West Lake is good.
Flowers on the bank, duckweed on sand,
A hundred acres of peaceful ripples,
On the overgrown bank, no man- just the stroke of a boat.

South-west, across the moon, scattered clouds are drifting.
Cool rises at the terrace rail,
Lotus flowers' scent is clear,
Wind from the water's face makes the wine face sober.

## 9. గులాబీ సంధ్యలో మేఘ శకలాలు

### (మల్బెర్రీలను కోయడం)

గులాబి సంధ్యలో మేఘశకలాలు, పశ్చిమ సరస్సు బాగున్నది
ఒడ్డున పుష్పాలు, ఇసుకలో డక్‌వీడ్ మొక్కలు
వంద ఎకరాల ప్రశాంత తరంగాలు
బాగా పెరిగిన తీరాన– మనుషులు లేరు – పడవ శబ్దం తప్ప

నైఋతి మూలన చంద్రుడు, మబ్బులు కదుల్తున్నవి
మేడపైన పిట్టగోడవద్ద చలి ఎక్కువవుతున్నది
తామరపూల సువాసనలు చక్కగా ఉన్నవి
నీటిపైనుంచి వీస్తున్న గాలి తాగుబోతు ముఖాన్ని తాజాగా ఉంచుతున్నది.

平生为爱西湖好
来拥朱轮
富贵浮云
俯仰流年二十春

归来恰似辽东鹤
城郭人民
触目皆新
谁识当年旧主人

## All My Life, I Have Loved It (Picking Mulberries)

All my life, I have loved it- West Lake is good.
A crowd around the red wheels,
Riches and honours are floating clouds,
Look down, look up, the years flow on, twenty springs have passed.

Now returned, I look like a crane from the distant east.
The people around the city walls,
All are new that meet the eye,
Who can remember their governor from those olden days?

## 10. నా జీవితమంతా దానిని ప్రేమించాను

### (మల్బెర్రీలను కోయడం)

నా జీవితమంతా దానిని ప్రేమించాను, పశ్చిమ సరస్సు బాగున్నది
ఎర్ర చక్రాల చుట్టూరా జనం
ధనం, గౌరవాలు తేలే మబ్బులు
కిందికి చూడు, పైకి చూడు, ఏళ్లు గడుస్తున్నాయి, ఇరవై వసంతాలైనాయి

ఇప్పుడు తిరిగివచ్చాను, సుదూరపు తూర్పు నుంచి వచ్చిన కొంగలా
కోటగోడల చుట్టూరా జనం
కంటికి కనపడ్తున్న వాళ్లందరూ కొత్తవాళ్లే
పాతరోజులనాటి గవర్నరును ఎవరు గుర్తుపట్టగలరు?





# SU SHI (1037-1101)
# సుషి

సాంగ్ సామ్రాజ్యకాలంలో చక్కటి కవితలు వ్రాసిన కవి, చిత్రకారుడు, రాజకీయవేత్త సు షి. జీవితంలోని ఆనంద, దుఃఖపు అనుభవాల్ని కవిత్వీకరించి ప్రసిద్ధుడైనాడు.

十年生死两茫茫
不思量自难忘
千里孤坟无处话凄凉
纵使相逢应不识
尘满面鬓如霜

夜来幽梦忽还乡
小轩窗正梳妆
相顾无言唯有泪千行
料得年年肠断处
明月夜短松冈

## Dreaming of My Deceased Wife on the Night of the 20th Day of the First Month

Ten boundless years now separate the living and the dead,
I have not often thought of her, but neither can I forget.
Her lonely grave is a thousand li distant, I can't say where my wife lies cold.
We could not recognize each other even if we met again,
My face is all but covered with dust, my temples glazed with frost.
In deepest night, a sudden dream returns me to my homeland,
She sits before a little window, and sorts her dress and make-up.
We look at each other without a word, a thousand lines of tears.
Must it be that every year I'll think of that heart-breaking place,
Where the moon shines brightly in the night, and bare pines guard the tomb.

# 1. మొదటినెల ఇరవై రోజున కలగనడం చనిపోయిన భార్య గురించి

పదేళ్లు గడిచాయి సజీవులను చనిపోయిన వారిని విడదీసి–
తరచుగా ఆమె గురించి ఆలోచించలేదు, అలా అని మరచిపోనూలేదు.
ఆమె ఒంటరి సమాధి వేయిమైళ్లదూరంలో ఉన్నది, శీతలంగా ఆమె
ఎక్కడ ఉన్నదో నాకు తెలీదు
మరల కలిసినా ఒకరినొకరు గుర్తుపట్టలేం
నా ముఖం నిండా దుమ్ము, చెంపలమీద తెల్లటిమంచు

అర్ధరాత్రి నన్నొక స్వప్నం మా ఊరికి తీసుకుపోయింది
చిన్ని కిటికీ వద్ద కూర్చుని ఆమె తన దుస్తులను, ముఖాన్ని తీర్చిదిద్దుకుంటున్నది.
మాటలు లేకుండా ఒకరినొకరు చూసుకున్నాం, వేయి వరుసల కన్నీళ్లతో
ప్రతి సంవత్సరం గుండెల్ని పగలుగొట్టే ఆ చోటును గుర్తుకు తెచ్చుకోవాలని
ఎక్కడైతే చంద్రుడు ప్రకాశిస్తున్నాడో మిక్కిలిగా, అక్కడ పైన్‌చెట్లు
కాపలా కాస్తున్నాయి ఆమె సమాధిని.

寂寂东坡一病翁

白须萧散满霜风

小儿误喜朱颜在

一笑那知是酒红

## Impromptu Verse

A lonely sick old man on eastern slope,
My frosty hair blows loosely in the wind.
My son, mistaken, is pleased by my ruddy face,
I smile: I know it's alcoholic red.

## 2. ఆశు కవిత-1

ఓ ఒంటరివృద్ధుడు తూర్పు వేపు తిరిగి ఉన్నాడు
నా శీతల శిరోజాలు గాలిలో వదులుగా ఊగుతున్నవి
నా ఎర్రబడిన ముఖాన్ని చూసి నా కుమారుడు ఆనందపడినాడు
నేను చిరునవ్వు నవ్వాను, నాకు తెలుసు ఆ ఎరుపు మధువు ప్రభావమని.

白头萧散满霜风
小阁藤床寄病容
报道先生春睡美
道人轻打五更钟

## Impromptu Verse

My frosty hair blows loosely in the wind,
In this small pavilion, I lie sick on a rattan bed.
The doctor's reported my beautiful sleep this spring,
The Taoist rings the fifth watch bell with care.

## 3. ఆశు కవిత-2

నా శీతల శిరోజాలు గాలిలో వదులుగా ఊగుతున్నాయి
ఈ చిన్ని భవనంలో నేను మంచంపట్టి ఉన్నాను
ఈ వసంతకాలం నాకు మంచినిద్ర పడుతుందని వైద్యుడన్నాడు
తావొయిస్టు అయిదవజాము గంటను మెల్లగా కొడుతున్నాడు.

中秋月

暮云收尽溢清寒
银汉无声转玉盘
此生此夜不长好
明年明月何处看

## Mid-Autumn Moon

The sunset clouds are gathered far away, it's clear and cold,
The Milky Way is silent, I turn to the jade plate.
The goodness of this life and of this night will not last for long,
Next year where will I watch the bright moon?

## 4. శరత్కాలపు చంద్రుడు

సూర్యాస్తమయమేఘాలు సుదూరంగా; ఇక్కడ శీతలంగా ఉన్నది
పాలపుంత నిశ్శబ్దంగా ఉన్నది, నేను జేడ్–పచ్చపళ్లెం వేపు తిరిగాను
ఈ జీవితం, ఈ రాత్రి మంచితనం శాశ్వతంగా ఉండబోవు
వచ్చే ఏడాది నేనెక్కడ చూస్తానొ ఇంత ప్రకాశవంతమైన చంద్రుడిని?

守岁

欲知垂尽岁
有似赴壑蛇
修鳞半已没
去意谁能遮
况欲系其尾
虽勤知奈何
儿童强不睡
相守夜讙哗
晨鸡且勿唱
更鼓畏添挝
坐久灯烬落
起看北斗斜
明年岂天年
心事恐蹉跎
努力尽今夕
少年犹可夸

## New Year's Watch

Soon now, we'll mark the year's end
that approaches,
It's like a snake that crawls into a hole.
Already half its scaly length is hidden,
What man can stop us losing the last trace?
And even if we want to tie its tail,
No matter how we try, we can't succeed.
The children make all effort not to sleep,
We laugh together, watching through the night.
The cockerels should not cry the dawn for now,
The drums as well should give the hour respect.
We sat so long the lamp's burnt down to ash,
I rise and see the Plough is slanting north.
Next year, perhaps, my span of years could end,
My fear is that I've just been marking time.
So exert ourselves to the utmost here tonight,
I still admire the exuberance of our youth!

# 5. నూతన సంవత్సరం

ఇప్పుడు మనం సంవత్సరాంతాన్ని గుర్తుపెట్టుకుందాం.
ఇది బొరియలోకి పోతున్న పాము లాంటిది
ఇప్పటికే సగం లోపలికి పోయింది
ఏ మనిషి ఆపగలడు మన ఆనవాళ్లను పోగొట్టుకునేప్పుడు?
దాని తోకను కట్టేద్దామని ప్రయత్నించినా,
ఏమి చేసినా, మనం సఫలీకృతులం కాలేము
పిల్లలు నిద్రపోకుండా ఉండడానికి ప్రయత్నిస్తున్నారు
మేం పగలబడి నవ్వుకున్నాం, రాత్రిలోకి చూస్తూ
ఇప్పుడే కోడిపుంజులు కూయకూడదు
ప్రభాత ఢక్కల శబ్దం కూడా వినరావద్దు
దీపం వత్తి మాడి మసి అయ్యేంతవరకూ అలాగే కూర్చున్నాము
నేను లేచి చూసాను నాగలి ఉత్తరంవేపు వాలడం.
వచ్చే ఏడాదికి నా ఆయుర్దాయం ముగుస్తుందేమో
నా భయమల్లా ఇప్పుడిప్పుడే కాలాన్ని గుర్తిస్తున్నాను
ఈ రాత్రికి బాగా కష్టపడాలి మనం
మీ యవ్వనపు పొంగును మెచ్చుకుంటాను నేను.

井底微阳回未回
萧萧寒雨湿枯荄
何人更似苏夫子
不是花时肯独来

## Visiting the Temple of Auspicious Fortune Alone on Winter Solstice

Deep at the bottom of the well no warmth has yet returned,
The rain which sighs and feels so cold has dampened withered roots.
What sort of man at such a time would come to visit the teacher?
As this is not a time for flowers, I find I've come alone.

## 6. అదృష్ట దేవాలయాన్ని శీతాకాలపు విష్వక్కులో సందర్శించడం

బావి అడుగు భాగంలోకింకా రాలేదు వెచ్చదనం
నిట్టూరుస్తూ చల్లని వాన ఎండిన చెట్టువేళ్లను తడుపుతున్నది
అటువంటి సమయంలో గురువును దర్శించడానికి వచ్చేదెటువంటివాడు?
ఇది పూల ఋతువు కాదు, నేను ఒంటరిగా వచ్చానని గ్రహించాను.

蚕欲老
麦半黄
前山后山雨浪浪
农夫辍耒
女废筐
白衣仙人在高堂

## Visiting the Temple of the God of Mercy on a Rainy Day

The silkworms grow old,
The wheat half yellow,
The rain falls unrestrained about the mountain.
The farmers cannot work the land,
Nor women gather mulberry,
The Immortals sit high in white robes in the hall.

## 7. కరుణామూర్తి దేవాలయాన్ని వర్షపురోజున సందర్శించడం

పట్టుపురుగు పెద్దదవుతున్నది
గోధుమలు సగం పసుపుగా ఉన్నాయి
ఎడతెరిపి లేకుండా వాన కొండలపై కురుస్తున్నది
రైతులు పొలాల్లో పనిచేయలేకపోతున్నారు
ఏ మహిళా మల్బెర్రీలను పోగుచేయడం లేదు
ధవళవస్త్రధారులై అమరులు సభలో కూర్చున్నారు.

黑云翻墨未遮山
白雨跳珠乱入船
卷地风来忽吹散
望湖楼下水如天

## Written While Drunk in Lake-View Pavilion on the 27th Day of the Sixth Month

The inky clouds fly in, but do not hide the hills,
As random drops of white rain leap into the boats.
A sudden wind arrives and sweeps across the earth,
Below I see the lake a mirror of the sky.

## 8. ఆరవనెల ఇరవై ఏడవ తేదీన సరస్సు దగ్గర భవనంలో మధువు మత్తులో వ్రాసినది

నల్లని సిరా మబ్బులు వస్తున్నవికాని కొండలను దాచడంలేదు
అక్కడక్కడా వాన తుంపరలు పడవలలో పడుతున్నాయి
అకస్మాత్తుగా వచ్చిన గాలి నేలను ఊడ్చేసింది
దిగువన నేను చూస్తున్నాను ఆకాశానికి అద్దం పడుతున్న సరస్సును.

# ఇతర కవులు

## 1. చావో చావో

步出夏门行观沧海

东临碣石
以观沧海
水何澹澹
山岛竦峙
树木丛生
百草丰茂
秋风萧瑟
洪波涌起
日月之行
若出其中
星汉灿烂
若出其里
幸甚至哉
歌以咏志

**Walking from Xiamen and Looking at the Blue Sea**

East of Jieshi mountain, I gaze at the blue sea.
The water dances so gently,
the mountain island towers.
Trees here grow thick, a hundred grasses are lush.
The autumn wind soughs, great waves rise up.
The path of the sun and moon,
seems to come from within.
The splendid Milky Way, seems to come from inside.
Oh, I am so lucky, to be singing my song!

## క్జియామెన్ నుంచి నడుస్తూ నీలిసముద్రం వేపు చూడడం

జీషి పర్వతానికి తూర్పున, నేను నీలి సముద్రం వేపు చూసాను
నీళ్లు నృత్యం చేస్తున్నాయి మనోహరంగా, పర్వతాల ద్వీపమున్నది ఉన్నతంగా
దట్టంగా చెట్లు, వందలాది రకాల చక్కనైన పచ్చికలు
శరత్కాలపు గాలి హాయిగా వీస్తున్నది, అలలు ఉప్పొంగుతున్నాయి
సూర్యచంద్రుల దారులు లోపలినుంచి వస్తున్నట్లున్నవి
అద్భుతమైన పాలపుంత కూడా అక్కడి నుంచే వస్తున్నట్లు కనిపిస్తున్నది
నేనెంతో అదృష్టవంతుడిని, నా పాటను గానం చేస్తున్నందుకు.

# 2. చావో ఝి

七步诗

煮豆燃豆萁
豆在釜中泣
本是同根生
相煎何太急

## Seven Pace Song

Boiling beans burns the beanstalk,
Beans inside the pan cry:
We're both grown from one root,
Why so fast to boil each other?

## ఏడడుగుల పాట

చిక్కుళ్లను ఉడకపెట్టేందుకు ఎండు చిక్కుడు కర్రలు
కుండలోని చిక్కుళ్లు కుతకుతలాడుతూ అరిచాయి
మనమిద్దరం ఒకే వేరు నుంచి పెరిగాము
ఎందుకు నీవు నన్నిలా ఉడకపెడ్తున్నావు?

# 3. కుయి హావో

黄 鶴 楼

昔 人 已 乘 黄 鶴 去
此 地 空 余 黄 鶴 楼
黄 鶴 一 去 不 复 返
白 云 千 在 空 悠 悠
晴 川 历 历 汉 阳 树
芳 草 萋 萋 鸚 鵡 洲
日 暮 乡 关 何 处 是
咽 波 江 上 使 人 愁

## Yellow Crane Tower

The yellow crane has long since gone away,
All that here remains is yellow crane tower.
The yellow crane once gone does not return,
White clouds drift slowly for a thousand years.
The river is clear in Hanyang by the trees,
And fragrant grass grows thick on parrot isle.
In this dusk, I don't know where my homeland lies,
The river's mist-covered waters bring me sorrow.

## పసుపు కొంగ శిఖరం

పసుపు కొంగ ఎప్పుడో వెళ్లిపోయింది
మిగిలిందల్లా పసుపు కొంగ శిఖరమే
ఒకసారి వెళ్లిన కొంగ మరల తిరిగిరాలేదు
తెల్లటిమబ్బులు వేయేళ్లు నెమ్మదిగా కదులుతున్నాయి
చెట్లపక్కన హన్‌యాంగ్ నది స్వచ్ఛంగా ఉన్నది
చిలకల ద్వీపంలో గడ్డి పరిమళభరితంగా ఉన్నది
ఈ చీకటిలో నేను గుర్తించలేను మా ఊరు ఎక్కడ ఉన్నదో
పొగమంచు కమ్మిన నదీజలాలు నాకు దుఃఖాన్ని కలిగిస్తాయి.

# 4. షాంగ్ గన్

君不来

远路东西欲问谁
寒来无处寄寒衣
去时初种庭前树
树已胜巢人未归

**You Do Not Come**

The road is long, and east or west, I have no-one to ask,
The cold has come, but I've not place to send your cold weather clothes.
When you left, we'd just planted the tree before the hall,
The tree already bears a nest, the person's not returned.

## నీవు రాలేదు

దారి దీర్ఘమైనది, తూర్పు పడమరలలో, అడగడానికి ఎవ్వరూలేరు
చలికాలం వచ్చింది, నీకు వెచ్చటి దుస్తులు పంపే వీలులేదు
నీవు వెళ్లేప్పటికి మనం ఆవరణంలో ఒక మొక్కను నాటినాము
చెట్టుమీద ఒక గూడు ఉన్నదిప్పుడు, కాని, వెళ్లిన మనిషి రాలేదు.

# 5. గావో క్వి

寻胡隐君

渡水复渡水
看花还看花
春风江上路
不觉到君家

## Looking for Hermit Hu

I pass over water, and pass over water again,
I look at the flowers, and look at the flowers again.
Travelling the river, there's a spring breeze,
Before I am aware, I reach your home.

## హ్యు సాధువు కోసం వెదకడం

నీళ్లపై ప్రయాణించాను, మరల ప్రయాణించాను
పూలవేపు చూసాను, మరల చూసాను
నదిపై ప్రయాణిస్తున్నాను వసంత సమీరంలో
నాకు తెలియకముందే నీ ఇంటికి చేరుకున్నాను.

# 6. లి గొయు

乡思

人言落日是天涯
望极天涯不见家
已恨碧山相阻隔
碧山还被暮云遮

**Homesickness**

People say the setting sun marks the edge of the sky,
I look towards the edge of the sky, but cannot see my home.
Now I hate the blue mountain which parts us from each other,
The blue mountain still is covered by evening cloud.

## ఇంటి బెంగ

అస్తమయ సూర్యుడున్న ప్రదేశం ఆకాశపు అంచు అని కొందరంటారు
నేను ఆకాశపు అంచువేపు చూసాను, నా ఇల్లు కానరాలేదు
మమ్మల్ని వేరుచేసిన నీలికొండలంటే నాకు ద్వేషం
ఆ నీలికొండలింకా సాయంకాలపు మేఘాలపై కప్పబడిఉన్నవి.

# 7. లి క్వియావో

中秋夜

圓魄上寒空
皆言四海同
安知千里外
不有雨兼风

## a. Mid-Autumn Night

The round soul's climbing into the cold void,
They say it is the same in all four seas.
How can one know a thousand miles away,
If they do not have rain and wind?

## ఎ. మధ్య శరత్కాలపు రాత్రి

శీతల శూన్యంలోకి ఆత్మ నిష్క్రమిస్తున్నది
నాలుగు సముద్రాలలోనూ అంతేనని అనుకుంటారు
అది వేయి మైళ్లదూరమని ఎవరికి తెలుసు?
గాలి, వర్షం అంతదూరం నుంచి రాకపోతే!

风

解落三秋叶
能开二月花
过江千尺浪
入竹万竿斜

## b. Wind

In the third month of autumn it blows down the leaves,
It can open up the second month's flowers.
On the river, waves of a thousand feet,
Among the bamboo, ten thousand dry and slanting.

## బి. గాలి

శరత్కాలపు మూడోనెల ఆకుల్ని రాల్చివేస్తుంది
రెండవనెల పూలను వికసింపచేస్తుంది
నదిపై వేయి అడుగుల అలలు
వెదురుతోపులలో పదివేలు ఎండి, వంగినాయి గాలికి

# 8. లుయొ బిన్ వాంగ్

在军登城楼

城上风威冷
江中水气寒
戎衣何日定
歌舞入长安

## a. In the Army Camp, Climbing a Gate Tower

Atop the wall, the wind is strong and chill;
On the river, the water vapor's cold.
What day will these soldiers' uniforms
Singing and dancing enter Chang'an?

## ఎ. సైనిక శిబిరంలో ద్వారపు బురుజునెక్కడం

గోడపై గాలి తీవ్రంగా చల్లగా వణికిస్తున్నది
నదిపై నీటి ఆవిరి శీతలంగా ఉన్నది
ఏరోజున ఈ సైనిక దుస్తులు,
ఆడి పాడతాయి ఛాంగాన్‌లో ప్రవేశించి?

## 咏鹅

鹅鹅鹅
曲项向天歌
白毛浮绿水
红掌拨清波

## Ode to the Goose

Goose, goose, goose,
You bend your neck towards the sky and sing.
Your white feathers float on the emerald water,
Your red feet push the clear waves.

## బి. బాతుకు శ్రద్ధాంజలి గీతం

బాతూ, బాతూ, బాతూ
నీవు తల పైకెత్తి నింగివేపు చూస్తూ గానం చేస్తావు
మరకతపు ఆకుపచ్చ నీటిలో నీ తెల్లటి ఈకలు తేలుతున్నాయి
నీ ఎర్రటి పాదాలు స్వచ్ఛజలాలను ముందుకు నెట్టున్నాయి.

# 9. వెన్ టింగ్ జున్

商山早行

晨起动征铎
客行悲故乡
鸡声茅店月
人迹板桥霜
槲叶落山路
枳花明驿墙
因思杜陵梦
凫雁满回塘

**Travelling Early to Shangshan**

In the morning, he starts to move at the journey bell,
He travels, thinking sorrowfully of his home.
A cock crows; a thatched cottage; the moon;
On the planks of the bridge, his footsteps mark the frost.
Mongolian oak leaves fall on the mountain road,
Citron blossom's bright by the post house wall.
Still his thoughts are of his dream of Duling,
The pond full of geese and wild ducks.

## షాంగ్‌షాన్‌కు పెందలాడే వెళ్లడం

ఉదయాననే అతడు ప్రయాణపు గంట మోగించాడు
ఇంటిమీద దిగులుతోనే అతడు ప్రయాణిస్తున్నాడు
కోడి కూసింది, మామూలు గుడిసె, చంద్రుడు
వంతెన చెక్కలపై మంచులో అతడి పదముద్రలు
మంగొలియన్ ఓక్ ఆకులు కొండదారిపై
ఇంటి గోడకావల నిమ్మచెట్ల పూలవాసన
అయినా అతడి ఆలోచనలన్నీ తన డ్యులింగ్ స్వప్నం గురించే
సరస్సు నిండా బాతులు, అడవి బాతులు.

# 10. యుయి ఫు

雨后

雨后树林润
松间月惊心
笑而思故园
异客在异乡

## a. After Rain

After rain, the forest's sleek,
Between the pines, the moon startles my heart.
I smile and think of home,
A foreign guest in a foreign land.

## వర్షం తరువాత

వర్షం తరువాత అడవి నాజూకుగా ఉన్నది
పైన్‌వృక్షాల మధ్య చంద్రుడు నా హృదయాన్ని ఉలికిపడేట్లు చేస్తున్నాడు
చిరునవ్వు నవ్వి, ఇంటి గురించి ఆలోచించాను
నేను ఓ పరాయిదేశపు అతిథిని, పరాయిదేశంలో.

日兼雨

今晓日兼雨
土芳当脚脏
故乡隔天末
异客应爽心

## b. Sun and Rain

This morning there was sun and rain,
The earth is fragrant, but my feet are dirty.
My home's beyond the edge of the clouds,
The foreigner should have a happy heart.

## బి. ఎండా వానా

ఉదయం ఎండా-వానా ఉన్నది
నేల పరిమళభరితమే, కాని, నా పాదాలకు బురద
నా ఇల్లు మబ్బుల అంచులకావల ఉన్నది
పరాయి దేశస్థుడికి ఆనందహృదయం అవసరం.

# 11 జానపద గీతాలు

长歌行

青青园中葵
朝露待日晞
阳春布德泽
万物生光辉
常恐秋节至
焜黄华叶衰
百川东到海
何时复西归
少壮不努力
老大徒伤悲

## a. Han Dynasty Song

Sunflowers in the field are purest green,
The morning dew waits for the sun to dry it.
The warm spring spreads around its favors,
Ten thousand things are growing in the radiance.
I often fear that autumn's season will come,
Flowers and leaves will yellow and wither and wane.
The hundred rivers flow east towards the sea,
When will they come back to the west again?
If the young and vigorous do not work hard,
In old age, they will be sorry in vain.

## ఎ. హాన్ సామ్రాజ్యకాలపు పాట

ఆకుపచ్చగా ఉన్నాయి సూర్యకాంతి పూమొగ్గలు
పొగమంచు ఎదురుచూస్తున్నది ఎండ కౌగిలికోసం
వెచ్చని జలధార సువాసనలను వ్యాపింపజేస్తున్నది
పదివేల విషయాలు వృద్ధి చెంది వికసిస్తున్నవి
నాకు తరచుగా భయం శరత్కాలం వస్తున్నదేమోనని
పూలూ ఆకులూ పచ్చబడి ఎండి రాలిపోతాయని
వంద నదులు తూర్పుకు సముద్రం దిశగా ప్రవహిస్తున్నవి
మరల పశ్చిమానికవి ఎప్పుడు వచ్చేను?
యువకులు, శక్తివంతులు కష్టించి పనిచేయకపోతే
వృద్ధాప్యంలో దుఃఖమే మిగిలేను.

江南

江南可采莲
莲叶何田田
鱼戏莲叶间
鱼戏莲叶东
鱼戏莲叶西
鱼戏莲叶南
鱼戏莲叶北

## b. Han Dynasty: South of the River

South of the river, you can pick lotuses,
How like a field are the lotus leaves!
Fish play in the lotus leaves:
Fish play east of the lotus leaves,
Fish play west of the lotus leaves,
Fish play south of the lotus leaves,
Fish play north of the lotus leaves.

## బి. హాన్ సామ్రాజ్యకాలపు పాట- నదికి దక్షిణాన

నదికి దక్షిణాన నీవు ఏరుకోవచ్చు తామరపూలను
తామరాకులు కనిపిస్తున్నాయి ఆకుపచ్చని పొలంలా కలిసి
ఆకుల మధ్య ఆడుకుంటున్నాయి అనేక చేపలు
చేపలు ఆడుకుంటున్నాయి తూర్పున తామరాకులలో
చేపలు ఆడుకుంటున్నాయి పడమట తామరాకులలో
చేపలు ఆడుకుంటున్నాయి దక్షిణాన తామరాకులలో
చేపలు ఆడుకుంటున్నాయి ఉత్తరాన తామరాకులలో

子夜四时歌：春歌

春风动春心
流目瞩山林
山林多奇采
阳鸟吐清音

## c. Southern Dynasties: Midnight Song of the Seasons: Spring Song

The spring wind moves a spring heart,
My eye flows to gaze at the mountain forest.
The mountain forest's extraordinarily beautiful,
The bright spring birds are pouring out clear sound.

## సి. దక్షిణ సామ్రాజ్యాలు; అర్ధరాత్రిపాట; వసంతగానం

### వసంతగానం

వసంత సమీరం కదిలిస్తుంది వసంత హృదయాన్ని
నా కళ్లు చూస్తున్నాయి పర్వతపు అరణ్యంపై
పర్వత అరణ్యమున్నది ఎంతో సుందరంగా
వసంత పక్షులు ఎగుర్తున్నాయి ప్రకాశవంతంగా

子夜四时歌：夏歌

田蚕事已毕
思妇犹苦身
当暑理絺服
持寄与行人

## d. Southern Dynasties: Midnight Song of the Seasons: Summer Song

Now I've finished tending the fields and silkworms,
The yearning woman's life is still bitter.
I have a new set of summer clothes
To send to my departed husband.

## డి. దక్షిణ సామ్రాజ్యాలు; అర్ధరాత్రిపాట; వసంతగానం

వేసవిగానం

పొలాలను దున్నాను, పట్టుపురుగులను సంరక్షించాను
విరహార్తురాలైన యువతి జీవితమే ఎంతో మెరుగు
నా దగ్గర కొత్త వేసవి దుస్తులున్నవి
నన్ను విడిచి వెళ్లిపోయిన భర్తకు పంపడానికి

子夜四时歌：秋歌

秋风入窗里
罗帐起飘扬
仰头看明月
寄情千里光

## e. Southern Dynasties: Midnight Song of the Seasons: Autumn Song

The autumn wind enters through the window,
The gauze curtain starts to flutter and fly.
I raise my head and look at the bright moon,
And send my feelings a thousand miles in its light.

## ఇ. దక్షిణ సామ్రాజ్యాలు; అర్ధరాత్రిపాట; వసంతగానం

### శరత్‌గానం

శరత్కాలపు గాలి కిటికీగుండా లోనికి ప్రవేశించినది
కిటికీ తెర గాలికి రెపరెపలాడుతున్నది
నేను తలపైకెత్తి ప్రకాశవంతమైన చంద్రుడివేపు చూసాను
ఆ వెన్నెల కాంతిలో నా భావాలను వేయిమైళ్ల దూరం పంపాను.

子夜四时歌：冬歌

果欲结金兰
但看松柏林
经霜不堕地
岁寒无异心

## f. Southern Dynasties: Midnight Song of the Seasons: Winter Song

If you wish to make a good friend,
Just look at the pine and cypress woods.
Amid the frost, they do not fall to earth,
Without disloyalty when the year is cold.

## ఎఫ్. దక్షిణ సామ్రాజ్యాలు; అర్ధరాత్రిపాట; వసంతగానం

### శీతాకాలపు గానం

నీకు మంచి స్నేహితుడు కావాలనుకుంటే
పైన్, సైప్రస్ చెట్లవేపు చూడు
మంచు ధాటికి అవి నేలపై కూలలేదు
వాతావరణం శీతలంగా ఉన్నా విశ్వాసంతో.

# 25 ప్రఖ్యాత చైనీస్ కవితలు

# 静夜思

床前明月光，

疑是地上霜。

举头望明月 ，

低头思故乡。

## 1. Quiet Night Thought

Before my bed the moonlight glitters,
Like frost upon the ground.
I look up to the mountain moon,
Look down and think of home.

(Written by Li Bai, translated by Stephen Owen)

## 1. ప్రశాంత రాత్రి ఆలోచన ( లి బయ్)

నా శయ్య ముందు వెన్నెల మిలమిల లాడ్తున్నది

నేల మీద ప్రకాశిస్తున్న మంచులా ఉన్నది

నేను తలపైకెత్తి చంద్రుడిని చూసాను

తలదించుకుని ఇంటిగురించి దిగులుగా ఆలోచించాను.

# 春晓

春眠不觉晓，
处处闻啼鸟。
夜来风雨声，
花落知多少。

## 2. Spring Dawn

Spring dawn arrives unnoticed in my slumber,
Till I hear birds twittering everywhere.
It springs to mind a storm raged through overnight,
Off it blew how many flowers I wonder?

(Written by Meng Haoran, translated by Betty Tseng)

## 2. వసంత ఉదయం (మెంగ్ హవోరాన్)

వసంతోదయమప్పుడు గాఢనిద్రలో ఉన్నాను నేను
పక్షుల కిలకిలా రావాలతో మెలకువ వచ్చింది నాకు
రాత్రంతా తుఫాను ప్రకోపించిందని గుర్తుకు వచ్చింది
ఎన్నిపూలు రాలి కొట్టుకుపోయాయో నాకు దిగులు వేసింది.

# 登鹳雀楼

白日依山尽，

黄河入海流。

欲穷千里目，

更上一层楼。

## 3. On The Stork Tower

The sun beyond the mountains glows;
The Yellow River seawards flows.
You can enjoy a grander sight?
By climbing to a greater height.

## 3. కొంగల శిఖరం నుంచి (వాంగ్ ఝి హువాన్)

కొంగల శిఖరం నుంచి కనిపిస్తున్నాడు అస్తమయ సూర్యుడు
పసుపు నది ప్రవహిస్తున్నది నిరాటంకంగా సముద్రం వేపు
ఇంతకన్నా అద్భుత దృశ్యం చూడాలనుకుంటే
కష్టపడి పైకెక్కితే కనిపిస్తుంది నీకు.

# 关雎

**关关雎**鸠，

在河之洲。

窈窕淑女，

君子好逑。

## 4. Crying Ospreys

Merrily the ospreys cry,
On the islet in the stream.
Gentle and graceful is the girl,
A fit wife for the gentleman.

(Translated by Yang Xianyi & Gladys Yang)

## 4. ఆస్ప్రే-చేపల డేగల అరుపులు (యాంగ్ క్షియాన్యీ)

ఆనందంగా ఆస్ప్రే-చేపల డేగలు అరుస్తున్నాయి

నది మధ్యనున్న ఆ దీవిలో;

వినయంగా, సుకుమారంగా ఉన్నదా బాలిక

ఉన్నతవ్యక్తికి భార్య కాగలిగిన లక్షణాలున్నాయామెకు.

# 咏鹅

鹅鹅鹅，

曲项向天歌。

白毛浮绿水，

红掌拨清波。

## 5. On Geese

Geese, geese, geese,
Curl necks and sing.
While feathers floating on the green,
They swim with red webbed feet.

(Written by Luo Binwang, translated by YeShell)

## 5. బాతులు (లుయొ బిన్‌వాంగ్)

బాతులు, బాతులు, బాతులు

వంపు మెడలతో పాడుతున్నాయి పాటలు

హరితార్ణవంపై తేలుతున్నాయి వాటి ఈకలు

అవి ఈదేప్పుడు మెరుస్తున్నాయి వాటి ఎర్రటి పాదాలు.

## 悯农

锄禾日当午，
汗滴禾下土。
谁知盘中餐，
粒粒皆辛苦。

## 6. Sympathy for the Peasants

Hoeing millet in mid-day heat,
Sweat dripping to the earth beneath.
Do you know the food on your plate,
Each grain was hard-earned.

(Written by Li Shen)

## 6. రైతులకు సంఘీభావంగా (లి షెన్)

మధ్యాహ్నపు టెండలో రాగులు నూర్చుతూంటే
స్వేదం తడుపుతున్నది కింద నేలను;
నీకు తెలుసా నీ పళ్లెంలోని అన్నం ప్రతి మెతుకూ
ప్రతి గింజా ఎంతో కష్టపడితేనే వస్తుందన్న సంగతి?

## 木兰辞

唧唧复唧唧，
木兰当户织。……

雄兔脚扑朔,
雌兔眼迷离,
双兔傍地走,
安能辨我是雄雌？

## 7. Ode of Mulan

Tsiek tsiek and again tsiek tsiek,
Mulan weaves, facing the door.
...
"The he-hare's feet go hop and skip,
The she-hare's eyes are muddled and fuddled.
Two hares running side by side close to the ground,
How can they tell if I am he or she?"

(Translated by Han H. Frankel)

## 7. ములాన్ పాట

ట్సీక్, ట్సీక్... ట్సీక్, ట్సీక్
తలుపుకు ఎదురుగా కూర్చుని నేస్తున్నది ములాన్
.......................
మగ కుందేలు గెంతుతున్నది హుప్, హుప్, హుప్
ఆడ కుందేలు చెవులు ముడిచింది చుప్, చుప్, చుప్
పక్క పక్కనే పరుగెడ్తున్నాయి రెండు కుందేళ్లు
అవి చెప్పగలవా నేను మగవాడినా, లేక ఆడపిల్లనా

# 题西林壁

**横看成岭**侧成峰，
远近高低各不同。
不识庐山真面目，
只缘身在此山中。

## 8. Written on the Wall of West Forest Temple

From the side, a whole range; from the end, a single peak:
Far, near, high, low, no two parts alike.
Why can't I tell the true shape of Lushan?
Because I myself am in the mountain.

(Written by Su Shi, translated by Burton Waston)

## 8. పశ్చిమారణ్య దేవాలయపు గోడపై (సుషి)

పక్కనుంచి పర్వతశ్రేణి, చివర్నుంచి శిఖరం
దూరంగా, దగ్గరగా, ఎగువన, దిగువన ఏ రెండూ ఒకటిగా లేవు
ఎలా వర్ణించగలను లుషాన్ రూపాన్ని?
ఎందుకంటే నేనున్నది ఆ పర్వతంలోనే!

# 七步诗

煮豆燃豆萁，
豆在釜中泣。
本是同根生，
相煎何太急？

## 9. The Quatrain of Seven Steps

They were boiling beans on a beanstalk fire,
Came a plaintive voice from the pot.
"O why, since we sprang from the selfsame root,
Should you kill me with anger hot?"

(Written by Cao Zhi, translated by H.A. Giles)

## 9. ఏడు అడుగుల కవిత (చావో ఝు)

ఎండు చిక్కుడు కర్రలతో ఉడకబెడుతున్నారు చిక్కుళ్లను
కుండలోనుంచి విచారంగా వినవచ్చిందో గొంతు
–'మనిద్దరం వచ్చింది ఒకే వేరునుంచి కదా,
ఎందుకు నీవు నన్ను కోపంతా కాల్చివేస్తున్నావు?'–

# 面朝大海，春暖花开

从明天起，做一个幸福的人

喂马，劈柴，周游世界

从明天起，关心粮食和蔬菜

我有一所房子，面朝大海，春暖花开

## 10. Looking out to sea, warmed by the spring air (Excerpt)

Starting tomorrow, I'll be carefree and happy
Feeding my horse, chopping firewood, roaming the world
Starting tomorrow, I'll need nothing but rice and a few vegetables
In my house by the sea, warmed by the spring air

(Written by Haizi, translated by John Sexton)

## 10. వసంత సమీరానికి వెచ్చబడి సముద్రం వేపు చూడడం

(హెయిజి)

రేపటి నుంచి నేను హాయిగా, స్వేచ్ఛగా ఉంటాను
గుర్రాన్ని మేపుతూ, కట్టెలు కొడుతూ, ప్రపంచమంతా తిరుగుతాను
రేపటి నుంచి నాకేమీ అక్కర్లేదు, ఇంత బియ్యం, కాసిని కూరగాయలు తప్ప
వసంత సమీరానికి వెచ్చబడే సముద్రానికి పక్కన ఉన్న నా ఇంటిలో.

乡愁

小时候
乡愁是一枚小小的邮票
我在这头
母亲在那头
长大后
乡愁是一张窄窄的船票
我在这头
新娘在那头
后来啊
乡愁是一方矮矮的坟墓
我在外头
母亲在里头
而现在
乡愁是一湾浅浅的海峡
我在这头
大陆在那头

## 11. Nostalgia

When I was a child, Nostalgia was a tiny postage stamp,
I, on this side, My mother, on the other.
When I was older, Nostalgia became a ship ticket,
I, on this side, My bride, on the other.
Later, Nostalgia was a squat tomb, I, outside.
My mother, inside.
And now, Nostalgia is a coastline, a shallow strait.
I, on this side, The mainland, on the other.

The poem written by Taiwanese writer and poet Yu Guangzhong (1928 - 2017 C.E.)

# 11. జ్ఞాపకం (యు గ్వాంగ్ ఝూంగ్)

నా చిన్నప్పుడు జ్ఞాపకమొక 'పోస్టేజీ స్టాంపంత'
నేను ఈ వేపున, మా అమ్మ ఆ వేపున;

నేను కాస్త పెద్దయ్యాక జ్ఞాపకమొక ఓడటిక్కెట్టు
నేను ఈ వేపున, నా వధువు ఆ వేపున;

ఆ తరువాత జ్ఞాపకమొక సమాధి
నేను బయట, మా అమ్మ దాని లోపల

ఇప్పుడు జ్ఞాపకమొక సముద్రతీరం, సన్నని దారి
నేను ఈ పక్కన; నా దేశం అటుపక్కన.

## 孟郊《游子吟》

慈母手中线，
游子身上衣。
临行密密缝，
意恐迟迟归。
谁言寸草心，
报得三春晖。

## 12. A Traveler's Song

The thread in the hands of a fond-hearted mother
Makes clothes for the body of her wayward boy;
Carefully she sews and thoroughly she mends,
Dreading the delays that will keep him late from home.
But how much love has the inch-long grass
For three spring months of the light of the sun?

Written by Meng Jiao        Translated by Liu Jianxun

## 12. బాటసారి పాట (మెంగ్ జియావొ)

ప్రేమమూర్తి ఆ మాతృదేవత చేతిలోని దారం
దారితప్పిన కుమారుడికి తయారుచేస్తున్నది దుస్తులు, వస్త్రం
జాగ్రత్తగా ఆమె కుడుతున్నది ఎంతో చక్కగా;
అతడు ఇంటికి రావడం ఆలస్యమవుతున్నందుకు దిగాలుగా
అంగుళమెత్తు ఆ పచ్చగడ్డికి ఎంత ప్రేమ ఉండాలి,
మూడునెలలుండిపోయే ఆ సూర్యకాంతిపై?

王维的《九月九日忆山东兄弟》

独在异乡为异客，
每逢佳节倍思亲。
遥知兄弟登高处，
遍插茱萸少一人。

## 13. On The Mountain Holiday Thinking of My Brothers In Shandong

All alone in a foreign land,
I am twice as homesick on this day
When brothers carry dogwood up the mountain,
Each of them a branch-and my branch missing.

By Wang Wei

## 13. పర్వత విహారమప్పుడు షాన్‌డాంగ్‌లోని సోదరులు గుర్తుకు రావడం (వాంగ్ వెయి)

పరాయి దేశంలో ఒంటరిగా ఉన్నాను
ఈ రోజులు రెండింతలు ఇంటిపై బెంగగా ఉన్నది
కొండలపై నుంచి సోదరులు డాగ్‌వుడ్ తెస్తూ ఉండి ఉంటారు
ఒక్కొక్కరి భుజంపై ఒక్కో శాఖ; నా శాఖ వారితో లేకున్నది.

李清照 《夏日绝句》

生当作人杰，
死亦为鬼雄。
至今思项羽，
不肯过江东。

## 14. A Quatrain in Summer

To be, one should be a rare fellow.
Not to be, one should be a ghost hero.
We have revered Xiangyu till today,
For he rejected alive as a loser way.

By Li Qingzhao

## 14. వేసవి పాట (లి క్వింగ్ ఝూవో)

అయితే ఒక అరుదైన వ్యక్తిగా ఉండాలి,
లేకుంటే గొప్ప మృతవీరుడిగా మిగలాలి!
మనం క్షియాంగ్యును గౌరవిస్తున్నాం ఇప్పటికీ
ఎందుకంటే అతడు ఓడిపోయి బతకాలనుకోలేదు.

王勃《送杜少府之任蜀州》

城阙辅三秦，
风烟望五津。
与君离别意，
同是宦游人。
海内存知己,
天涯若比邻。
无为在岐路，
儿女共沾巾。

## 15. Farewell To Vice-Prefect Du Setting Out For His Official Post In Shu

By this wall that surrounds the three Qin districts,
Through a mist that makes five rivers one,
We bid each other a sad farewell,
We two officials going opposite ways....
And yet, while China holds our friendship,
And heaven remains our neighbourhood,
Why should you linger at the fork of the road,
Wiping your eyes like a heart-broken child?

By Wang Bo

## 15. వీడ్కోలు (వాంగ్ బొ)

మూడు క్విన్ జిల్లాల చుట్టూరా ఉన్నదీ కోట
అయిదు నదులను ఒక్కటిగా చూపించే పొగమంచులో
మేం ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకున్నాం
ఇద్దరు అధికారులం పోతున్నాం వేర్వేరు దిక్కులకు
అయినా, చైనా మా ఇద్దరి స్నేహాన్ని గాఢతరం చేస్తున్నది
స్వర్గం మా పొరుగుదేశమవుతున్నది
ఎందుకు దారి మలుపు వద్ద తచ్చాడుతావు?
గుండె బద్దలయిన పిల్లాడిలా కన్నీళ్లు తుడుచుకుంటూ!

王维《红豆》

红豆生南国，
春来发几枝。
愿君多采撷，
此物最相思。

## 16. Love seeds

Red berries grow in southern land.
How many load in spring the trees!
Gather them till full is your hand;
They would revive fond memories.

Written by- Wang Wei

## 16. ప్రేమ విత్తనాలు (వాంగ్ వెయి)

దక్షిణదేశంలో దొరుకుతాయి ఎర్రబెర్రీలు
ఎన్నిచెట్లు నిండుతాయో ఈ వసంతకాలంలో
నీ దోసిలి నిండే వరకు వాటిని పోగు చేసుకో
అవి గుర్తుచేస్తాయి ఎన్నో తీపి జ్ఞాపకాలను.

## 李白《赠汪伦》

李白乘舟将欲行，
忽闻岸上踏歌声。
桃花潭水深千尺，
不及汪伦送我行。

## 17. To Wang Lun

To sail off in a skiff I was about;
Sudden I heard singing ashore all out.
A thousand feet deep Peach Bloom Lake may be,
Compare not it could with Wang's love for me.

Written by - Li Bai

## 17. వాంగ్‌లున్ కు (లి బయ్)

పుట్టిలో నేను ప్రయాణం చేయబోతున్నాను
అప్పుడే వినవచ్చింది తీరాన సంగీతపు హోరు
వేయి అడుగుల లోతున్న పీచ్‌పూల సరస్సు ఇది కావచ్చు
వాంగ్‌కు నాపై ఉన్న ప్రేమకన్నా గొప్ప లోతేమీకాదు.

我住长江头，
君住长江尾。
日日思君不见君，
共饮长江水。
此水几时休，
此恨何时已。
只愿君心似我心,
定不负相思意。

## 18. Song of Divination by Li Zhiyi

I live upstream and you downstream,
From night to night of you I dream.
Unlike the stream you are not in view,
Though both we drink from River Blue.
When will the river no more flow?
When will my grief no more grow?
I wish your heart will be like mine?
Then not in vain for you I pine.

## 18. భవిష్యవాణి (లి ఝివి)

నేనుండేది ఎగువన, నీవు దిగువన
ప్రతి రాత్రి నీగురించి కలలు కంటున్నాను
నది కనిపిస్తుంది నీవు కనిపించవు
ఇద్దరం తాగేది నీలి నది నుంచే
ఈ నది ఎప్పుడు ఇంకిపోతుందో?
నా దుఃఖం ఎప్పుడు ఉపశమిస్తుందో?
నీ హృదయం నా హృదయంలా ఉంటే బాగుండును,
అప్పుడు నీకోసం నేను వృధాగా శోకించను.

## 诗经.邶风.击鼓

击鼓其镗，踊跃用兵。
土国城漕，我独南行。

从孙子仲，平陈与宋。
不我以归，忧心有忡。

爰居爰处，爰丧其马，
于以求之，于林之下。

死生契阔，与子成说。
执子之手，与子偕老。

于嗟阔兮，不我活兮。
于嗟洵兮，不我信兮。

## 19. Beating the Drum
**(Spring & Autumn Period)**

The drums are booming out;
We're busy all about,
Building walls high and low.
Alone I southward go.
I follow Sun Zizhong
To fight with Chen and Song.
I cannot homeward go;
My heart is full of woe.
Where stops and stays our force?
I've lost my battle horse.
O where can it be found?
It's buried underground.
"Meet or part, live or die,
We've made oath, you and I.
Give me your hand I'll hold,
And live with me till old!"
With my wife I've long parted.
Can I live broken-hearted?
Alas! the oath we swore
Can be fulfilled no more.

## 19. ఢంకా మోగించండి (వసంత-శరత్కాలాల పాట)

ఢంకాలు మోగుతున్నాయి, మేం పనిచేస్తున్నాం
గోడలు కడుతున్నాం; నేను దక్షిణానికి పోతున్నాను ఒంటరిగా

నేను సన్ జిఝూంగ్ అనుచరుడిని, ఛెన్–సాంగ్‌లతో పోరాడుతాను
నేనింటికిపోలేను; నా హృదయం శోకిస్తున్నది

ఎక్కడ ఆగేను మా సైన్యం? నేను పోగొట్టుకున్నాను యుద్ధాశ్వం
ఇంకెక్కడ కనపడుతుందది? భూమిలో పాతిపెట్టాను నేను.

కలిసినా విడిపోయినా; చచ్చినా బతికినా, మనం ప్రమాణాలు చేసుకున్నాం
నీ చేతిని పట్టుకుని నేను జీవిస్తాను చిరకాలం.

నా భార్యను ఎప్పుడో విడిచివచ్చాను, పగిలిన గుండెతో బతకగలనా?
ప్రమాణాలు చేసాను, ఇంక నెరవేర్చలేను.

## 20. Immortals at the Magpie Bridge
## by Qin Guan (Song Dynasty)

织云弄巧，
飞星传恨，
银汉迢迢暗度。
金风玉露一相逢，
便胜却人间无数。
柔情似水,
佳期如梦,
忍顾鹊桥归路。
两情若是久长时，
又岂在朝朝暮暮。

Clouds float like works of art,
Stars shoot with grief at heart,
Across the Milky Way the Cowherd meets the Maid.
When Autumn's Golden Wind embraces Dew of Jade,
All the love scenes on earth, however many, fade.
Their tender love flows like a stream,
Their happy date seems but a dream,
How can they bear a separate homeward way?
If love between both sides can last for aye,
Why need they stay together night and day?

## 20. బొంతకాకుల వంతెన దగ్గర దేవతలు

### (క్విన్ గ్వాన్)

కళాకృతుల్లా కానవస్తున్నాయి మేఘాలు
ఎదలో దుఃఖంతో రాలిపడుతున్నాయి ఉల్కలు
పాలపుంతలో కలుసుకున్నారు గోపిక, గోపాలుడు
శరత్కాలపు స్వర్ణసమీరం కౌగిలించుకున్నది పచ్చల పొగమంచును
ఎన్నో ప్రేమదృశ్యాలు భువిపై, చాలావరకు మాసిపోతాయి
వారి మధురప్రేమ నదిలా ప్రవహిస్తుంది
వారి కలయికలు స్వప్నాల్లా ఉంటాయి
మరి వాళ్లెలా ఎడబాటును భరించగలరు వేర్వేరు దిక్కులకు పోతూ
వారి మధ్య ప్రేమ అంత గాఢమై నిలిచేప్పుడు
రాత్రింబవళ్లూ కలిసి ఒకేచోట ఉండాల్సిన అవసరమేమిటి?

# 21. The Tune of The Wild Geese's Tomb
# by Yuan Haowen

问世间情是何物，直教生死相许。
**天南地北双**飞客，老翅几回寒暑。
欢乐趣，离别苦，就中更有痴儿女。
**君**应有语，渺万里层云，千山暮雪，只影向谁去。
**横汾路**，**寂寞当年**箫鼓，荒烟依旧平楚。
**招魂楚些何嗟及**，**山鬼暗啼**风雨。
**天也妒**，**未信与**，莺儿燕子俱黄土。
**千秋万古**，为留待骚人，狂歌痛饮，来访雁邱处。

Among the earthly mortals, I ask: what is Love
That engages couples through life and death?
This flying pair, travelling from south to north,
Had old wings, which survived several summers and winters.
Staying paired is happy,
But to sever, bitter: a trap in itself where devoted lovers
Still long to be trapped. He must have had a thought:
For whom shall I trail a forlorn shadow flying over
Ten thousand miles of grey clouds
And mountains of night snow?
On this road by Fen River, the old pipes and drums
Are gone. Only bleak smoke and vast woods are left.
Vain to evoke the ancient ghosts. The Mountain Spirit
Also wails in vain. Heaven envies the geese,
Not believing they'll return to dust like orioles
And swallows. There they'll remain, for a thousand
Autumns, awaiting the poets of later generations
Who are coming, rhapsodizing and quaffing
Just for a view of the wild geese's tomb.

# 21. అడవిబాతుల సమాధి గీతం

## (యువాన్ హవో వెన్)

తొలి మర్త్యులను అడిగాను ప్రేమ అంటే ఏమిటని?
జనన మరణాలలో కలిపి ఉంచే ఈ బంధం ఎటువంటిదని?
దక్షిణం నుంచి ఉత్తరానికి ఎగుర్తూపోతున్న ఈ జంట చూసింది
ఎన్నో వేసవులు, శీతాకాలాలను; సంతోషంగా కలిసిమెలిసి ఎగుర్తూ,
ఇంతలో విధి విడదీసింది వాళ్లను, కర్కశంగా, కఠినంగా;
అతడనుకున్నాడు ఆమె లేకుండా పదివేలమైళ్లు
ఈ అనంత మేఘాల్లో, మంచుకొండలపై ఎందుకుపోవాలి?
ఫెన్ నదికి పక్కన ఉన్నదారిలో బాకాలు, ఢక్కలు శబ్దాలు లేవు
కాస్త పొగ, విశాలమైన అడవి అంతే,
ప్రాచీన ఆత్మలను, పర్వతాత్మను మేలుకొలపడం అంతా వృథా!
స్వర్గం నమ్మలేదు ఆ జంట కూడా పిచ్చుకలు, కోయిలల్లా ధూళిగా మారి వస్తుందని
అందుకే ఆ జంట అక్కడే ఉండిపోయింది జ్ఞాపకాలై వేయి శరత్తుల పాటు!
తరువాత తరం కవులు వాటి ప్రేమను గానం చేసేందుకు
వాటి సమాధిని దర్శించి ప్రేమను నిర్వచించేందుకు.

## 22. Though On the Deceased Life
## by Yuan Zhen (Tang Dynasty)

曾经沧海难为水，
除却巫山不是云。
取次花丛懒回顾，
半缘修道半缘君。

Insignificant waters become,
When sailings to the oceans abound.
Misty clouds circle mount Wu around,
That's the best scenery I have ever found.
Many a flower I pass by,
Second looks I bother not to try,
For pilgrimages as a monk I vie,
Still remember the lover I once had.

## 22. గతించిన జీవితం (యువాన్ ఝెన్)

సముద్ర ప్రయాణం తరువాత నీటిభయం పోతుంది
'వ్యు' శిఖరానున్న మబ్బుల్ని చూసిన కళ్లకు
మిగతా దృశ్యాలు మామూలుగా ఉంటాయి
ఎన్నో పూలను చూసాను నేను, కాని, ఒక్కటే నన్ను ఆకర్షించింది.
సాధువుగా అనేక తీర్థాలను దర్శించాను, కాని నా తొలిప్రేమను మరచిపోలేను.

## 23. My Strength
## by Xiang Yu (232- 202 B.C.)

“力拔山兮气盖世。
时不利兮骓不逝。
骓不逝兮可奈何！
虞兮虞兮奈若何！”

"My strength plucked up the hills,
My might shadowed the world;
But the times were against me, And Dapple runs no more;
When Dapple runs no more, What then can I do?
Ah, Yu, my Yu, What will your fate be?"

## 23. క్షియాంగ్ యు కవిత (232-202 బి.సి.)

కొండల్ని పెకలించాను, ప్రపంచాన్ని నీడలా కమ్ముకున్నాను
కాలం నాకు ఎదురుతిరిగింది. గుర్రం పరిగెత్తలేకున్నది
యుద్ధాశ్వమే పరిగెత్తకపోతే నేను చేయగలిగిందేమున్నది?
ఓహ్ యు, నా యు, ఇప్పుడు ఏది నీ గమ్యం? ఏం జరుగనున్నది?

## 24. A Communist- Xia Minghan
## (1900-1928)

“砍头不要紧，
只要主义真，
杀了夏明翰，
还有后来人。”

"Beheading is nothing to me,
A true communist who'd be,
Though you kill Xia Minghan today,
Numerous will follow my way."

## 24. క్జియా మింగ్‌హాన్ (1900-1928)

శిరచ్ఛేదన శిక్షకు భయపడను నేను
నిజమైన కమ్యూనిస్టు ఎవరైనా అంతే
ఈరోజు క్జియా మింగ్ హాన్‌ను చంపితే
రేపు అసంఖ్యాకులు నా దారిని అనుసరిస్తారు.

## 25. Tomb stone- Lu You (1125-1209)

“死去原知万事空,
但悲不见九州同。
王师北定中原日，
家祭无忘告乃翁。”

"All turns to dust in my dying eyes,
only hatred is that a unified land is not seen.
When the day of the emperor's troops sweeping the North comes,
you must not forget to tell me at my tombstone."

## 25. లు యు (1125-1209)

“నా ఆరిపోతున్న కళ్లకు అందరూ ధూళిగా కానవస్తున్నారు
అందరూ కలిసి నివసించే దేశం కానరావడం లేదు
చక్రవర్తి సైనికులు ఉత్తరదిశ నుంచి ఊడ్చుకుంటూ వస్తున్నపుడు
నా సమాధి ఫలకం గురించి నాకు చెప్పడం మరచిపోకు.”


白雲如帶束山腰石
磴飛空細路遙獨倚
杖藜舒眺望欲因鳴
澗答吹簫 沈周


韓幹畫照夜白



## TIAN YU
## తియాన్ యు
### (23 జనవరి 1994 ~)

కలం పేరు- డెంగ్ ఝూన్; పేరు- సియువాన్. CCTV 'Wisdom of China' - కాలమ్ ఎడిటర్, డైరెక్టర్. గేయరచయిత, కవి, Ancient poems painter, Calligrapher అనేక అవార్డులు, రివార్డులు పొందిన కవి. సమ్మక్క-సారక్క కథ- "Casket of Vermilion" ను ఇంగ్లీషు నుంచి చైనీస్ భాషలోకి అనువాదం చేసినాడు. అతిపిన్నవయసులో ప్రాచీన చైనా సాహిత్యరీతులపై అధ్యయనం చేసి పేరుపొందినాడు.

**1.**【《雨中的西麻布》

飘过的心情似只半块巧克力，
飘过的心情似只一杯不浓的奶昔。
天和地，
我和你，
此刻剩下最后点点伞中温馨未尽的迷离。

分别出现在酒后，
来和去这样交替。
高级相逢游戏，
低级无情回忆，
最配于雨中的旋律。

吹散的感觉如无感觉的秩序，
吹散的感觉如无感觉一样沉寂。
又何必，
又何必，
走到这里寻找已经失去的恋句？
雨中的西麻布带着雨。】

## 1. Azabu in the Rain

Floating mood is like only half a piece of chocolate,
Floating mood is like a cup of milkshake.
Heaven and earth,
You and me,
There's only one last umbrella left at the moment.
Warmth seems to have no end.

After drinking,
Come and go so alternately.
Advanced Encounter Game,
Low-level heartless memories,
The rain best suited to melody.

The sense of blowing away is like a senseless order.
The feeling of blowing away is as silent as no feeling.
What are people for?
What are people for?
Come here to find the lost love sentences?
Azabu in the rain carries raindrops away.

# 1. వర్షంలో అజాబు

ఎగిరే స్థితి అనేది చాకొలెట్‌లో సగభాగం
అది ఓ మిల్క్‌షేక్ కప్పునిండా
స్వర్గం-నేల, నీవు-నేను
ఈ క్షణంలో ఉన్నది ఒకటే గొడుగు
వెచ్చదనానికి కొదవలేదు

కాస్త తాగినాక
వచ్చిపోవడం ఒకరు తరువాత ఒకరు
అభివృద్ధి చెందిన ఆట
హృదయంలేని నిమ్నస్మృతులు
మాధురికి అనువైన వర్షం

కొట్టుకుపోతున్న భావన ఒక క్రమపద్ధతి లేకుండా
అది ఏ భావములేని నిశ్శబ్దస్థితి
ఎందుకు జనం?
ఎందుకు ప్రజలు?
ఇక్కడకురా, పోగొట్టుకున్న ప్రేమ వాక్యాలకోసం
వర్షంలో అజాబు వానచుక్కలను తీసుకుపోతుంది....

**2.【**《夜夜的冷夜夜的你》

这夜的冷寂 陪自己 好好温暖窗外雨，
这夜的场景 无你 感动春意。
这夜的旋律 回荡 在心口痛的天地，
这夜的酒气 不醉 昏黄的天气。

往日的风 似未牢深的根蒂，
流水无痕 花已放开却失记忆。

夜夜的冷夜夜的你，
如此不尽的骤雨。
淡淡地问淡淡的心，
爱的痛 是否可远去。

夜夜的冷夜夜的你，
如此不尽的长梦。
淡淡的痛淡淡的心，
爱的路 是否太无情。**】**

## 2. Each cold night has a lonely man

Let the silence of tonight accompanies me.
The rain is so cold outside the place.
Tonight without you in front of me,
I can't touch my heart anyway.

The melodies of the night's echoes are in the heartbroken world.
The night's wine isn't intoxicated by the dusky sentences.
The wind of the past seems to haven't been firmly rooted.
The traceless flower has blossomed but lost its memories.

Each cold night has a lonely man,
Such an endless shower.
I just want to ask every light hearts.
Can the pain of love go away?

Each cold night has a lonely man,
Such an endless dream.
I just want to ask every light hearts,
Is the way of love too ruthless?

## 2. ప్రతి శీతలరాత్రిలో ఉంటాడో ఒంటరి మనిషి

ఈ రాత్రి నిశ్శబ్దం నన్ననుసరించనీ
బయట వర్షం చాలా చల్లగా ఉన్నది
నీవు నా దగ్గరలేవు
నా గుండెను నేను స్పర్శించలేను.

రాత్రి ప్రతిధ్వనుల మాధురిలున్నాయి హృదయం వ్రయ్యలైన ప్రపంచంలో,
మసక చీకటి వాక్యాలతో మత్తెక్కలేదు రాత్రిమధువుకు,
పాతకాలపు గాలి ఇంకా గట్టిగా వేరూనలేదు
జాడ తెలియని పుష్పం వికసించింది, కాని, కోల్పోయింది జ్ఞాపకాలను

ప్రతి శీతలరాత్రిలో ఉంటాడో ఒంటరిమనిషి
ఆగకుండా వర్షం
నేనడుగుతున్నాను ప్రతి ఆనంద హృదయాన్నీ-
'ప్రేమ యొక్క బాధ ఉపశమిస్తుందా' అని?

ప్రతి శీతలరాత్రిలో ఉంటాడో ఒంటరి మనిషి
అనంతమైన స్వప్నం
నేనడుగుతున్నాను ప్రతి ఆనంద హృదయాన్నీ,
ప్రేమ నైజం, దారి ఇంత కర్కశంగా ఉంటుందా?

**3.【**《转身，让身子转去》

美丽的转身 带走了明天，
却 带不走过去。
让一颗心 从容地微笑，
别让幸运 浪费本有的相遇。

这是一札 来自天堂的仙鹤，
风铃吹动了浓茶。
是回忆 颤抖了每一方故事，
交给 有心人 最玄妙的魔力。

窗外的看客 问我，
哪里是天堂的最近。
我指给了她 镜中的自己，
是她 更接近你 滚烫的默契。

我 忘记了看不见的感觉，
却 抓住了藤萝的蓝色。
真实的风景 是一口气，
虚幻的梦影 是一张皮。**】**

## 3. Turn around Like No Action

Beautiful turn takes tomorrow away.
But it does not carry the memory of the past.
Let a heart smile calmly,
Don't let luck waste your meeting.

This is a collection of cranes from heaven.
The wind bell stirred the strong tea.
It's the memories that shake the stories of each side.
Give the most subtle magic to the conscious.

The visitor outside the window asked me,
Where is the nearest heaven?
I pointed to myself in her mirror.
It's she who is closer to your hot beauty.

I forgot the feeling of invisibility.
But I caught the blue of the rattan.
The real scenery is breath.
The illusory dream is a skin.

# 3. ఏమీ తెలియనట్లే వెనక్కి తిరుగు

మంచిమలుపు తీసుకుపోతుంది రేపును
కాని తీసుకుపోలేదు పాత జ్ఞాపకాలను.
హృదయాన్ని ప్రశాంతంగా నవ్వనీ,
నీ కలయికను అదృష్టాన్ని నమ్మి వృథా చేయకు.

స్వర్గం నుంచి వచ్చిన కొంగలగుంపు అదుగో
చిక్కటి తేనీరును ఉద్ధృతం చేసింది వాయుఘంటికా రవం
జ్ఞాపకాలు కలవరపరుస్తాయి ప్రతి ఒక్కరి కథలను
చేతనలో ఉన్నవారికి ఇవ్వాలి చక్కని ఇంద్రజాలాన్ని.

కిటికీకి ఆవల ఉన్న సందర్శకుడడిగాడు నన్ను
ఎక్కడున్నది దగ్గర్లో స్వర్గం?
నేను ఆమె అద్దం వేపు చూపించాను
ఆమె నీ ఆకర్షణీయమైన సౌందర్యానికి దగ్గర్లో ఉన్నది.

నేను మరచిపోయాను అగోచర భావనను
కాని, రత్తన్ నీలినీడను పట్టుకున్నాను
అసలైన దృశ్యం ఊపిరి
కల్పనా స్వప్నం కేవలం చర్మం.

## 4.【《雪之魂》

落花如雪，
被风吹着。
他们轻轻地落在地上。

好像在叹息。
晚上很安静。

一切都很美
尽管今晚没有月光。】

## 4. Snow-like soul

The falling petals are like snowflakes
blown by the wind.

They landed gently on the ground
as if with a sigh.

The night was pretty quiet.

Everything is beautiful
though there is no moonlight tonight.

## 4. ఆత్మలా మంచు

గాలికి ఎగిరిపోతున్న మంచులా పూలరేకలు
నేలపై వాలినాయి మెల్లగా, నిట్టూరుస్తున్నట్లు
రాత్రి నిశ్శబ్దంగా ఉన్నది
ఎంతో అందంగా ఉన్నది ఈ రాత్రి
వెన్నెల లేనప్పటికీ.

**5.【**《风铃》

四季的转换太匆匆，
谁可片刻留在梦中。
望不见星座的永恒，
忽然有莫名的阵痛。

此非女孩特能，
心如柳叶摆动。
人生的节点可千万种，
哪种算是一忘的热冷？

看吧那沉默如旧的风铃，
无声 让时间变成了真空。
未得灿烂 亦未闪点，
却记取太多人失的彩虹。

看吧那小小的一串爱风铃，
敲响无眠人心之中这回声。
未得光芒 亦未闪亮，
却带给沉默的人些温柔 和更真情。**】**

## 5. Aeolian Bells

The change of seasons is too fast.
Who can stay in the dream for a moment?
I can't see the eternity of the constellation.
Suddenly I had an inexplicable pain.

This is not a girl's special ability.
The heart sways like willow leaves.
There are thousands of nodes in life.
Which node is forgotten like the wind?

Look at the silent Aeolian bells.
Silence makes time a vacuum.
Not brilliant or shining,
But it remembers the rainbow that has been forgotten.

Look at that little string of love bells.
It sounds the echo in the sleepless heart.
Not brilliant or shining,
It brings a lot of tenderness and truth to the silent men.

# 5. ఎయివొలియన్ గంటలు

ఋతువులు మారుతున్నాయతివేగంగా,
క్షణకాలపు స్వప్నంలో ఎవరుండగలరు?
రాశియొక్క శాశ్వతత్వాన్ని చూడడంలేదు నేను,
అకస్మాత్తుగా నాకు కలిగింది చెప్పలేని బాధ.

ఇది ఆడపిల్ల ప్రత్యేక లక్షణం కాదు.
హృదయం ఊగుతున్నది విల్లో ఆకుల్లా
జీవితంలో వేయి బొడిపెలుంటాయి
గాలిలా దేనిని మరచిపోగలం?

చూడు, ఆ ఎయివొలియన్ గాలుల వేపు,
నిశ్శబ్దం సృష్టిస్తుంది శూన్య ప్రదేశాన్ని
ప్రకాశవంతంగా, వెలుగుగా ఉండని దానిని
అయితే మరచిపోయిన ఇంద్రధనుస్సుల్ని గుర్తుచేస్తుంది

చూడు, ఆ ప్రేమ ఘంటికల హోరాన్ని
నిద్రించని గుండెలో ప్రతిధ్వనుల్ని రేపుతుంది
ప్రకాశవంతంగా, వెలుగుగా ఉండని దానిని,
మౌనంగా ఉన్నవాళ్లకు కోమలత్వాన్ని, సత్యాన్ని అందిస్తుంది.



# SOPHY CHEN
# సోఫీ ఛెన్
## (1 మే 1975 ~)

సోఫీఛెన్ అసలు పేరు లిహువ ఛెన్ (పియర్ పూల వికాసం). కవి, అనువాదకురాలు, సోఫీ ఇంటర్నేషనల్ ట్రాన్స్‌లేషన్ పబ్లిషింగ్ హౌస్ సంస్థాపకురాలు. అనేక అవార్డులు పొందిన రచయిత్రి. **Pentasi-B China World Poetry Festival-2019** ను క్షియాన్ (Xian) నగరంలో నవంబరు 22-25 వరకు నిర్వహిస్తున్నారు.

## 1.《这三天，啥也不想干》

## —一个人，只有无法找寻时，才发现相处的时光多么美好

## 苏菲

这三天，啥也不想干
只想躺在你那土炕上
清晨
不想读英语
只想躺在你那土炕上，看着你，
做花粉茶，不放糖，一杯，一杯，我喝，你也喝
多加点煤
窑洞外，雪花多美也不管
这三天，
我不想写诗
只想躺在你那土炕上，看着你，
做香喷喷的小米粥，外加一碟你亲手腌制的小咸菜，
中午，荞麦面节节，晚上，羊肉汤。。。。。。
再加点煤
窑洞外，雪再厚，风再大也不管
这三天，
我不想译诗
只想躺在你那土炕上，听你讲述爱情故事
或者，时不时，也自吹自擂
说说自己在英语语言里干了些什么
再多加点煤
窑洞外，大雪封山，阻断前路也不管
这三天，
实在什么也不想干
甚至不想，教授英语、开电脑、
开手机、看，微博，微信
就让大雪封山，切断一切联系
唯有一件，最想，就是，看着你，等着你，做最可口的饭菜—
早晨，花粉茶，小米粥，中午，荞麦面节节，晚上，羊肉汤。。。。。。

(苏菲英汉对照诗歌原创） 2015-04-23 10:16 小谷围岛

## 1. In These Three Days, I Don’t Want to Do Anything — When a person cannot be found, you’ll find how wonderful the past life together was By Sophy Chen

In these three days, I don’t want to do anything
I only want to lie in your heatable brick bed
I don’t want to read English
In the morning
I only want to lie in your heat-able brick bed,
and look at you making
Chinese pollen tea, no sugar, a cup by a cup, you drink, I drink
Putting more coal!
Mindless of the nice snowflakes outside the cave dwelling
In these three days,
I don’t want to write poems
I only want to lie in your heat-able brick bed,
and look at you cooking, morning,
The sweet millet porridge for me, with a small plate of
self-made pickled vegetable,
Noon, buckwheat noodles, night, mutton soup ...
Putting coal again!
Mindless of thick snow and strong wind outside the cave dwelling
In these three days,
I don’t want to translate poems
I only want to lie in your heat-able brick bed, and to listen
to you tell your love story
Or from time to time, I just boast out
What I have done in English language
Putting more coal again!
Mindless of the heavy snow sealed mountains and
blocked the road ahead outside
In these three days,
I really don’t want to do anything
I even don’t want to teach English, open my computer,
Phone calls, and read short massages in Weibo, or Weixin
Just let the heavy snow sealed mountains and cut down
anything which can touch me
One thing that I desperately want to do is to wait and look
you cooking delicious food for me —
Morning, pollen tea, the millet porridge, noon, buckwheat noodles,
night, mutton soup ...

2015-04-23 10:16 Xiao Gu Wei Island

# 1. ఈ మూడు రోజులూ...

ఈ మూడు రోజులూ నేనేమీ చేయదలచుకోలేదు
ఈ వెచ్చటి శయ్యపై ఇలా శయనిస్తాను
ఇంగ్లీషు చదవాలనుకోవడం లేదు
ఉదయాన్నే లేచి;
ఈ వెచ్చటి శయ్యపై ఇలా శయనిస్తాను, నీవు చైనా
పుప్పొడి తేనీటిని తయారు చేస్తుంటే, చక్కెరలేనిది,
కప్పు తరువాత కప్పు, నీవు తాగు, నేను తాగుతాను
మరిన్ని బొగ్గులు కుంపటిలో వేస్తూ!
ఇంటి గుహ వెలుపల పడుతున్న మంచుతునకలను లెక్కచేయకుండా
ఈ మూడు రోజులూ
నేను కవితలు వ్రాయదలుచుకోలేదు.
ఈ వెచ్చటి శయ్యపై ఇలా శయనిస్తాను, నీవు అన్నం వండుతుంటే
ఉదయాన, నాకోసం రాగిజావ, పచ్చడి చేస్తూ నీవు,
మధ్యాహ్నం నూడుల్స్, మటన్ సూపు,
మరిన్ని బొగ్గులు కుంపటిలో వేస్తూ!
ఇంటి గుహ వెలుపల పడుతున్న మంచుతుఫానును లెక్కచేయకుండా
ఈ మూడు రోజులూ
నేను కవితలు అనువదించదలుచుకోలేదు.
ఈ వెచ్చటి శయ్యపై ఇలా శయనిస్తాను, నీవు నీ ప్రేమకథను చెబుతుంటే వింటూ
లేదా నేను కోతలు కోస్తూ చెబుతాను
ఇంగ్లీషు భాషలో నా పురోగతిని
మరిన్ని బొగ్గులు కుంపటిలో వేస్తూ!

ఇంటిగుహ వెలుపల పేరుకుపోయిన మంచుతో కప్పబడిన కొండలను
రహదారులను లెక్కచేయకుండా,

ఈ మూడు రోజులూ
అసలు నేనేపనీ చేయదలుచుకోలేదు
ఇంగ్లీషు బోధించదలుచుకోలేదు, కంప్యూటర్ తెరవదలుచుకోలేదు
ఫోన్ కాల్స్, వీబో, వీక్సిన్‌ల్లో సందేశాలు వినదలుచుకోలేదు
ఈ దట్టమైన మంచు నన్ను వీటన్నిటినుంచీ విడదీయనీ!
నేను వేచి ఉండేదల్లా నీవు నాకోసం చేసే రుచికరమైన పిండివంటల కోసం
ఉదయాన పుప్పొడి తేనీరు, రాగి జావ,
మధ్యాహ్నం నూడుల్స్, రాత్రి మటన్ సూపు...

## 2.《面对恐怖主义，诗歌是一无是处的是处》

我 24 小时挂在网上，我更换了所有搜索引擎
所有关键词，在互联网的夹缝里
我嗅见了你的一丝气息
我 48 小时挂在网上，像热锅上的蚂蚁
一次次试图，漫过这热气腾腾的油锅
好看清你的真面目，好让你听见我在哭泣
我 72 小时挂在网上，我飞蛾扑火
一次次试图，越过那幻象中的画屏
好在你面前展现，我最完美的舞姿
好让你看得见，我坠入火海，那永恒的瞬间
我寻遍了整个地球，追寻你的蛛丝马迹
从互联网的缝隙里，我窥见了你的只言片语——
面对恐怖主义，诗歌苍白无力
面对恐怖主义，诗歌一无是处
我寻遍了整个宇宙，探求你的缘起缘灭
在宇宙的裂缝里，我窥见了你残留的原代码——
面对恐怖主义，诗歌是无力的无力
面对恐怖主义，诗歌是一无是处的是处

2015-11-23　　香港，如心铜锣湾海景酒店

## 2. Faced with Terrorism, Poetry Is Nothings' Nothing

After being online for 24 hours, searching all
    of the search engines,
Trying all of the key words, in all the entangled
    web of the internet,
I found not the slightest trace of you.
After being online for 48 hours, like a cat on a hot tin roof,
Again and again, slaving over a steaming pan,
In order to better see you in your true colours,
    and to let you hear me crying,
I still found not the slightest trace of you.
After being online 72 hours, I, like a moth to a flame,
Again and again, trying to go beyond the
    illusory screen images
In order to show off my best dancing in front of you
And to let you see my final moment as I crash and burn.
I've searched the whole earth, following your clues
And from the labyrinthine depths of the internet,
I got a glimpse of your few, brief words —
Faced with terrorism, poetry is pale and powerless,
Faced with terrorism, poetry is nothing,
I've searched the whole universe,
    researching your origin and your end,
And at its extent, I got a glimpse of the original
    code you left behind —
Faced with terrorism, poetry is powerless' powerlessness,
Faced with terrorism, poetry is nothings' nothingness.

2015-11-23, Causeway Bay Harbour View Hotel, Hong Kong

## 2. ఉగ్రవాదం ముందు కవిత్వం శూన్యం, శూన్యం!

ఇరవై నాలుగు గంటలూ 'ఆన్‌లైన్' లో శోధనలు చేస్తూ
అన్నీ 'కీవర్డ్స్', ఇంటర్నెట్ సాలెగూటి చిక్కుముడులూ విప్పినా
ఎక్కడా నీ ఆచూకీ కానరాలేదు.

నలభై ఎనిమిది గంటలు, కాలుతున్న పైకప్పుపై పిల్లిలా
మరలా, మరలా, పొగలు కక్కుతున్న పెనంపై కూర్చున్నట్లు
నీకోసం, నీ అసలైన రంగుల కోసం, నీ దుఃఖం కోసం...
ఎక్కడా నీ ఆచూకీ కానరాలేదు.

డెబ్బై రెండు గంటలు- అగ్నిజ్వాలల్ని సమీపిస్తున్న శలభంలా,
మరలా, మరలా, ఈ కంప్యూటర్ తెరపైని బొమ్మల భ్రాంతుల కావల
నా అద్భుత నృత్య విన్యాసాల్ని నీముందు ప్రదర్శించాలని,
నేను కాలి బూడిదయ్యే ఆఖరిక్షణాలను నీకు చూపించాలని
ఈ ప్రపంచమంతా వెదికాను, ఆధారాలను అందిబుచ్చుకుని
ఇంటర్నెట్ గజిబిజి నేలమాళిగ లోతుల్లో
చూసాను ఓ క్షణం నీ కొద్ది మాటలను-
ఉగ్రవాదం ఉరుముల మధ్య కవిత్వం పాలిపోయి శక్తివిహీనమయ్యింది.
ఉగ్రవాదం ముందు కవిత్వం శూన్యం శూన్యం.

ఈ ప్రపంచమంతా వెదికాను నేను నీ ఆద్యంతాల కోసం,
చివరకు నాకు దొరికింది నీవు వదిలివెళ్లిన అసలైన రహస్యలిపి-
ఉగ్రవాదం ముందు కవిత్వం శక్తివిహీనం.
ఉగ్రవాదం ముందు కవిత్వం శూన్యం, శూన్యం.

23-11-2015
కాజ్‌వే బేహార్బర్ వ్యూ హోటల్, హాంగ్‌కాంగ్.

## 3.《晚香玉》

小的时候，我家木屋门前
春天，妈妈总会种些花儿
记忆深处有牡丹，有月季……
我最喜欢的花，是晚香玉

夏日的夜晚，是最美好的
你坐在院子里，听夜鸟们
在悬崖歌唱，虫儿们低吟
看月牙儿，在夜空里流转

当你的心弦，和着虫儿们
的低吟节律地律动，突然
从哪里，飘来一缕缕芬芳
月光下，晚香玉次第绽放

这花儿总在，这月夜开放
你不朽诗篇，芬芳里滋长

2013 年 10 月 5 日　中国广州

## 3. Tuberose

As I was young my mom planted some flowers
In front of our old wooden house in springs
In my memory they were peony, China rose...
But what I loved the most was the tuberose

In summer night it's a nice time to me
You could sit in yard to listen the night birds
Singing on cliffs, insects singing in bushes
And look at the moon moving in night skies

However, while your heart was beating at pace
With insects singing and in the sudden
From nowhere floating the rays of fragrance
In the moon a bunch of tuberose blossoms

As these flowers always bloom in moon nights
Your great poem may be living in its fragrance

2013-10-05 In Guangzhou, China

# 3. రజనీగంధ

నా చిన్నప్పుడు అమ్మ కొన్ని పూలమొక్కలు నాటింది.
మా పాత చెక్క ఇంటి ముందు,
అవి ప్యూని, చైనా గులాబీలని గుర్తు, వాటిలో
నాకు బాగా నచ్చింది రజనీగంధ

వేసవి రాత్రుళ్లు నాకు చాలా ఇష్టం
ఆరుబయట కూర్చుని పక్షుల పాటలు వినవచ్చు
కొండగుట్టపై, పొదల్లో కీచురాళ్ల సంగీతం
నిశీథి నింగిలో చంద్రగమనం చూడవచ్చు.

అయినా, నీ గుండె వేగంగా కొట్టుకున్నపుడు
కీచురాళ్ల సంగీతం, రొదల మధ్యన
కొన్ని పరిమళ కిరణాలు వస్తాయెక్కడనుంచో
రజనీగంధ వికాసం వెన్నెలలో

వెన్నెల రాత్రుల్లో వికసిస్తాయీ పూలు
వాటి పరిమళాలూదుతున్నాయి నీ కవితకు ఊపిరులు.

5-10-2013
గ్వాంగ్ జౌ, చైనా

## 4. 荞麦花开

秋高气爽，仰头望去
一湾压倒式的梯田
彩蝶纷纷 ，荞麦花开的正浓
成群的蜜蜂在花间低吟

蜜蜂和彩蝶铸成的花海
自然赋予它无尽的芬芳

午后若想打个小盹，去花海吧
仰面躺下，小伙伴千呼万唤
也寻你不着，甜甜 的做神仙美梦

此时，时光如若重返
我便携了心底的诗行
在九月的清晨出发
回到花 海深处，彩蝶曼舞
蜜蜂低唱，沐浴荞麦芬芳

爸爸说现在退耕还林了
荞麦花开时节是无边的林海
一阵松涛脆响，一股松香 袭来
仰头望去，山尖上云雾缭绕
2013-2-27 中国广州

## 4. Buckwheat Flowers Blooming

The autumn sky is clean and air is crisp. Looking upward
In a bay of overwhelming terraces
Butterflies are one after another,
    buckwheat flowers flourishing
And swarms of bees humming among the flowers

Bees and butterflies make the sea of flowers
Nature gives it the endless fragrance

If you want to take a nap in the afternoon, go to the flowers
Lie on your back, and let your small partners
    call you a great many times
Yet can not find you, then you just do your
    immortal sweet dreams

At the moment, if the time were back
I would take my poetry at the bottom of my heart
Start in an early morning of September
Go back to the depths of flowers, with butterflies flying
Bees humming and buckwheat fragrance bathing

My father says it's been returning farmlands to forests
In the buckwheat flowers blooming season it's a sea of
    boundless woodlands
After the soughing of the wind in the pine trees,
    a stream of rosin hit
Looking upward, on mountain tops it's mist-shrouded

2013-2-27 Guangzhou, China

# 4. బక్వీట్-కుట్టు పూల వికాసం

శరత్కాలపు ఆకాశం నిర్మలంగా ఉన్నది, గాలి రివ్వున వీస్తున్నది
చక్కని వరండాలున్న వేపు చూస్తున్నపుడు
సీతాకోకచిలుకలు, బక్వీట్-కుట్టు పూల మధ్యన
తేనెటీగలు ఝుమ్మని నినదిస్తూ

తేనెటీగలు, సీతాకోకచిలుకల పూలసముద్రం
ప్రకృతి ప్రసాదం అనంత పరిమళం

మధ్యాహ్నం నిద్రపోదలుచుకుంటే పూలవద్దకు వెళ్లు,
వెల్లకిలాపడుకో, నీ సహచరులు నిన్ను ఎన్నోసార్లు పిలవనీ,
వాళ్లకు నీవు కనిపించవు, తియ్యని శాశ్వత స్వప్నాలలో నీవు.

ఇప్పుడు గనక, ఆ కాలం వెనక్కి వస్తే
కవిత్వాన్ని నా హృదయపు అడుగున ఉంచుతాను
సెప్టెంబరు ఉదయాననే లేచి
పూల లోతుల్లో మునిగిపోతాను, సీతాకోకచిలుకలు ఎగుర్తుండగా
తేనెటీగలు ఝుమ్మని నినదిస్తుండగా, బక్వీట్-కుట్టు పూల పరిమళాలలో స్నానం చేస్తూ
మా నాన్న అంటాడు పొలాలిక అడవులవుతాయని ఇప్పుడు
బక్వీట్-కుట్టు పూలు వికసించే తరుణంలో అంతులేని అరణ్యాన్ని
తలపిస్తుంది ఈ పూల సముద్రం
పైన్ చెట్ల మధ్యనుండీ వీస్తున్న గాలి; మైనపు ప్రవాహం
పై వేపు చూస్తున్నపుడు కొండ శిఖరాలపై పొగమంచు కమ్మిన దృశ్యం!

27-2-2013
గ్వాంగ్ జౌ, చైనా

# చైనా కవిత్వరీతులు

చైనా ప్రజల దైనందిన జీవితంలో కవిత్వానికి ఎనలేని ప్రాముఖ్యత ఉన్నది. క్లాసికల్, మోడరన్ పొయెట్రీగా చైనా కవిత్వాన్ని విభజించవచ్చును. క్లాసికల్ పొయెట్రీలో షి, సి, క్యు, ఫు ముఖ్యరీతులు.

'షి' షిహ్ అనేది కవిత్వానికి పర్యాయపదాలు.

కుషి– 'గుషి' అంటే ప్రాచీన కవిత్వం (Ancient Poetry).

లుషి– 'జింతిషి' అంటే నవీన కవిత్వం. (Modern Poetry).

ప్రాచీన కవిత్వంలో– 'షాన్‌షుయి'– నదులు, పర్వతాలు, జలపాతాలు, సరస్సులను వర్ణించే కవిత్వం.

తియన్–యువాన్–షిహ్–తోటలు, పొలాల్ని వర్ణిస్తుంది.
బియన్–సయి –సరిహద్దు దుర్గాల్ని, సరిహద్దుల్ని కవిత్వీకరిస్తుంది.
గ్యుయిఫెంగ్–ప్రాచీన గాలుల్ని కవిత్వంలో వర్ణించడం
హువాయిగు – పాతజ్ఞాపకాలను తిరగదోడడం
హుయివెన్ – పాలింద్రోమ్ (కచిక)
జి యె – అర్ధరాత్రి పాటలు.
క్జియావొ క్జింగ్ – ఈ ప్రాంతానికి బహిష్కరింపబడిన కవులు వ్రాసిన కవిత్వం

సాంగ్లువాన్ – మృత్యువు, వినాశనం గురించి వ్రాసే కవిత్వం

చైనా కవిత్వం 'షి చింగ్' 305 కవితల సమాహారం. భారతదేశంలోని తమిళ దేశపు 'సంగెం' కవిత్వంతో వీటిని సరిపోల్చవచ్చు. షి (Shi)– పాటల మాటలు– Songs words అని అర్థం. చింగ్–ప్రాచీన సాహిత్యం క్రీస్తుపూర్వం 1000 సంవత్సరం నుండే చైనాలో కవిత్వ రచనగా ఉన్నదని విజ్ఞుల అభిప్రాయం.

చైనా కవిత్వం సులభ గ్రాహ్యమై ఉంటుంది. వ్యవసాయానికి సంబంధించిన విషయాలు, నిత్యజీవితంలో ఎదురయ్యే సంఘటనలు ముఖ్యాంశాలుగా ఉంటాయి.

నాలుగు పిక్టోగ్రాములు లేదా సంయుక్తాక్షరాలతో కూడిన చిత్రలిపితో నాలుగు చరణాలున్న మూడేసి పద్యాలతో చైనా దేశపు కవితలుండేవి.

ప్రకృతి దృశ్యాన్ని జీవితపు ఒడిదుడుకులకు అన్వయిస్తూ కవిత్వ రచన సాగుతుంది.

ఫు– ఆది, మధ్య, అంతం – సూటిగా సాగే కవిత్వం

బి – పోలిక – వ్యతిరేక దిశలో పోల్చడం

రెండు వ్యతిరేక భావాలున్న 'ఫు' కవితలున్న కవితను 'క్జింగ్' అంటారు. (మనసులో మెరుపును సృజించడంలా).

నవీన చైనీస్ కవిత్వాన్ని 'క్జిన్ షి' లేదా 'జింతిషి' అంటారు. హు షిహ్ (Hu Shih - 1891-1962) నవ కవిత్వానికి తొలితరం వారిలో ముఖ్యుడు. రాజకీయ–సాంఘిక పరిస్థితుల్లోని మార్పులు, నూతన నాగరికత, విదేశీ కవిత్వ ప్రభావం – ఇవన్నీ చైనా నవీన కవిత్వంలోని అనేక ధోరణులను ప్రతిబింబిస్తాయి.

ప్రాచీన కవులలో ముఖ్యులు– వాంగ్ వెయి, లి బయి, డు ఫు; చావొ క్జుయిక్విన్, హాన్ షాన్, సుషి, సు సాంగ్, వాంగ్ బొ, క్జు వెయి, డు ము, బై జుయి, హాన్ యు, లి షాంగ్‌యిన్, లి యు, లియు జాంగ్‌యు వాన్, మెయి యావొఛెన్, మెంగ్ హవొరాన్, ఒయుయాంగ్ క్జియు, తావొ క్వియాన్ ముఖ్యులు.

చైనా కవయిత్రులతో సుయి హుయి, యావు యెవె–హ్వా, తావొక్వియాన్, ట్జు యేహ్, ఛియు ఛిన్, హువాంగ్ ఓ, లిన్ హియు యిన్, ఝూయి యాంగ్‌మింగ్, గ్వాన్ డావొషెంగ్, లి చింగ్ ఝూవొ ప్రసిద్ధులు. నవీన కవులలో ఎయిక్వింగ్, దువొదువొ, గ్యు ఛెంగ్, హువాలింగ్ నియె ఎంగ్లి, తియాన్ హాన్, వొయిసెర్‌లు ముఖ్యులు.

షిజింగ్, ఛుసి, ఆరు సామ్రాజ్యాల కవిత్వం, స్యు, టాంగ్ సామ్రాజ్యాల నాటి కవిత్వం, సాంగ్, యువాన్, మింగ్, క్వింగ్, కాలంలో వెలువడిన జేడ్ మిద్దెమీది పాటలు, మూడువందల టాంగ్ కవితలు, వాంగ్ చువాన్‌జి, ఆర్కిడ్ ఆవరణ కవితలు, అర్ధరాత్రి పాటలు ప్రముఖమైనవి. చైనా నవీన కవిత్వంపై

వియత్నాం, కొరియా, జపనీయుల (కంజి) కవిత్వ ప్రభావమున్నది.

**Three Perfectionists**– కవులు, చిత్రకారులు, చిత్రలిపిలో సిద్ధహస్తులైన కాలిగ్రాఫర్లను ఒక చోటకు రావించి వారితో నిశ్శబ్ద కవిత్వం– Soundless Poem ను సృజన చేయించిన ఘనత చైనా, జపాన్ కవులకు దక్కుతుంది. డు ఫు, లి బయ్‌లు తమ కవిత్వాన్ని చిత్రకళకు అన్వయించి గొప్ప చిత్రాలను సృజించినారు.

వెన్ చాంగ్ (Twen Chang) చైనా సాహిత్యానికి, కవిత్వానికి, కళలకు, పుస్తక ప్రచురణకు, కీర్తికి అధిదేవుడు. టాంగ్ డైనాస్టీ కాలాన్ని చైనాలో కవిత్వం, కళలకు స్వర్ణయుగంగా భావిస్తారు. ఈనాటి Social Media ప్రపంచంలో చైనా కవుల కవిత్వం ఇనుపగోడను దాటి, సరిహద్దులు లేని నవీన ప్రపంచంలో నలుదిశలా వ్యాపిస్తున్నది.

'తన దగ్గర జవాబున్నదని పక్షి పాడదు
అది పాడుతుంది ఎందుకంటే
తన దగ్గర పాటవుంది'–
– చైనా ప్రాచీన సామెత.

# చైనా కవయిత్రులు

స్యు హుయి (క్షు హుయి–Sui Hui - Xu Hui) 351–394 B.C. నాటి కవయిత్రి. Lady Su గ్రా ప్రసిద్ధి గాంచిన ఆమె వ్రాసిన గ్రహపటం–Sphere Map or Star gauze ఇప్పటికీ గొప్ప కవితగా పేరు పొందినది. చైనా భాషలో ప్రసిద్ధికెక్కిన Palindrome, ఎటునుంచి చదివినా అర్ధవంతంగా ఉండే ఈ కవితను దాదాపు 7940 విధాలుగా చదవవచ్చునంటారు. స్యు హుయి భర్త డొయుతావొ (Dou Tao) క్విన్ ఝొ గవర్నరు. అతడిని ఎడారి ప్రాంతానికి బహిష్కరించగా అతడు భార్యను విడిచివెళ్లవలసివస్తుంది. అక్కడకు వెళ్లినాక అతడు భార్యను మరచి ఇంకో స్త్రీతో కాలం గడుపుతాడు. ఆ విషయం తెలిసిన స్యు హుయి ఒక వలయ కవితను వ్రాసింది. దానిని పట్టువస్త్రంపై జరీగా ఎంబ్రాయిడరీ చేసి తన భర్తకు పంపింది. 'వలయచిత్రం'గా దానిని రూపొందించగా దానిని చదివిన ఆమె భర్త పశ్చాత్తాపపడినాడని కథనం.

ఎంతో కష్టం, ఆ దూరపు దుర్గమదారి
ఆ దుర్గమదారిలో గాయపడింది నా హృదయం
నా హృదయం గాయపడింది ఎంతో నష్టమై
ఎంతో నష్టమై నన్ను ముంచెత్తింది దుఃఖం
దుఃఖం ఎడబాటు తీవ్రమై గాయపడింది హృదయం
హృదయం గాయపడింది యజమాని లేని గృహంలో
గృహంలో విలపిస్తున్నాయి శయ్య, దుప్పట్లు, పలుచని తెరలు
తెరల మధ్య ఒంటరితనంలో చిక్కుకున్నది నా దీనవదనం
నా దీనవదనం కనిపిస్తున్నది అద్దంలో మసక మసకగా
మసక మసకగా కనిపించే ఒంటరితనం, ఎంతోకష్టం.

**లి ఛింగ్–ఛావొ** (1084–1155) కవిత్వంలో నిత్యజీవితపు ఇబ్బందులు, ప్రకృతి దృశ్యాలతో పోల్చి వర్ణించబడినాయి.

శరత్కాలం ముగియవస్తున్నది
నా చెంపలు నెరుస్తున్నవి

సాయంకాలపు గాలి తీవ్రమైనది
ప్లమ్ పూలు ఏమౌతాయో?

మంచుతో తడిసినది కోయిల
తన పాటతో నాకు కన్నీళ్లు తెప్పిస్తున్నది
వానజల్లు నాలో జ్ఞాపకాలను తవ్వితీస్తున్నది
మరో వసంతం వెళ్లిపోయింది, నీ సమాచారమేది?

**గ్వాన్ దావొషెంగ్** (1262-1319)-

మనిద్దరం అగ్నిలా జ్వలించే ప్రేమను పంచుకున్నాం
రెండు మట్టిముద్దలు కోరికల రూపమై జ్వలించాం
ఒకే దుప్పటికింద ఉష్ణమైనపుడు ఒకే చోట శీతలమౌదాం
ఎవరేమైనా అనుకోనీ, ఒకే సమాధిలో మనం శయనిద్దాం.

**ట్జు-యెహ్ (జు యెహ్)** క్రీస్తుపూర్వం నాలుగు వందల సంవత్సరాల క్రితం జిన్ డైనాస్టీ కాలంలో రాజనర్తకి. ఆమెను రాత్రికన్య, నిశాకన్య అని పిలిచేవారు. ఆమె కవితలు- 'అర్ధరాత్రి పాటలుగా' ఎంతో ప్రసిద్ధికెక్కినాయి. రాచకుటుంబీకులకు మధుపాత్రనందించే యువతిగా, నర్తకిగా ఆమె తన జీవితాన్ని గడిపినది.

నా ప్రియుతముడు యాంగ్-ఛౌ కు వెళ్తున్నాడు
ఛుషాన్ వరకు అతడి వెంట వెళ్లాను
ఒక్క క్షణం నన్ను నీ కౌగిలిలోకి తీసుకున్నావు
ప్రవహించే నది ఆగిపోయింది, కాలం స్తంభించింది.

వదులు దుస్తులతో కిటికీ వద్ద నిలబడ్డాను
నీ రాకకై ఎదురుచూస్తుండగా గాలి వచ్చింది వేగంగా
ఈ దేహమంతా నీది కదా గాలిని కోప్పడ్డాను.
ఎదురుచూస్తున్నాను, ప్రియతమా, నీ ప్రేమకై తమకంగా

అతడు నా కౌగిలిలోకి రాగానే
ఊహించలేనంత ఉక్కిరి బిక్కిరి చేస్తాను

నీటిని మట్టిపాత్ర గ్రహించినట్లు
అతడిని నాలో కలుపుకుంటాను,

వీధిలో నీకు నేను కనిపించినపుడు
నీ తిరస్కారం నాకు కొత్త కాదు
ఖాళీ తలుపుల బంధాలు సడలిపోతాయి
ఇదివరకటిలా చక్కగా దగ్గరికి రాలేవు.

## యూ వు యెవె - హ్వా (టాంగ్ కాలం)

కొవ్వొత్తులు వెలిగించి
మెరిసే మధువును పాత్రలలో నింపి
ఎంతో సేపటినుంచి ఎదురు చూస్తున్నాను

వేకువ కావస్తున్నది అప్పుడే
తారలు తగ్గిపోతున్నాయి
అతడింకా రాడేలనో.

ఇంతలో చప్పుడైంది
విల్లో చెట్ల మధ్యన
బొమ్మజెముడు కాకి ఎగిరి వస్తున్నది.

## లి ఛింగ్ జావు (దక్షిణ సాంగ్ కాలం–1135 ప్రాంతం)

గాలి నిశ్చలంగా ఉన్నది, నేలపై పూల పరిమళం
సాయంకాలం కావస్తున్నది, తలదువ్వుకున్నాను నేను
అతడు వెళ్లిపోయాడు, అంతా అయిపోయింది.
మాట్లాడబోతే నా కనుల నిండా నీరు.
అక్కడ దూరంగా వసంతమింకా ఉధృతంగానే ఉన్నది.
పుట్టి ఎక్కి నదిలో అక్కడకు వెళదామనుకున్నాను.
ఈ దుఃఖభారాన్ని అది మోయలేదని భయపడుతున్నాను.

## హువాంగ్ వొ (1498-1569)

నా తామర పూల రేకలను నీవు పెదాలతో పట్టుకుని
పుప్పొడితో ఆడుకున్నావు,
ఖడ్గమృగపు కొమ్ము మంత్రంతో మనమిద్దరం
రాత్రంతా నిద్రపోలేదు,
కోడిపుంజు శిఖ నిలబడ్డది,
తుమ్మెద రాత్రంతా ఝుంకారం చేస్తూనే ఉన్నది
నా పరిమళభరితమైన వజ్రమా!
నేను ఈరాత్రికి నా కొలనులోకి ప్రభువును ఆహ్వానిస్తున్నాను
ప్రతి రాత్రీ నాలో అగ్నిపూలను వికసింపజేయి!

ఒకప్పుడు నేను ఆర్కిడ్ పరిమళాల శయ్యామందిరంలో
అటూ యిటూ తచ్చాడిన అందాల భామను.
సుగంధ భరిత వస్త్రాల తెరల మధ్య
నన్ను నీ హృదయంలో బంధించి అన్నిచోట్లకు తీసుకుపోయేవాడివి
ఇంతలో మందారిన్ ఆడబాతుకు శరాఘాతమైనది
పసుపుపచ్చ వీణ మూగబోయినది.
ఫీనిక్స్ పక్షులు పారద్రోలబడినవి.
నేనిక్కడ ఒంటరిగా ఉన్నాను,
నీవు మరో చోట వేరొకరితో జంట చేపల్లా కులుకుతున్నావు
ఆ నెరజాణ నిన్ను తన వశం చేసుకున్నది.
దానిని గుర్తుంచుకోమను? ఈ వృద్ధమంత్రగత్తె
ఇంకా తన శక్తుల్ని కోల్పోలేదని!

## ఛియు ఛిన్ (1879-1907)

నా నీడతో చెప్పుకుంటాను నా రహస్యాలను
గాలిలో చిహ్నాలను గీస్తాను యిన్ హావొ లా,
ఇది రుగ్మత కాదు, సారాయి మత్తూ కాదు

లి ఛింగ్ ఛావొ కున్నట్లు విరహ విషాదమూ కాదు
నా హృదయంలోని బాధను ఇంకెవరికి చెప్పను?

నా ఆశలు, స్వప్నాలు నా చుట్టూ తిరిగే మగవాళ్లకన్నా ఉన్నతమైనవి
కాని రోజురోజుకూ బ్రతుకు దుర్భరమవుతున్నది
స్త్రీ దుస్తులలో మగవాడి హృదయముంటే ఏం ప్రయోజనం?
నా విధి నన్నెటో లాక్కుపోతున్నది
నేను స్వర్గాన్నడుగుతాను–
వెనకటి నాయికలందరూ ఇలాగే నశించిపోయినారా?

## తావొ క్వియాన్ (372–427)

ఏళ్లు గడచిపోతున్నవి జ్ఞాపకాలకన్నా వేగంగా
ఈ ఉదయం ఎంతో అందంగా ఉన్నది
నేను ధరిస్తాను వసంతపు దుస్తులను
తూర్పు కొండలపై విహరిస్తాను
నదీ ప్రవాహాలపై తేలుతున్న పొగమంచును చూస్తాను,
దక్షిణపు గాలి వీస్తున్నది, మొక్కజొన్న చెట్లను కదిలిస్తున్నది

నా ఇల్లు రహదారి పక్కనే ఉన్నది
కాని గుర్రాల, బళ్ల చప్పుడెందుకు వినబడదు?
ఒక దూరపు హృదయస్పందన ఆ ఇంటిని కమ్ముకున్నది
నేను కోసాను తూర్పు అంచున ఉన్న చేమంతులను.
మసక చీకటి కమ్ముకున్న కొండల వేపు చూస్తున్నాను
పక్షులు గూళ్లకు తిరిగి వస్తున్నాయి జంటలుగా
వీటిని విడమరచాలనుకున్నపుడు నాకు మాటలు రాకున్నవి.

మహరాణులు, రాచవేశ్యలు, నర్తకీమణులు, వృద్ధస్త్రీలు, బౌద్ధ సేవికలు, చిత్రకారిణులు, రైతుల భార్యలు అందరూ కవిత్వం వ్రాసినారు. మగవాళ్ల పెత్తనం చలామణీలో ఉన్న చైనా సమాజంలో కవయిత్రులకు ఆదరణ అంతగా ఉండేది కాదు. అయినా వాళ్లు అత్యంత మనోహరమైన కవితలను వ్రాసి ధన్యత నొందినారు.

మింగ్-క్వింగ్ కాలంలో చాయ్ రన్‌షి (Cai Runshi, 1612-1694) వ్రాసిన కవిత ఆనాటి పరిస్థితులను అద్దం పడుతున్నది.

వేగంగా వీస్తున్న గాలిలో మేము వింటున్నాము చావు కేకలను.
రక్తపు వాసన సోకగానే అచేతనమైనాము.
వేల పదాలు కూడా వర్ణించలేవు మా మానసిక స్థితిని.
ఒకరికొకరు ఎదురుగా కూర్చుని మంచువానలా కన్నీళ్లు కార్చాము.

**ఝా యి యాంగ్ మింగ్ (1955- )-** నవతరం కవయిత్రి.
ఆమె అంటుంది-

నేనొక విశృంఖలపు ఆలోచనను, జన్మించాను అగాధంలో
భూమి, ఆకాశం కలిసి నా శరీరమైనాయి.
నేనొక జీవ పదార్థాన్ని, నీటిలో జారిపోయే ద్రవ ఘన పదార్థాన్ని
ఎండలో మెరిసి నిన్ను ఆశ్చర్యపరుస్తాను.
నేనొక స్త్రీని, శీతాకాలపు రాత్రికై వేచి ఉంటాను
నీవు నన్ను విడిచి వెళ్లినపుడు ఆ ఎడబాటు నన్ను దహించివేస్తుంది
నిన్ను నా ప్రేమతో ఆసాంతం కాల్చివేయాలనిపిస్తుంది
సూర్యుడు అందరి కోసం ఉదయిస్తాడు
నేను నీకోసం పరితపిస్తాను,
సముద్రం నా రక్తంలో ఘోషపెడ్తున్నది
కాని, ఎవరు నన్ను, నా బాధను అర్థం చేసుకోగలరు?
అసలు, ఏమిటీ జీవితం? ఏమిటి దానికర్థం?

తమలోని మానసిక సంఘర్షణలకు దైనందిన బాధలకు కవిత్వ రూపాన్నిచ్చిన చైనా కవయిత్రులు తమ సాహిత్యంలో తమదైన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. నిరంతర యుద్ధాలు, కష్టాలు వారిని కలవరపరచినా తమ ఉద్వేగాలను కవితలుగా మార్చి పాడుకుని సాంత్వన చెందినారు.

# చైనా కవిత్వం

షిజింగ్ (Shi Jing) - Book of Poetry (11–6 శతాబ్దుల కాలం క్రీస్తుపూర్వం), చైనా భాషలోని తొలి కవితా సంకలనం. చైనీయుల కవిత్వాన్ని– షి (Shi - Poetry); సి (Ci), జి (Ge)–పాటలు; ఫు (Fu) తరగతులుగా పేర్కొనవచ్చును.

క్యు యువాన్ (Qu Yuan) Chu Ci (చ్యు సి) – Elegies of Chu కవితలను వ్రాసినాడు.

తరువాతి కాలంలో (Han Dynasty (BC 206-220 AD) Yue Fu (యు ఫు–వీరగాథలు) వెలువడినాయి.

టాంగ్ డినాస్టిలో (618–907) దాదాపు 2200 మంది కవులు 50,000 కవితలు వ్రాసినారు. చైనా కవిత్వానికి అది స్వర్ణయుగం. అమరుడిగా కీర్తించబడిన లి బయ్–Li Bai (701-762), సాధువుగా ప్రఖ్యాతి గాంచిన డు ఫు (Du Fu - 712-770) ఈ కాలం వారే.

సాంగ్ డినాస్టిలో (960–1279 AD) అయిదు, ఏడు చిత్రలిపుల, నాలుగు, ఎనిమిది పంక్తుల కవితలు ప్రసిద్ధికెక్కినాయి.

May 4th Movement of 1919 నుంచి నూతన కవిత్వం స్వేచ్ఛా రీతులను సంతరించుకున్నది.

The Goddess by Guo Moruo (1892-1897) తిరుగుబాటు కవిత్వానికి నాంది పలికింది. 1940 నుంచి చైనాలో Modern Poetry నవీన కవిత్వ శకారంభమైనది.

**చూ సి** (Chu Ci), హాన్ ఫు (Han Fu), టాంగ్ షి (Tang Shi), సాంగ్ సి (Song Ci), యువాన్ గు (Yuangu) – ఆయా కాలాలలో ప్రసిద్ధికెక్కిన కవిత్వపు రీతులు.

**పూర్వ కవిత్వం – గుషి** (Gushi); 5,6,7 చిత్రాక్షరాలు, నాలుగు లేక ఎనిమిది పంక్తులు.

**పొడుపు కవిత్వం – లుషి** (Lushi) - టాంగ్ డినాస్టి – ద్విపదలు – ప్రశ్న, సమాధానాలు గాని, వ్యతిరేక భావాలను వెలిబుచ్చేవిగా ఉండే కవితలు. రెండు పంక్తులు ఒక భావాన్ని వెలిబుచ్చితే ఆ తరువాత రెండు పంక్తులు విరుద్ధ భావాన్ని ప్రకటిస్తాయి.

**సంక్షిప్త కవితలు – జుయిజు** (Jue Ju) – 5,7 చిత్రాక్షరాలు – నాలుగు పంక్తులు.

**సి** (Ci) – గేయకవితలు

**గెయి** (Ge) - గేయాలు, జానపద కవితలు

**ఫు** (Fu) - చంపూ కవితలు (వచనం–కవిత్వం)

**దుయిలియాన్** (Duilian) - ద్విపదలు – ఇంటి ద్వారానికి ఇరువైపులా అలంకరించుకోవచ్చు కాగితంపై గాని, వస్త్రంపై గాని నిట్టనిలువుగా వ్రాసి.

**యుయిఫు** (Yuefu) – వీరగాథలు గేయాలుగా,

**జింటిషి** (Jintishi) – వృత్త కవిత్వం

## చైనీస్ అక్షరాలు (Syllables) (Logography)

వులు (Wulu)- అయిదు చిత్రాక్షరాలు, ఎనిమిది పంక్తులు

లియులు (Liu lu) ఆరు చిత్రాక్షరాలు, ఎనిమిది పంక్తులు

క్విలు (Qilu) - ఏడు చిత్రాక్షరాలు, ఎనిమిది పంక్తులు

వుజుయి (Wu Jue) – అయిదు చిత్రాక్షరాలు, నాలుగు పంక్తులు

క్విజుయి (Qi Jue) – ఏడు చిత్రాక్షరాలు, నాలుగు పంక్తులు

విస్తార కవిత్వం (Expanded form) పెయిలు (Pailu), సి (Ci), క్యు (Qu), యువాన్ క్యు (Yuan qu) – వీటిలో స్వరవిధానం ఒకేవిధంగా ఉంటుంది.



**Dr. LANKA SIVA RAMA PRASAD**

M.B.B.S; M.S. GENERAL SURGERY
M.Ch. CARDIOTHORACIC SURGERY
Fellow in VASCULAR SURGERY
Post graduate Diplomate in Human Rights
Post graduate Diplomate in Television Production
Cell animation Specialist- Heart Animation Academy
Computer Animation Specialist- Pentafour- Chennai
Web Engineer and Web Designer- Web City- Hyderabad
Fellow of Indo- Asian Poetry Society
Founder of Writer's Corner / Srijana Lokam
Columnist - Andhra Jyothi (Nivedana)
Founder of Waves (Warangal Aids Voluntary Educational Society)

## I. Poetry (Telugu)

1. Alchemy
2. Vaana Mabbula Kanthi Khadgam
3. Tea Kappulo Toofan
4. Tangeti Junnu
5. Karakatakam (Cancer)
6. Oka Sarassu – Aneka Hamsalu (Psychiatry)
7. Marana Saasanam
8. Sri Lalitha Sahasranama Stotram
9. Kuyyo – Morro Satakam
10. Bhairava Satakam

## II. Poetry (English)

11. Shades
12. The Twilight Zone
13. My Poem is My Birth Certificate
14. The Pendulum Clock, The Gramophone, The Typewriter and The Pen
15. The Vigilance Whistle!
16. How to Cook a Delicious Poem
17. Windows and Apples
18. The Guerdon of Poesy
19. The Haste Land
20. Bees Need No Invitation When Flowers Bloom...
21. The Poet that launched a thousand poems
22. Walking with My Moon
23. Reflections

## III. Stories, Novels, Essays… (Telugu)

24. Katti Anchupai (Noir Stories)
25. Chupke – Chupke (Woman diseases)
26. Akshararchana
27. Deepa Nirvana Gandham (Death)
28. Swapna Sastram (Dreams-1)
29. Kalalu-Peeda Kalalu (Dreams-2)
30. Satyanveshanalo (Novel)
31. Sankya Sastram (Numerology)
32. Dr. Jayadev Cartoons (Cartoons)
33. Kathalu – kavitalu
34. Genome (Biotechnology Novel)

## IV Stories, Novels, Essays (English)

35. In Search of Truth (Novel)
36. How to be happy (Philosophy)
37. Bouquet of Telugu Songs and Poems

## V Translations (English to Telugu)

38. Iliad (Homer)
39. Odyssey (Homer)
40. Epic Cycle (Homer)
41. Three Greek Tragedies
42. The Poems of Sappho
43. Aeneid (Virgil)
44. Pilgrim’s Progress (John Bunyan)
45. Paradise Lost (John Milton)
46. Paradise Regained (John Milton)
47. Divine Comedy (Dante)
48. Faust (Goethe)
49. World Famous Stories
50. Namdeo Dhasal Poetry
51. William Blake Poetry
52. Emily Dickinson Poetry – Part I
53. Emily Dickinson Poetry – Part II
54. Emily Dickinson Poetry – Part III
55. Emily Dickinson Poetry – Part IV
56. Emily Dickinson Poetry – Part V
57. Russian Poetry
58. Jalapatam (Eighteen English Poets)
59. Dabbu Manishi (Money Poetry)
60. Santi Yuddham (War-Peace)
61. Christu Adbhuta Geethalu
62. The Path of Christ

63. Silappadikaram
64. Manimekhala
65. Sangam Poetry
66. Conference of Birds (Attar)
67. Masnavi - Part 1
68. Masnavi - Part 2
69. Masnavi - Part 3
70. Masnavi - Part 4
71. Masnavi - Part 5
72. Masnavi - Part 6
73. Madhusala (Edward Fitzgerald)
74. Sougandhika (Master Poems in English-1)
75. Toorpu Padamara (Master Poems in English-2)
76. Prema Kurisina Velalo… (Master Poems in English-3)
77. Vallu Mugguru (Master Poems in English-4)
78. Alanati Kothagali (Master Poems in English-5)
79. Manchu Toofan (Master Poems in English-6)
80. Endaa – Vaana (Master Poems in English-7)
81. Pillanagrovi Pipupu (Master Poems in English-8)
82. Naalugu Dikkulu (Master Poems in English-9)
83. Allanta Doorana Aa Paata Vinavacche (Master Poems in English-10)
84. Divya Vastrala Kosam (Master Poems in English-11)
85. Oka Madhusala (Master Poems in English-12)
86. The Axion Esti (Odysseus Elytis)
87. Love & Death (Frederico Garcio Lorca)
88. Ten Thousand Lines (Edwin Cordevilla)
89. Century of Love (Roula Pollard)
90. Pablo Neruda Poetry
91. Mexican Poetry
92. Inanna (Queen of Heaven and Earth)
93. Sataroopa (A.K. Khanna)
94. Aamani (Master Poems in English-13)
95. Kotha Deepalu (Master Poems in English-14)

## VI Translations (From Telugu, Hindi to English)

96. Bhagavatam (Potana)
97. Soundarya Lahari (Sankaracharya)
98. Modern Bhagavadgita
99. Samparayam (Suprasanna)
100. The Tree of Fire (Anumandla Bhoomaiah)
101. The Poems of Kuppam (Seeta Ram)
102. We Need a Language (T.W. Sudhakar)
103. The Broken Grammer (T.W. Sudhakar)
104. The Voice of Telangana (Madiraju Ranga Rao)
105. Fire and Ice (Rama Chandramouli)

106. The Tears of Bliss
107. This is no Streaking (Stories – K.K. Menon)
108. The Pool of Blood (Novel – Ampasayya Naveen)
109. Madhusala (Harivamsa Roy Bacchan)
110. Journey to Manasa Sarovar (English poetry)
111. Smooth Hands- Sosonjan A. Khan- (Bilingual)
112. Dancing Winds- Maria Miraglia (Bilingual)
113. Moments- Alicja Kubreska (Bilingual)
114. Tayouan Pai Pai- Yaw-Chin Fang(Bilingual)
115. The World of Extinct Lamps- Izabela Zubko (Tri lingual)
116. Pearls of Wisdom- Pramila Khadun- (Bilingual)
117. The Wind my lover- Ade C. Manila-(Bilingual)
118. The Mystic Mariner- Madan Gandhi (Bilingual)
119. Ten Color Rainbow - The Poems from Poland (Bilingual)
120. The True Meaning of Life - Rashid Pelpuo
121. The Wind My Lover - Ade C. (Bilingual)
122. Jak Ziemia Po Pierwszym Deszezu - The Poems from Poland (Bilingual)
123. Prima Ballerina Roberta Di Laura
124. The Casket of Vermilion (English Poetry)
125. Barefoot to Arcadia - Aprilia Zank (Bilingual)
126. Lets be one in The One - George Onsy (Bilingual)
127. Riding the Tide - Ashok Bhargava (Bilingual)
128. The Collected poems of Dr. LSR Prasad

## New ones- to be released

129. The Epic of Gilgamesh
130. Krzysztof Kokot - Around the Haiku
131. Renata Cygan - I am a troubadour
132. Sergio Camellini - The Planet of Pink Clouds
133. Kumkum Bharine
134. Oulaya Drissi El Bouzaidi - A Long-winged Breath
135. Agnieszka Jarzebowska - The Fifth Season
136. The Making of Mahatma
137. Juliusz Erazm Bolek - The Secrets of life - A Calendar in verse
138. The Songs of Annamayya
139. Basudeb Chakraborti Poetry
140. Poland Poetry - As Clear as the Sun
141. Bozena Helena Mazur-Nowak's - Blue Longing
142. Izabela Zubko - The Holy Trinity
143. Deepa Chandran Ram - The Inner Quiet
144. Nazi Naaman Poetry
145. Lal Ded 'Vakhs'
146. Eden S. Trinidad - Eden Blooms
147. Dr. Jernail S. Anand - Fighting the Flames
148. Hell Rise in Paradise
149. Three Color Brush (China Poetry)



三色刷

# Three Color Brush

CHINESE POETRY

మూడు రంగుల కుంచె

- Tao Qian
- Meng Haoran
- Wang Wei
- Li Bai
- Du Fu
- Han Yu
- Bai Juyi
- Liu Zongyuan
- Du Mu
- Li Shangyin
- Li Yu
- Mei Yaochen
- Ouyang Xiu
- Su Shi



Sophy Chen



Tian Yu

Dr. Lanka Siva Rama Prasad

డాక్టర్ లంకా శివరామప్రసాద్